

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com



'మల్కాజిగిరి'పై స్పెషల్ ఫోకస్

- ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కాంగ్రెస్, బీఆర్ఎస్
- త్వరలో కవిత, రాహుల్‌గాంధీ రోడ్ షోలు..!

▸ వివరాలు మెయిన్‌లో..



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో

ఎన్నికల అబ్జర్వర్లు, వ్యయ పరిశీలకుల నియామకం

- వివరాలు వెల్లడించిన మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్

7లో...

మొదటి రోజు 7 నామినేషన్లు దాఖలు

హైదరాబాద్ జిల్లాలో నామినేషన్ల స్వీకరణ మొదలు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల పర్వం మొదలైంది. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా అధికారులు భారీ బందోబస్తును ఏర్పాటు చేశారు. ఉదయం 11గంటల నుంచి మొదలైన నామినేషన్ల స్వీకరణ 3గంటల వరకు కొనసాగింది. మొదటి రోజు శుక్రవారం హైదరాబాద్ జిల్లా వ్యాప్తంగా ఏడు నామినేషన్లు దాఖలైనట్టు జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. హైదరాబాద్‌లోని 15 నియోజకవర్గాలోని మలక్‌పేట్‌లో ఇండిపెండెంట్ అభ్యర్థి మహ్మద్ అక్రమ్ అలీ నామినేషన్ వేశారు. అంబర్‌పేట్ నియోజక వర్గంలో శివసేనా(యూబీటీ) నుంచి సుదర్శన్ ఆదారపు నామినేషన్ దాఖాలు చేశారు. ఖైరతాబాద్ నుంచి రెండు నామినేషన్లు రాగా, ఒకరు ఇండిపెండెంట్ అభ్యర్థి షాబాద్ రమేష్, ఎస్‌యూసీఐ (కమ్యూనిస్ట్), కూరాకుల జ్యోతి నామినేషన్ వేశారు. గోషామహల్ నుంచి



రెండు నామినేషన్లు దాఖలు చేశారు. ఒకరు సోషలిస్ట్ పార్టీ ఇండియా అభ్యర్థి బీ.వీ.రమేష్ బాబుకాగా ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అభ్యర్థి (కాంగ్రెస్) మొగిలి సునిత నామినేషన్‌ను వేశారు. ఇక సికింద్రాబాద్ నియోజక వర్గం నుంచి ఇండిపెండెంట్ అభ్యర్థి రాహుల్ గుప్తా కొదరపు నామినేషన్ వేశారు.

అంబర్‌పేట్ నియోజక వర్గంలో శివసేనా (యూబీటీ) నుంచి సుదర్శన్ ఆదారపు, గోషామహల్ నుంచి నామినేషన్లు దాఖలు చేసిన సోషలిస్ట్ పార్టీ ఇండియా అభ్యర్థి బీ.వీ.రమేష్ బాబులు రెండు నామినేషన్ల సెట్లను దాఖలు చేశారు. మిగిలిన ఐదుగురు అభ్యర్థులు మాత్రం ఒక నామినేషన్ సెట్‌ను దాఖలు చేశారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని జిల్లా ఎన్నికల అధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేసినట్టు తెలిపారు.

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లాలో 6 నామినేషన్లు

నవతెలంగాణ-సిటీబ్యూరో



రాష్ట్ర శాసనసభ ఎన్నికలకు నామినేషన్ల మొదటి రోజైన శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా వ్యాప్తంగా ఆరు నామినేషన్లు దాఖలైనట్టు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. మేడ్చల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు, ఉప్పల్ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి రెండు, మల్కాజిగిరి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒకటి, కూకట్‌పల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి ఒక నామినేషన్ చొప్పున దాఖలైనట్టు పేర్కొన్నారు. ఇక కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నుంచి ఒక్క నామినేషన్ కూడా రాలేదని పేర్కొన్నారు. మొదటి రోజు నామినేషన్ల ప్రక్రియ ప్రశాంతంగా ముగిసిందని, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా ముందస్తుగా అవసరమైన బందోబస్తు, ఏర్పాట్లు చేసినట్టు కలెక్టర్ స్పష్టం చేశారు.

మొదటి రోజు నామినేషన్ దాఖలు ఇలా..

అసెంబ్లీ నియోజకవర్గం	అభ్యర్థి పేరు	పార్టీ
మేడ్చల్	శ్రీధర్‌రెడ్డి జిన్న	స్వతంత్ర అభ్యర్థి
మేడ్చల్	ప్రవీణ్‌కుమార్	స్వతంత్ర అభ్యర్థి
మల్కాజిగిరి	జాజుల భాస్కర్	శ్రమజీవి పార్టీ
కూకట్‌పల్లి	చంద్రశేఖర్ చలిక	స్వతంత్ర అభ్యర్థి
ఉప్పల్	వేరే చిన్న ధనరాజు	స్వతంత్ర అభ్యర్థి
ఉప్పల్	ఎం.మల్లేశం	తె.ప జీవన రైతు పార్టీ

యువత పోరాటాలకు సిద్ధమవ్వాలి




- డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్

నవతెలంగాణ- సిటీబ్యూరో

ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు యువత సమరశీల పోరాటాలకు సిద్దం కావాలని డివైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్ పిలుపునిచ్చారు.భారత ప్రజాతంత్ర యువజన సమాఖ్య (డీవైఎఫ్ఐ) 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం నారాయణగూడలో డివైఎఫ్ఐ నగర కార్యాలయం దగ్గర ఆ సంఘం జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం ఆనగంటి వెంకటేష్ మాట్లాడుతూ స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తితో వారి ఆశయ సాధన కోసం భారత రాజ్యాంగం లోని ప్రతీ పౌరుడికి బ్రతికే హక్కు , అందరికీ విద్యా, ఉపాధి ప్రభుత్వ బాధ్యతగా ఉండాలన్నారు. 1980వ సంవత్సరం నవంబర్ 1,2,3 తేదీలలో పంజాబ్ రాష్ట్రం లుధియానా నగరంలో డివైఎఫ్ఐ ఆవిర్భావించిదని, అప్పటినుండి ఇప్పటివరకు అవిశ్రాంతంగా పోరాడుతూ అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ డీవైఎఫ్ఐ 43 సంవత్సరాల కాలంలో భారతదేశంలో ఘనమైన చరిత్రను నిర్మించిందని తెలిపారు. నేడు అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశంలో నిరుద్యోగాన్ని, పేదరికాన్ని పెంచిపోషిస్తుందన్నారు. దళితులు,ఆదివాసీలు, మహిళలు,మైనార్టీల పై దాడులు దౌర్జన్యాలు పెరిగాయన్నారు. దేశంలో యువత అభివృద్ధి చెందాలంటే తగిన ఉపాధి కల్పించాల్సి ఉందని, మోడీ ప్రభుత్వం ఇందులో ఘోరంగా వైఫల్యం చెందిందన్నారు. యువతకు ఉపాధి కల్పన కేంద్రాలుగా ఉన్న ప్రభుత్వ రంగ సంస్థలను కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెట్టడంతో చిన్న చిన్న పరిశ్రమలు మూతపడేలాగా

▸ మిగతా 12

మెస్‌లు పునః ప్రారంభమెప్పుడు..?



- ఓయూలో అధికారుల తీరుపై పీహెచ్డీ విద్యార్థుల అసంతృప్తి,
- శిథిలావస్థకు చేరిన భవనంలో మెస్ నిర్వహణ
- ఉద్యమిస్తే యూనివర్సిటీని బదనాం చేస్తున్నారని మాటలా ?
- పీహెచ్డీ విద్యార్థుల మెస్ బకాయిలు చెల్లించాలి : చీఫ్ వార్డెన్ ప్రో.శ్రీనివాసరావు
- మెస్‌లు ప్రారంభించ పోతే ఉద్యమిస్తాం : సత్య నెల్లి

4లో...

దమ్మాయిగూడలో డ్రగ్స్ పట్టివేత

ఇద్దరు నిందితుల అరెస్ట్, రిమాండ్



నవతెలంగాణ-జవహర్‌నగర్

వాహనాలు తనిఖీ చేస్తుండగా అనుమాన స్పదంగా తిరుగుతున్న స్కూటిని పట్టుకుని తనిఖీ చేయగా 50 గ్రాముల డ్రగ్స్ పట్టుకున్నారు. ఈసంఘటన జవహర్ నగర్ పోలీ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... కుమవత్ చిల్లారం, మోహన్లాల్ చౌదరి బాలాజీ నగర్‌లో వ్యాపారం చేస్తూ జీవనం సాగించేవారు. సులభంగా డబ్బులు సంపాదించటానికి అలవాటు పడుతూ రాజస్థాన్ నుంచి తక్కువ ధరకు డ్రగ్స్ తీసుకువచ్చి తెలంగాణలో అమ్ముతూ సొమ్ము చేసుకుంటున్నారు. ఇన్‌స్పెక్టర్ శీనివాస్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీ చేస్తుండగా నిందితులు పట్టుబడ్డారు. 50గ్రాముల ఓపీయం డ్రగ్స్, రెండు సెల్‌ఫోన్లు, స్కూటీని స్వాధీనం చేసుకోని నిందితులను అరెస్ట్ చేశారు.

2

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

హైదరాబాద్

శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

ప్రజాస్వామ్య సోషలిజం స్థాపనే మా పార్టీ లక్ష్యం

- తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం
- సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-ముషీరాబాద్

క్లిష్టమైన సమస్యలపై బలమైన పోరాటాలు నిర్వహిస్తూ ప్రజాస్వామ్య సోషలిజం స్థాపనే సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా ధ్యేయంగా పనిచేస్తుందని తెలంగాణ రాష్ట్ర వ్యవస్థాపక ప్రధాన కార్యదర్శి బోద్రమోని పురుషోత్తం వెల్లడించారు. చిక్కడపల్లి, సూర్య నగర్‌లో శుక్రవారం నూతనంగా ఏర్పాటు చేసిన సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర కార్యాలయాన్ని బోద్రమోని పురుషోత్తం ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ 1934 సంవత్సరంలో లోకనాయక్ డా. జయప్రకాశ్ నారాయణ్ స్థాపించిన సోషలిస్ట్ పార్టీ ఆఫ్ ఇండియా స్వాతంత్ర ఉద్యమంలో కీలక పాత్ర పోషించిందని, ప్రజాస్వామ్య సోషలిజం సిద్ధాంతాన్ని విశ్వసిస్తుందని, ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ, సామాజిక న్యాయం, ఆర్థిక సమానత్వం అణగారిన వర్గాలతో సహా సమాజంలోని అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేస్తుందని తెలిపారు. దేశంలో ప్రధాని మోడీ నిరంకుశ పాలనా కొనసాగిస్తూ, నల్ల చట్టాలను తీసుకవచ్చి కార్మికుల, కర్షకుల సామాన్య ప్రజల హక్కులను కాలరాస్తున్నదని మండిపడ్డారు. కార్మికులకు ఉద్యోగ భద్రత కొరకు, పని దినాలు, కనీస వేతనాలు కల్పించకుండా కేంద్ర ప్రభుత్వం, కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానాలు అవలంబిస్తూ రాష్ట్ర ప్రభుత్వం కార్మికులకు శ్రమ దోపిడీకి గురిచేస్తున్నారన్నారు. ప్రధాని మోడీ దేశాన్ని తిరోగమనం వైపు తీసుకెళ్లి దేశ ప్రజలను మోసం చేస్తే, సీఎం కెసిఆర్ రైతు రుణమాఫీ, రైతుబంధు, దళిత బంధు, బీసీ బంధు, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, మహిళలకు లక్ష రూపాయల లోను, కేజీ టు పీజీ, డబల్ బెడ్ రూమ్ ఇల్లు, గృహలక్ష్మి, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు సంక్రమంగా అమలు చేయక రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.ఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఈ రాజేష్, రాష్ట్ర కమిటీ సభ్యురాలు ఆర్. ఝాన్సీ, రాష్ట్ర కమిటీ మహిళా సంఘం నేత బి. సుజాత, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కన్వీనర్ ఎం రామస్వామి, కో కన్వీనర్ రామచందర్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ ఎస్కే ఆదాం, కామారెడ్డి జిల్లా కన్వీనర్ జి బాల్ సింగ్ నాయక్, కో కన్వీనర్ సాయినాథ్ ,రంగారెడ్డి జిల్లా కన్వీనర్ ఝాన్సీ , మహిళా సంగం రాష్ట్ర నాయకురాలు బి సుజాత ,రాష్ట్ర విద్యార్థి సంఘం నాయకుడు బి భాను ప్రసాద్, కన్వీనర్ ఎం పాండు నాయక్, గోవింద్ నాయక్ ,మీనా, నాని, నవీన్, నాగేంద్రమ్మ ,చంద్రమ్మ, జి కృష్ణ, వరుణ్ తదితరులు పాల్గొన్నారు.



బీజేపీకి కార్పొరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్ రాజీనామా



- చింతల రామచంద్రారెడ్డి వేధింపులే కారణం
- కన్నీటి పర్యంతమైన కార్పొరేటర్ దంపతులు
- మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే దానం సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిక

నవతెలంగాణ-హిమాయత్ నగర్

హిమాయత్‌నగర్ డివిజన్ బీజేపీ కార్పోరేటర్ గడ్డం మహాలక్ష్మి రామన్ గౌడ్, ఆమె భర్త బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు గడ్డం రామన్ గౌడ్ శుక్రవారం పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు. బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖైరతాబాద్ నియోజవర్గం అభ్యర్థి చింతల రామచంద్రారెడ్డి గత రెండు సంవత్సరాలుగా తమను మానసికంగా వేదింపులకు గురి చేశారని, చివరికి ఆయన అనుచరులు తమపై దాడులు, హత్యా ప్రయత్నానికి పాల్పడ్డారని వారు కన్నీటి పర్యంత మైయ్యారు. శుక్రవారం నారాయణగూడలోని తాజ్ మహల్ హోటల్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ తమకు జరిగిన అన్యాయాలను బీజేపీ కేంద్ర, రాష్ట్రాల నాయకత్వాలకు విన్నవించుకున్న పట్టించుకోలేదన్నారు. కులాలు, బస్తీల పేర్లతో కార్యకర్తలను విడదీశారని, కక్షపూరితంగా తమపై వ్యవహరించారని ఆరోపించారు. తాము గత 36 ఏళ్లగా బీజేపీలో సేవలు అందిస్తున్నామని, కన్నతల్లి లాంటి పార్టీని వీడటం చాలా బాధగా ఉన్నప్పటికి చింతల రామచంద్రారెడ్డి వల్లనే వీడక తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు, కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి దృష్టికి తమ సమస్యలను తీసుకు వెళ్ళిన పట్టించుకోలేదన్నారు. 75 ఏళ్ళ చింతలకు ఏ విధంగా పార్టీ అధిష్టాన వర్గం టికెట్ కేటాయించిందని వారు ప్రశ్నించారు. తమ కార్యకర్తల అభిప్రాయం మేరకు బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నామని చెప్పారు. ప్రజలకు న్యాయం చేయాలంటే అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పార్టీలో రాష్ట్ర మంత్రి కెటిఆర్, ఎమ్మెల్యే దానం నాగేందర్ సమక్షంలో తమ అనుచరులతో చేరుతున్నామని వారు చెప్పారు.

ప్రజలు ఏ గట్టున ఉంటారో తేల్చుకోవాలి

భారత లోక్‌దళ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు



నవతెలంగాణ-హిమాయత్ నగర్

ఢిల్లీ దొరలకు తెలంగాణ ప్రజలకు ఈ నెల 30న జరిగే యుద్ధంలో ప్రజలు ఏ గట్టున ఉంటారో తేల్చుకోవాలని భారత లోక్ దళ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో సూచించారు. కేసిఆర్ పాలనే తెలంగాణ రాష్ట్రానికి శ్రీరామరక్ష అని మూడోసారి గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. అవకాశం దొరికితే రాష్ట్రంపై విషం చిమ్మి అవమానిస్తున్న జాతీయ పార్టీలు అధికారంలోకి రావాలని పగటి కలలు కంటున్నాయని ఎద్దేవా చేశారు. జంపింగ్ జిలానీలకు పెద్దపీట వేస్తూ ఆచరణకు వీలుకాని హామీలు ఇస్తున్న పార్టీల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలన్నారు. తొమ్మిదిన్నరేళ్ళు అధికారంలో ఉన్న ఎన్డీఏ ప్రభుత్వం తెలంగాణపై సవతి తల్లి ప్రేమ చూపిందని ఆరోపించారు . సెటిలర్ల ఓట్ల కోసం కాంగ్రెస్, బీజేపీ ఒక్కటై, తెలుగుదేశం, జనసేన లాంటి వారితో లాలూచి పడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు చంద్ర నరసింహారావు, దాసరి వెంకటేశ్వర్లు, భీంరెడ్డి రాకేష్ రెడ్డి, ఎండి.హుస్సేన్ పాల్గొన్నారు.

మరింత అభివృద్ధికి మరోసారి ఆదరించండి

- ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవ తెలంగాణ-అంబర్‌పేట:

నియోజకవర్గంలో మరింత అభివృద్ధి కోసం రాష్ట్రంలో మరోసారి బిఆర్ఎస్ పార్టీని గెలిపించి నియోజకవర్గంలో రెండోసారి గెలిపించాలని అంబర్‌పేట ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్ అన్నారు. శుక్రవారం గోల్నాక డివిజన్ పరిధిలోని నవాబ్ సాబ్ వాడలో ఎన్నికల ప్రచార పాదయాత్రను ప్రారంభించి, సుందర నగర్, అంజుమన్ బాడ, శ్యామ్ నగర్ తదితర ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగున్నర సంవత్సరాల అంబర్‌పేట నియోజకవర్గంలో దశాబ్దాల పాటు పెండింగ్‌లో ఉన్న డ్రైనేజీ పనులు మంచినీటి సమస్య శాశ్వత పరిష్కారం దిశగా కృషి చేశానని సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా పేదలకు వైద్యసాయం అందించాలని ప్రతి డివిజన్‌కి బస్తీ దావఖాన తీసుకు వచ్చిననీ మౌలిక సదుపాయాల కోసం నిరంతరం కృషి చేశానని మరోసారి ఆదరిస్తే మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపడతానని బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు దోర్నాల భరత్ ముదిరాజ్, కాలేరు భరత్, కాలేరు రామకృష్ణ, భూపతి లక్ష్మణ్ తదితర నాయకులు పాల్గొన్నారు.



ఘనంగా విద్యుత్ వినియోగదారుల దినోత్సవం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

విద్యుత్తు వినియోగదారుల దినోత్సవాన్ని శుక్రవారం ట్రూప్ బజార్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏడీఈ శ్రీనివాస్, ఏఈ సునీల్, పుత్లి బౌలి ప్రణవింద్ లు పాల్గొని వినియోగదారుల నుంచి బిల్లులు, సమస్యలపై ఫిర్యాదులు స్వీకరించారు. అనంతరం వారు విద్యుత్ వినియోగంపై ప్రజలకు, విద్యుత్ వినియోగదారులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సెక్షన్ విద్యుత్ అధికారులు, సిబ్బంది, వినియోగదారులు తదితరులు పాల్గొన్నారు

డీఎంహెచ్ఓ డాక్టర్ శ్రీనివాస్‌కు శుభాకాంక్షలు..

నవతెలంగాణ-సుల్తాన్ బజార్

పానీపూర క్లస్టర్ సందర్శించిన ఖైరతాబాద్ జోన్ డి ఎం హెచ్ ఓ డాక్టర్ పి శ్రీనివాస్ కు శుభాకాంక్షలు తెలిపిన వివిధ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల ఏఎంఎంలు దేవి, అమ్మాజీ, రూప, సంజీవని ,అనిత ,వందన ,శ్యామల, నళిని, సునీత ,లావణ్య, రేఖ ,ఆలియా తదితరులు



బస్తీల్లో కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం

నవతెలంగాణ-ముషీరాబాద్



ముషీరాబాద్ నియోజకవర్గంలోని గాంధీనగర్ డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా పాదయాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ అభ్యర్థి అంజన్ కుమార్ యాదవ్ డివిజన్‌లోని గోల్కొండ క్రాస్ రోడ్, వై జంక్షన్, సిద్ధంశెట్టి అపార్ట్మెంట్ లైన్, జవహర్ నగర్, గిరినగర్, అరుంధతి నగర్ సబర్మతి నగర్, తదితర బస్తీల్లో ఇంటింటి ప్రచారం చేస్తూ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీ పథకాలను వివరించారు.

3

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శనివారం | నవంబర్ 04 2023 | www.navatelangana.com

గోషామహల్ కాంగ్రెస్ అభ్యర్థిగా మొగిలి సునీత నామినేషన్



నవతెలంగాణ-సిటీబ్యూరో/సుల్తాన్‌బజార్

గోషామహల్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థిగా మొగిలి సునీత నామినేషన్ దాఖలు వేశారు. ఈ మేరకు శుక్రవారం ఆమె పార్టీ నాయకులతో కలిసి అబిడ్స్‌లోని జీహెచ్ఎంసీ కార్యాలయంలో గోషామహల్ అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారి విక్టర్‌కి నామినేషన్ పత్రాన్ని సమర్పించారు. అనంతరం మొగిలి సునీత మీడియాతో మాట్లాడుతూ గోషామహల్ నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. నియోజకవర్గ ప్రజలు అభివృద్ధిని కోరుకుంటున్నారని, గడిచిన పదేండ్లుగా ఎమ్మెల్యే నియోజకవర్గ అభివృద్ధిని గాలికి వదిలేశారని తెలిపారు. ఎమ్మెల్యే తీరుతో విసుగు చెందిన ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టాలని నిర్ణయించుకున్నారని ఆమె పేర్కొన్నారు. గతంలో మాజీ మంత్రి ముఖేష్ గౌడ్ చేసిన అభివృద్ధి తప్పితే, పదేండ్లుగా ఎమ్మెల్యే చేసిన అభివృద్ధి ఏమీ లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ గెలిస్తే 6గ్యారంటీలు అమలు చేస్తుందని ఎన్నికల ప్రచారంలో ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరిస్తుండడంతో పాటు అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తామని, కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని చెబుతున్నారని ఆమె తెలిపారు.

స్లైవ్ చేతికి గ్రామీనర్



నవతెలంగాణ-బంజారాహిల్స్

డేటా, ఇన్ సైట్స్, నాలెడ్జ్ అండ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆపరేషనలైజ్ సంస్థ స్లైవ్ మరో ముందడుగేసిందని, డేటా సైన్స్ కంపెనీ గ్రామీనర్‌ను కొనుగోలు చేస్తున్నట్లు ఆ సంస్థ నిర్వా హకులు ప్రెసిడెంట్ నమిత్ సురేఖ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ స్లైవ్ బీపీఈఏ ఈక్యూటీకి చెందిన సంగతి తెలిసిందే. ప్రత్యేక డేటా ఆధారిత ఇన్ సైట్స్, నిపుణుల పరిజ్ఞానాన్ని డిజిటల్ డిజిటల్ అండ్ ఎ1 సాంకేతికతలలో పొందుపరచడం ద్వారా విభిన్న కస్టమర్ అనుభవాలు, ఆఫర్‌లు కార్యకలాపాలను రూపొందించడంలో క్లయింట్‌లకు స్లైవ్ సహాయపడుతుందన్నారు. అనేక పరిశ్రమల్లోని క్లయింట్‌ల కోసం ఇన్ సైట్స్, తక్కువ-కోడ్ అండ్ ఎ1 -ఆధారిత ప్లాట్‌ఫారమ్‌ను ఉపయోగించి సమగ్రమైన డేటా కథనా లతో సంక్లిష్ట వ్యాపార సమస్యలను పరిష్కరించడంలో గ్రామీనర్ సహాయపడు తుందన్నారు. చీఫ్ ఎనలిటిక్స్ అండ్ ఎ1 ఆఫీసర్,స్లైవ్ మాట్లాడుతూ డేటా వాల్యూ చైన్‌లో గ్రామీనర్ డేటా సైన్స్‌లో స్లైవ్ ప్రస్తుత డేటా, కార్యకలాపాల సామర్థ్యాలను పూర్తి చేస్తాయన్నారు. అదనంగా నవీన్ గట్టు సహ వ్యవస్థాపకుడు సీఓఓ, గ్రామీనర్ " స్లైవ్‌తో భాగస్వామ్యం మాకు డేటా ఇంజనీరింగ్ నుండి డేటా సైన్స్, విజువలైజేషన్ అండ్ ఎ1 వరకు విస్తృతమైన సమగ్ర డేటా సేవల ను అందించడానికి అనుమతిస్తుందని వ్యాఖ్యానించారు.

అడ్డగుట్టలో పద్మారావుగౌడ్‌కు ఘన స్వాగతం



నవతెలంగాణ-ఓయూ

అడ్డగుట్ట రూపాన్ని మార్చిన ఘనత బీఆర్ఎస్ పార్టీదేనని, పేద ప్రజల జీవితాల్లో వెలు గులను నింపేందుకు నిరంతరం తపస్సు శ్రమిస్తున్నట్లు డిప్యూటీ స్పీకర్,సికింద్రాబాద్ నియోజకవర్గ బీఆర్ఎస్ తీగుల్ల పద్మారావు గౌడ్ అన్నారు. సికింద్రాబాద్ అసెంబ్లీ నియో జకవర్గం పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా తీగుల్ల పద్మారావు గౌడ్ గురువారం అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మి శ్రీనివాస్‌తో కలిసి అడ్డగుట్ట డివిజన్ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో రెండో రోజు విస్తృతంగా పర్యటించారు. ఇంటికీ తిరుగుతూ ఓటర్లను కలుసుకొని తమకు మద్దతు తెలపాలని అభ్యర్థించారు. రియో పాయింట్, బుద్ధానగర్, లోహియానగర్, బోయ బస్తీ, మొండి బండ్ నగర్, మరాఠా బస్తీ, తుకారం గేటు తదితర ప్రాంతాల్లో పద్మారావు గౌడ్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్న లక్ష్మితో పాటు డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి , కార్పొరేటర్, రాసురి సునీత,బీఆర్ ఎస్ యువ నేతలు కిషోర్ కుమార్, కిరణ్ కుమార్ గౌడ్,రామేశ్వర్ గౌడ్, త్రినేత్ర గౌడ్,అడ్డగుట్ట డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.తాము హ్యాట్రిక్ సాధించడంతో పాటు సీఎం కెసిఆర్ హ్యాట్రిక్ ఖాయమని అన్నారు. కారు గుర్తుకే ఓటు వేయాలని పద్మారావు గౌడ్ ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు.

ఒక్కసారి అవకాశం ఇవ్వండి

ఎమ్మెల్యే అభ్యర్థి పి.విజయరెడ్డి

పలువురు బీఆర్ఎస్ పార్టీ నుంచి కాంగ్రెస్‌లో చేరిక



నవతెలంగాణ-బంజారాహిల్స్

ఖైరతాబాద్ నియోజకవర్గంలోని బంజారాహిల్స్ డివిజన్ ఎన్‌బీటీనగర్, రోడ్ నెంబర్ 12లో పలువురు నేతలు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పలువురు ముఖ్య నాయ కులతో పాటు మహిళలు, యువ కులు పెద్ద సంఖ్యలో కార్పొరేటర్ నియో జకవర్గ ఎమ్మెల్యే అభ్య ర్థి పి.విజయ రెడ్డిఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తనకు ఒకసారి అవకాశం ఇవ్వాలని, నియోజకవర్గం తన కుటుంబ సభ్యులుగా చూసుకుంటానన్నారు. నియోజకవర్గ ప్రజలు వారి కుటుంబ సభ్యులుగా భావించి వారికి సేవచేసే అవకాశాన్ని ఒక్కసారి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఖైరతాబాద్ నియోజక వర్గంలోని పలు డివిజన్ల అధ్యక్షులు, యువ జన కాంగ్రెస్ నాయకులు, ఎన్ఎస్‌యు నాయకులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

లాస్య నందితను భారీ మెజారిటీతో గెలిపించాలి





మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ-బేగంపేట్

పార్టీ శ్రేణులు అంతా ఐక్యంగా పని చేసి లాస్య నందితను అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు కృషి చేయాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం వెస్ట్ మారేడ్ పల్లిలోని తన నివాసం వద్ద కంటోన్మెంట్ 5వ వార్డుకు చెందిన అధ్యక్షుడు కిరణ్, 5వ వార్డు పార్టీ ఇంచార్జి నర్సింహ యాదవ్, ఇతర ముఖ్య నాయకులతో మంత్రి సమావేశమయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అభ్యర్థి లాస్యనందితను గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, గెలుపుపైనే దృష్టి సారించాలని అన్నారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం దివంగత సాయన్న ఎంతో కృషి చేశారని, ఆయన కుమార్తె లాస్య నందితకు ముఖ్య మంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు పోటీ చేసే అవకాశం కల్పించారని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమం గురించి ఇంటింటికి వెళ్ళి వివరిస్తూ ఓట్లను అభ్యర్థించాలని వివరించారు. తిరిగి మన ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని తెలిపారు. కంటోన్మెంట్ నియోజకవర్గ అభివృద్ధి, పార్టీ నాయకులు, కార్యకర్తల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జనరల్ సెక్రెటరీ పెంట శ్రీహరి, వైస్ ప్రెసిడెంట్ రావుల సతీష్, నాయకులు గిరిరావు, యాదగిరి, రిచర్డ్, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

యువత చేరికలతో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతం అవుతుంది

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

యువత చేరికలతో బీఆర్ఎస్ పార్టీ మరింత బలోపేతమవుతుందని సనత్‌నగర్ బీఆర్ ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం రాంగోపాల్ పేటడివిజన్‌నల్లగుట్ట, చుట్టాల్ బస్తీలలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఇంటింటా ప్రచారం నిర్వహించారు. మంగళహారతులు పట్టి, నుదుటన కుంకుమ తిలకం దిద్ది ఘన స్వాగతం పలికారు. మాబస్తీలు బాగు చేసినవ్. మా కష్టాలు ఎన్నో తీర్చినవ్ మీకే మా ఓట్లు, మిమ్మల్ని మళ్ళీ గెలిపించుకుంటాం అం టూ ప్రచారంలో పలు చోట్ల పలువురు ఓటర్లు మంత్రికి వాగ్దానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి సమక్షంలో యువత పెద్ద సంఖ్యలో పార్టీలో చేరారు. బీజేపీ మహిళా మోర్చా రాంగోపాల్ పేట డివిజన్ వైస్ ప్రెసి డెంట్ ఆశారాణి, మహేందర్, యువతదేవేందర్, కన్నా, సాయినాద్, శ్రీకాంత్, వేణు, మధు ల ఆధ్వర్యంలో సుమారు 30 మంది వరకు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. మంత్రి మాట్లా డుతూ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అనేక అభి వృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు అమలు అవుతు న్నాయని తెలిపారు. సనత్ నగర్ నియోజక వర్గాన్ని కూడా ఎంతో అభివృద్ధి చేశామని, ప్రజ ల అవసరాలను గుర్తించి అందుకు అనుగు ణంగా సౌకర్యాలను కల్పించినట్లు తెలిపారు. మాజీ కార్పొరేటర్‌లు అత్తిలి అరుణ గౌడ్, అత్తిశి వయ్య, రాజేష్, సతీష్, మిట్టు, మల్లిఖార్జున్ గౌడ్, డివిజన్ అధ్యక్షుడు అత్తిలి శ్రీనివాస్ గౌడ్, నాయకులు కిషోర్, ఆంజనేయులు, విజయ్, సాయి, రాకేశ్, కిరణ్, దేవమ్మ, పద్మ, నిర్మల తదితరులు ఉన్నారు.

అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలి

మాగంటి గోపీనాథ్



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

ప్రభుత్వం చేసిన అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు తెలిజేయాలని జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ అన్నారు. శుక్రవారం జూబ్లీహిల్స్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ కార్యాలయంలో ఎర్రగడ్డ డివిజన్ మైనార్టీ బూత్ అండ్ గ్రూప్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాగంటి గోపీ నాథ్ కార్యకర్తలకు దిశ నిర్దేశాలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజల్లో చైతన్యం తెసుకువచ్చేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సంజీవ్, షేక్ జావీద్, సయ్యద్ అజీమ్, సయ్యద్ నజీర్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొనారు.

కాంగ్రెస్‌ను భారీ మెజారిటీతో గెలిపిస్తాం



నవతెలంగాణ-బేగంపేట

సనత్‌నగర్ నియోజకవర్గంలోని కాంగ్రెస్ శ్రేణులందరూ ఐక్యంగా పనిచేసే పార్టీని గెలిపించుకుంటామని సనత్‌నగర్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ కోట నీలిమ, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రవీందర్ గౌడ్ ప్రకటించారు. బల్కంపేట్ లో కాంగ్రెస్ శ్రేణులు సమావేశం శుక్ర వారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ కోట నీలిమ, డాక్టర్ రవీందర్ గౌడ్ మాట్లా డుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలిపించుకు నేంతవరకు కార్యకర్తలు విశ్రమించవద్దని సూచించారు. బారాస పాలనలోని అవినీతి, అక్రమాలతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారని తెలిపారు. అన్ని వర్గాల అభ్యున్నతి అభివృద్ధి కాంగ్రెస్‌తోనే సాధ్యమవుతుందని ప్రకటించారు. బడుగు బలహీన వర్గాల తో పాటు మైనార్టీలను కెసిఆర్ ప్రభుత్వం పూర్తిగా విస్మరించిందని తెలిపారు. మైనార్టీ సంక్షేమము, బలహీన వర్గాల అభివృద్ధి తమతోనే సాధ్యమవుతుందని తెలిపారు. సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు పాల్గొన్నారు.

బంజారాహిల్స్‌లో నగదు సీజ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

బంజారాహిల్స్ జూబ్లీహిల్స్ పంజాగుట్ట ప్రాంతాలలో పోలీసు అధికారులు నిరంతరం వాహనాల తనిఖీలు జరుపుతూనే ఉన్నారు. నిరంతరం రూ.లక్ష నుండి రూ.5 లక్షలు వరకు లెక్కలేని నగదు లభించడంతో ఎన్నికల్లో ప్రత్యేకంగా విధులు నిర్వహిస్తున్న అధికారులు సీజ్ చేసి బంజారాహిల్స్ పోలీసులకు సమాచారం ఇచ్చారు.గతంలో మూడుకోట్లపైగా నగదు లభించి రాష్ట్రంలోనే అతిపెద్ద నగదుగా సంచలనం సృష్టించిన కొన్ని రోజుల తర్వాత శుక్రవారం సాయంత్రం కేబీఆర్ పార్క్ వద్ద తనిఖీలు నిర్వహిస్తున్న సమయంలో సుమారు సరైన పత్రాలు లెక్క చెప్పని రూ.9.50 లక్షల రూపాయలు నగదు లభించింది. ఈ నగదును సీజ్ చేసి బంజారాహిల్స్ పోలీసు అధికారులకు సమాచారం ఇవ్వడంతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

మద్యం పంపిణీ జరగకుండా కఠిన చర్యలు

ఎక్సైజ్ డిపార్టుమెంట్

నవతెలంగాణ - జూబ్లీహిల్స్

ఎన్నికలలో మద్యం పంపిణీ జరగకుండా చూసేం దుకు తెలంగాణ ఎక్సైజ్ డిపార్టుమెంట్ అన్ని చర్యలు తీసుకుంటుందని, జూబ్లీహిల్స్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ వాసుదేవరావు తెలిపారు. వైన్ షాపుల సీసీ కెమెరాలు అన్ని కమాండ్ కంట్రోల్ సెంటర్‌కి అనుసంధానం చేస్తున్నట్లు తెలిపారు. నిరం తర నిఘా కొనసాగుతోందని తెలిపారు. పౌరులు వెరిట్ ఆప్ ద్వారా మద్యం ఒరిజినలా కాదా అని తెలుసుకోవచ్చునన్నారు.



ఎక్సైజ్ కమీషనర్ కార్యాలయంలో ఎన్నికల కోసం ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసిన ట్లు తెలిపారు. పౌరులు అక్రమ మద్యం విషయంలో ఎటు వంటి సమా చారమున్నా టోల్ ఫ్రీ నెంబర్ 1800-425-2523 కి ఫోన్ చేసి సమా చారం ఇవ్వాలన్నారు.

మెస్‌లు పునఃప్రారంభమెప్పుడు..?



- ఓయూలో అధికారుల తీరుపై పీహెచ్డీ విద్యార్థుల అసంతృప్తి
- శిథిలావస్థకు చేరిన భవనంలో మెస్ నిర్వహణ
- ఉద్యమిస్తే యూనివర్శిటీని బదనాం చేస్తున్నారని మాటలా ?
- పీహెచ్డీ విద్యార్థుల మెస్ బకాయిలు చెల్లించాలి : చీఫ్ వార్డెన్ ప్రొ.శ్రీనివాసరావు
- మెస్‌లు ప్రారంభించ పోతే ఉద్యమిస్తాం : ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి.సత్య



నవతెలంగాణ-ఓయూ

ఇటీవల దసరా పండుగ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని అన్ని కళాశాలలకు సెలవులు ఇచ్చిన సంగతి తెలిసిందే. అందులో భాగంగా యూనివర్సిటీ పరిధిలో ఉండే ఇంజనీరింగ్, పీజీ, పీహెచ్డీ, విద్యార్థుల మెసలను మూసివేశారు. అయితే దసరా సెలవుల అనంతరం యూనివర్సిటీ పునః ప్రారంభమైంది తర్వాత పీజీ విద్యార్థులకు, ఇంజనీరింగ్ విద్యార్థులకు మెస్ ను రీఓపెన్ చేశారు. కానీ రీసెర్చ్ స్కాలర్స్ మెస్‌ను (పీహెచ్డీ) వారం రోజులు గడుస్తున్నా ఇంకా ఓపెన్ చేయలేదు. దీని గురించి అడగగా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్దేశ పూర్వకంగానే విద్యార్థుల నుంచి ముక్కు పిండి డబ్బులు వసూలు చేయడమే లక్ష్యంగా ఓయూ అధికారులు ఉన్నారని పీహెచ్డీ విద్యార్థులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా పరిశోధక విద్యార్థుల మెస్ లను పున ప్రారంభించాలని లేకపోతే యూనివర్సిటీ అధికారులు నిరసన ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరిస్తున్నారు.

శిథిలావస్థకు చేరిన భవనం

ఇదిలా ఉండగా ఓయూ పరిధిలో రీసెర్చ్ స్కాలర్స్‌కు మూడు ప్రత్యేక హాస్టల్లో ఉన్నాయి. అవి ఓల్డ్ పీజీ (భగీరథ) ఎన్ఆర్ఎస్ (అంబేద్కర్ రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్)లు ఆర్ట్స్, సోషల్ సైన్స్, మేనేజ్మెంట్ విభాగాలకు చెందిన పీహెచ్డి విద్యార్థులకు కేటాయిస్తారు. న్యూ పీజీ (యమునా) సైన్సు, ఇతర విభాగాలకు చెందిన పరిశోధక విద్యార్థులకు కేటాయిస్తారు. ఈ మూడు హాస్టల్స్‌కు ఆయా హాస్టల్ భవనాలలోనే ప్రత్యేకంగా మెస్ హాల్‌లు ఉన్నాయి. మూడు హాస్టళ్లలో సుమారుగా 160 మంది విద్యార్థులు ఉన్నారు. కరోనా సంక్షోభం తర్వాత అనేక విద్యార్థి ఉద్యమాల నిర్వహించిన రాష్ట్ర ప్రభుత్వం ఓయూతో పాటు అన్ని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలకు పూర్తిస్థాయి వీసీలను నియమించింది. ఆ క్రమంలో ఓయూ వీసీగా నియమితమైన దండ బోయిన రవీందర్ ఈ మూడు హాస్టళ్లలో మెస్‌లను ఒక శిథిలమైన భవనానికి మార్చారు. ఫలితంగా వర్షం కారణంగా శిథిలమైన భవనం నుంచి నీరు కిందకు కారడం ద్వారా ఆ భవనం గోడలను తాకితే కరెంటు షాక్‌లు రావడం, దాంతోపాటు పరిశుభ్రతను పాటించడానికి కూడా కష్టంగా ఉండడం లాంటి సమస్యలు తలెత్తాయి. అంతేకాకుండా వర్షపు నీరులో వంట సామాగ్రి పాడవడం లాంటివి కూడా జరిగాయి. వర్షపు నీరులో తడిచిన పల్లీలతో చట్నీ చేయడం ద్వారా అది చేదు అయితే మెస్ వర్కర్లకు దిక్కుతోచని స్థితిలో అందులో చక్కెర వేస్తున్నారు. చట్నీ తీయగా ఉంది అని వర్కర్స్‌ను నిలదీయగా వారు ఇచ్చిన సమాధానం 'మేమేం చేయగలం సార్ అధికారులు ఇచ్చిన వంట సామాగ్రి తోటే మేము వంట చేస్తాం' అని సెలవిచ్చారు. ఇటీవల కురిసిన వర్షాల సమయంలో మెస్ లో పేరుకుపోయిన నీటిలో పరిశోధక విద్యార్థులు భోజనం చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. సమస్యను వైస్ ఛాన్సర్ రవీందర్, ఓఎస్డీ రెడ్యానాయక్ దష్టికి తీసుకెళ్లగా కనీసం సమస్యను కూడా వినకుండా ఆ శిథిలమైన భవనం సందర్శించకుండా బాధ్యతరాహితంగా విద్యార్థులను మీరు ఇన్స్టిట్యూషన్ ప్రతిష్టను దిగజార్చుతున్నారని, అబద్దాలను ప్రచారం చేస్తున్నారని ఆరోపణలు చేశారని విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

దీనికి తోడు రీసర్చ్ స్కాలర్స్ మెస్ చార్జీలు సుమారుగా ప్రతినెలా రూ. 4600 నుంచి రూ. 5200 వరకు వస్తున్నాయి. దీనికి వివరణ అడగగా నిత్యవసరాలు ధరలు పెరగడమే కారణమని సమాధానం ఇచ్చారు. కానీ గతంలో మెస్ చార్జీలు రూ. 3000కు కూడా మించేది కాదు. ఇటీవల ఓయూ టీవీ ప్రారంభించిన సందర్భంగా వీసీ ప్రొ. రవీందర్ ఇంటర్వ్యూ ఇచ్చారు. ఆ సందర్భంగా యాంకర్ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం పెంచిన మెస్ ఛార్జిల గురుంచి ఒక ప్రశ్న అడిగారు. దానికి వీసీ సమాధానం ఇస్తూ మెస్ చార్జీల పెంపు నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని చరిత్రలో ఇట్లాంటి నిర్ణయం పెంపు ఎప్పుడూ జరగలేదు అన్నట్టు ప్రభుత్వాన్ని ఆకాశానికి ఎత్తారు కానీ ప్రస్తుత పెంచిన మెస్ చార్జీలను గమనిస్తే 2016 సంవత్సరం తర్వాత మెస్ ఛార్జీలను ఇప్పుడే పెంచారు. అది కూడా రూ. 1500 నుంచి రూ. 1875 వరకు పెంచారు. పెంచిన మెస్ చార్జీలు విద్యార్థులకు వస్తున్న మెస్ బిల్లులకు కొంచెం కూడా పొంతనలేదు.

మెస్ బకాయిల చెల్లించాలి : చీఫ్ వార్డెన్ ప్రొ.కోరెములు. శ్రీనివాసరావు



2017, 2018 సంవత్సరం పీహెచ్డీ విద్యార్థులవి కొందరివి లక్షల్లో మెస్ బకాయిలు ఉన్నాయి. ఇక పీహెచ్డీ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులు కొందరు వర్సిటీకి రూమ్స్ హ్యాండ్ అవర్ చేయడం లేదు. మెస్ బకాయిలు మాకు పెను ఆర్థిక భారంగా మారింది. పీహెచ్డీ విద్యార్థుల కోరిక మేరకు వారికి ప్రత్యేక మెనూ తో మెస్ ఇవ్వడంతో పీజీ విద్యార్థుల కన్నా కొంత మెస్ చార్జీలు అదనంగా వస్తుం దన్నారు. ఈ విషయం అధికారుల దష్టికి తీసుకువెళ్లాను. ఉన్నతాధికారుల నిర్ణయం మేరకు ముందుకు వెళ్తాను.

రిసెర్చ్ పీహెచ్డీ మెస్ లు ప్రారంభించాలి..లేదంటే ఉద్యమిస్తాం : ఏఐఎస్ఎఫ్ ఓయూ కార్యదర్శి నెల్లి.సత్య



దసరా సెలవుల అనంతరం రీసెర్చ్ స్కాలర్స్ మెస్‌ను ఇంకా ఓపెన్ చేయలేదు. దీని గురించి అడగగా దాటవేత ధోరణి ప్రదర్శిస్తున్నారు. గతంలో రీసెర్చ్ స్కాలర్స్ హాస్టల్ మెస్‌కు రెండు మూడు రోజుల కంటే ఎప్పుడు ఎక్కువ సెలవులు ఇవ్వలేదు కానీ ఈసారి మాత్రం ఉద్దేశపూర్వకం గానే విద్యార్థుల నుండి ముక్కు పిండి డబ్బులు వసూలు చేయడం లక్ష్యం అనేది ఓయూ అధికారుల మాటల సారాంశం. కాబట్టి ఇప్పటికైనా పరిశోధక విద్యార్థుల మెస్‌లను పున ప్రారంభించాలి. లేక పోతే యూనివర్సిటీ అధికారులు నిరసన ఎదుర్కోక తప్పదు.

అభివృద్ధి కొనసాగాలంటే బీఆర్ఎస్ గెలవాలి

మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రాష్ట్రం అభివృద్ధి జరగాలంటే ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావుకి హ్యాట్రిక్క్ ఛాన్స్ ఇవ్వాలని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ కోరారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో మీట్‌దిప్రెస్‌లో పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ చేసిన అభివృద్దే తమను గెలిపిస్తామని, ఎవరి మద్దతు లేకుండా నే 78 స్థానాలలో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామని మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ చెప్పారు. మేనిఫెస్టోలో లేని అంశాలు అమలు చేసిన ఏకైక పార్టీ బీఆర్ ఎస్ అన్నారు. నాలుగు వందలకే గ్యాస్ సిలిండర్ పంపిణీ ని అమలు చేసి చూపిస్తామని తెలిపారు. రానున్న రోజుల్లో దేశ రాజకీ యాల్లో కూడా కీలక భూమిక పోషించబోతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ నూతన కార్యవర్గ సభ్యులు, పాత్రికేయులు రెంట్ మరియు ఎలక్ట్రానిక్ సామాజికవేత్తలు పాల్గొన్నారు.

యూసుఫ్‌గూడ కల్లు దుకాణంపై పోలీసులు దాడులు

- కల్తీ కల్లుతో ఆరోగ్యాని హానికరం
- ప్రమాదకరమైన కెమికల్స్ సీజ్..
- కేసు నమోదు

నవతెలంగాణ-జూబ్లీహిల్స్

యూసఫ్‌గూడకూడా కల్లు కాంపౌండ్‌లో కల్తీకల్లు తయారవుతున్నదని సమాచారంతో పోలీ సులు కల్లుదుకాణంపై శుక్రవారం తనిఖీలు నిర్వహించినట్లు పోలీస్ అధికారులు తెలిపారు. యూస ఫ్‌గూడ కల్లు దుకాణంలో ఆరోగ్యానికి అత్యంత హాని చేసే కెమికల్స్‌తో ఈ కల్లును తయారు చేస్తు న్నట్లు పోలీసులకు అందిన విశ్వసనీయ సమాచారం మేరకు నార్కోటిక్స్ పోలీసులు, మధురానగర్ పోలీసులు సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించినట్లు వారు తెలిపారు. మధురానగర్ పోలీస ↄస్టేషన్ పరిధిలోని యూసఫ్‌గూడ వార్డు కార్యాలయం వెనుక ఉన్న కల్లు దుకాణంలో గుట్టుగా ప్రజల ప్రాణాలతో చెలగాటమాడేలా కల్తీ కల్లు తయారీ కొనసా గుతుందని, కల్లు కాంపౌండ్ యజమాని



అశోక్‌గౌడ్ (80), కల్లు కాంపౌండ్ మేనేజర్ యాదయ్యగౌడ్ కలిసి కల్లు కంపౌండ్‌లో కల్తీ కల్లును తయారు చేస్తున్నారని తెలిపారు. జోగిపేట నుంచి ఒరిజనల్ ఈత కల్లును, సంగారెడ్డి, కద్తాల్ ప్రాంతాల నుంచి తాటికల్లును తెచ్చి ఇక్కడి కాంపౌండ్‌లో సోడియం కార్బొనైట్, షాక్రీన్, ఖట్టా, చక్కెరలను పెద్ద పెద్ద డ్రమ్ముల్లో మిక్స్ చేసి కల్తీ కల్లును తయారు చేస్తున్నారని, 700 ఎం.ఎల్.కల్తీ కల్లును ఒక్కో సీసాలో నింపి రూ.50లకు విక్రయిస్తున్నట్లు పోలీసు విచారణలో మేనేజర్ యాదయ్య గౌడ్ అంగీకరించినట్లు తెలిపారు. కల్లు కాంపౌండ్ నుంచి 50 కిలోల సోడియం బై కార్బొనైట్ టెక్నికల్ గ్రేడ్ టాటా కెమికల్ పౌడర్ బస్తా, 25 కిలోల వైట్ పౌడర్‌బస్తా, 2 కిలోల షాక్రీన్ బ్యాగ్, 5 కిలోల ఖట్టా బ్యాగు, 850 కిలోల చక్కెర బరువున్న మూడు బస్తాలు, 200 లీటర్ల ఈత కల్లు, 200 లీటర్ల తాటి కల్లు, 50 లీటర్ల గుర్తు తెలియని కల్తీ కల్లు, గుర్తు తెలియని 200 ప్యాకెట్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నాట్లు తెలిపారు. నిందితులపై పలు సెక్షన్ల కింద మధురానగర్ పోలీ సులు కేసు నమోదు చేసి సీజ్ చేసిన కల్లును పరీక్షల నిమిత్తం ల్యాబ్‌కు పంపించినట్లు, ల్యాబ్ నుండి వచ్చిన రిపోర్టు ఆధారంగా కల్తీకలుగా గుర్తిస్తే కల్లు దుకాణాన్ని సీజ్ చేస్తామని, బాధి తలపైన కఠిన చర్యలు తీసుకుంటామని మధుర నగర్ పోలీసులు ఎక్సైజ్ పోలీసులు తెలిపారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి

శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

మైనంపల్లి గెలుపుకోసం ఇంటింటి ప్రచారం



- **కార్పొరేటర్ ప్రేమ్ కుమార్**

తెలంగాణ-మల్కాజిగిరి

ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు గెలుపు కోరుతూ శుక్రవారం ఇంటింటి ప్రచారం కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈస్ట్ ఆనంద్ బాగ్ డివిజన్ పరిధిలోని పి.వి.ఎన్ కాలనీలో కార్పొరేటర్, ఎమ్మెల్యేకి మద్దతుగా ఇంటింటికి తిరుగుతూ చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో ఆరు పథకాల నుంచి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉమేష్ సింగ్, బి కే శ్రీనివాస్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు తదితరులు పాల్గొన్నారు.

బ్లాక్ బస్టర్ అల్ట్రా లాగర్ విడుదల



నవతెలంగాణ-సిటీబ్యూరో

అత్యుత్తమ పదార్థాలతో అత్యంత నాణ్యమైన ఉత్పత్తులను తయారు చేసే ఆధునిక స్వతంత్ర బ్రూయింగ్ కంపెనీ, అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రయివేటు, ఇప్పుడు సరికొత్త బ్లాక్‌బస్టర్ అల్ట్రా లాగర్‌ను ఆవిష్కరించింది. తేలిక పాటి, స్ఫుటమైన రుచిని ఇది కలిగి ఉంటుంది. కొత్త వేరియంట్ తక్కువ క్యాలరీలు, కార్బోహైడ్రేట్ కంటెంట్‌ను కలిగి ఉంది. ఇది తేలికైన బీర్‌కు ప్రసిద్ధ ఎంపికగా నిలుస్తుంది. ఇది మహోన్నత మాల్ట్ నోట్స్ ఆకర్షణీయమైన సమ్మేళనాన్ని, చేదు సూక్ష్మ స్పర్శను, శ్రావ్యంగా సమతుల్యమైన సిట్రస్, పూల వాసనను అందిస్తుంది. ప్రత్యేకమైన బీర్ అనుభవాన్ని అందిస్తుంది. బ్లాక్‌బస్టర్ అల్ట్రా లాగర్ తేలికైన, శక్తివంతమైన వేరియంట్‌గా ఉండటం వల్ల పార్టీలు, ఈవెంట్‌లకు సరైన సహచరునిగా నిలుస్తుంది. సామాజిక సమావేశమైనా, వేడుకలైనా, రోజువారీ వినోదమైనా, బ్లాక్‌బస్టర్ అల్ట్రా లాగర్ సరికొత్త విభిన్న అనుభవాన్ని అందించడానికి సిద్ధంగా ఉంది. అమెరికన్ బ్రూ క్రాఫ్ట్స్ ప్రయివేటు లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ నాగేంద్ర తాయి మాట్లాడుతూ "అసాధారణమైన బీర్‌లను రూపొందించడంలో మా అంకిత భావానికి నిదర్శనంగా బ్లాక్‌బస్టర్ అల్ట్రా లాగర్ నిలుస్తుంది" అన్నారు.

'బీఆర్ఎస్'ను గెలిపించండి : కార్పొరేటర్



నవతెలంగాణ- నేరేడ్‌మెట్

మల్కాజిగిరిలో ప్రతి ఒక్కరూ కారు గుర్తుకు ఓటు వేసి బీఆర్ఎస్ అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి కోరారు. శుక్రవారం ఆమె లోతుకుంటలో ఎన్నికల ప్రచారం చేశారు. గడప గడపకు వెళ్లి ఓటర్లను కలిసి బీఆర్ఎస్ మ్యానిఫెస్టో కరపత్రాలను అందిస్తూ, మహిళలకు నుదుటన బొట్టు పెట్టి కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ... తెలంగాణలో వచ్చేది బీఆర్ఎస్ ప్రభుత్వమే అన్నారు. బీఆర్ఎస్ మల్కాజిగిరి నియోజకవర్గ అభ్యర్థి మర్రిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకొని ఆయనను శాసనసభకు పంపడమే ధ్యేయంగా ప్రతి కార్యకర్త ముందుకు సాగాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మల్లేష్ గౌడ్, ప్రేమ్ కుమార్, సూర్య ప్రకాష్ రెడ్డి ,శేఖర్, చంద్రశేఖర్ సుధీర్, సుభాష్, నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్‌లో తొలిరోజు నామినేషన్లు నిల్



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట/కుత్బుల్లాపూర్

సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా నామినేషన్‌ల ప్రక్రియ ప్రారంభమైన తొలి రోజు శుక్రవారం నాడు కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో ఒక్క నామినేషన్ కూడా దాఖలు కాలేదని ఎన్నికల రిటర్నింగ్ అధికారి పులి సైదులు తెలిపారు. దాఖలు చేయడానికి 13 మంది అభ్యర్థులు సంబంధిత నామినేషన్ పత్రాలు తీసుకొని వెళ్ళినట్లు అధికారులు పేర్కొన్నారు. తొలిరోజు న తొలి నామినేషన్ దాఖలు చేయడానికి ఒకరైన వస్తారని అంచనా వేసినప్పటికీ ఒకరు కూడా నామినేషన్ వేయకపోవడం గమనార్హం. ప్రధాన పార్టీలకు చెందిన అభ్యర్థులు నామినేషన్ల గడువు ఇక ఇంకా రెండు మూడు రోజుల సమయం ఉన్నప్పుడు దాఖలు చేయడానికి సిద్ధమవుతున్నారు. అంతకుముందు కార్యాలయం నోటీస్ బోర్డులో ఎన్నికలకు సంబంధించిన ఫామ్ 1 ని ఏఆర్వోల సమక్షంలో ఆయన ప్రచురించారు.

రక్షణ ఆలయంలో రిటర్నింగ్ కార్యాలయం..

నామినేషన్ల నేపథ్యంలో కుత్బుల్లాపూర్ రిటర్నింగ్ కార్యాలయం వద్ద 150 మంది పోలీసులతో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయానికి ఇరువైపులా 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ విధించి బార్కేట్లు ఏర్పాటు చేశారు. రిటర్నింగ్ కార్యాలయం మీదుగా రాకపోకలు సాగించే వాహనాలను దారి మళ్ళించారు. మేడ్చల్ డీసీపీ సభారీష్ ఆదేశాల మేరకు సీఐఎస్ఎఫ్, రిజర్వుడు, స్పెషల్ పార్టీ, సివిల్ పోలీసులులతో బందోబస్తు ఏర్పాటు చేసినట్లు బాలనగర్ ఏసీపీ గంగారం తెలిపారు.

అనుమతి లేని అనాథ శరణాలయాలపై కఠిన చర్యలు

- **మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి**

నవతెలంగాణ-సిటీబ్యూరో

బాలల న్యాయ చట్టం -2015 ప్రకారం, 18 ఏండ్లలోపు బాల బాలికలకు ఆశ్రయం కల్పిస్తున్న ప్రతి అనాథ శరణాలయం, స్వచ్ఛంద సంస్థ తప్పని సరిగా మహిళా శిశు సంక్షేమ శాఖ ద్వారా రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొంది ఉండాలని, లేకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా సంక్షేమ అధికారి ఎం.కృష్ణారెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. పిల్లలకు ఆశ్రయం కల్పిస్తూ రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్ పొందని అనాథ శరణాలయం, స్వచ్ఛంద సంస్థపై బాలల న్యాయ చట్టం (జువెనైల్ జస్టిస్ చట్టం) 2015, సెక్షన్ (42) ప్రకారంగా ఏడాది జైలు శిక్ష, రూ.లక్ష వరకు జరిమానా విధించనున్నట్టు తెలిపారు. మేడ్చల్‌మల్కాజిరి జిల్లాల్లో ఏదైనా అనాథ శరణాలయం బాలలకు ఆశ్రయం కల్పిస్తూ ఇప్పటి వరకు రిజిస్ట్రేషన్ చేయించుకోకపోతే వెంటనే సంబంధిత మహిళా శిశు సంక్షేమ శాఖ వారిని సంప్రదించి కోరారు. జిల్లాలో రిజిస్టర్ అయిన అన్ని స్వచంద సంస్థలు, అనాథ శరణాలయాలను పోలీస్ సిబ్బంది, జిల్లా బాలల పరిరక్షణ విభాగ సిబ్బంది ద్వారా పరిశీలన చేస్తామని తెలిపారు. ఈ సమయంలో అనుమతి లేకుండా నడుస్తున్న అనాథ శరణాలయాలను గుర్తించి వాటిపై తగిన చర్యలు తీసుకుంటా మని హెచ్చరించారు. ఈ విషయంపై మరిన్ని వివరాల కోసం బాల రక్షా భవన్ కో-ఆర్డినేటర్ నాగమణి, జిల్లా బాలల సంరక్షణ అధికారి ఇంథియాజ్ రహీమ్‌ను సంప్రదించాలని కోరారు. 8520043943, 8886461788 నెంబర్లను సంప్రదించాలని కోరారు.

కూకట్‌పల్లిలో గులాబీ జెండా ఎగురడం ఖాయం



- **కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

కూకట్‌పల్లిలో గులాబీ జెండా ఎగురడం ఖాయమని బాలాజీనగర్ డివిజన్ కార్పొరేటర్ పగుడాల శిరీష బాబురావు అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని కె.పి.హెచ్.బి కాలనీ, బాలాజీ నగర్‌లో ఆమె బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావును అత్యధిక మేజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ విజయం కోసం మనందరం సమిష్టిగా పనిచేసి మాధవరం కృష్ణారావుకి భారీ మెజారిటీతో హ్యాట్రిక్ విజయాన్ని అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిహెచ్ ప్రభాకర్ గౌడ్, కార్యదర్శి వెంకటేష్ చౌదరి, కంపల్లీ నాగరాజ్, పవన్ కుమార్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకురాళ్లు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ వీరాభిమాని మొహమ్మద్ హాజీ



నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

నాటి ఉద్యమ కాలం నుండి నేటి వరకు తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ వీరాభిమానిగా కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని, గురుమూర్తి నగర్ ప్రాంతంలో నివసించే మహమ్మద్ హాజీ వృత్తిరీత్యా టైలర్ సార్వత్రిక, కార్పొరేషన్ ఎన్నికల సమయంలో శిరస్త్రానంలో బీఆర్ఎస్ అని హెయిర్ కట్ చేసుకుని, వేసుకున్న షర్టులో బీఆర్ఎస్ అని ముద్రించుకొని ఎంతోమందిని ఆకట్టుకుంటు న్నారు. గురువారం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని ఎన్ఆర్ ప్యాలెస్‌లో జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆయన పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఆయనను ప్రత్యేకంగా అభినందించారు.



కుత్బుల్లాపూర్ నియోజవర్గం బహదురుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాసరావు కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి వారిని కలిశారు. కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించడంతో వారు కూడా కాంగ్రెస్ పార్టీలో చేరడానికి సుముకంగా ఉన్నామని తెలపడంతో ఆయనను కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.
నవతెలంగాణ-దుండిగల్

ఓటు వేసి ఎమ్మెల్యేను గెలిపించాలి..



- **కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు**

నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ఓటు వేసి గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని కేపీహెచ్‌బీ డివిజన్ కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు అన్నారు. ఎమ్మెల్యే గెలుపె లక్ష్యంగా శుక్రవారం డివిజన్ పరిధిలోని గోపాల్ నగర్‌లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదేండ్ల కాలంలో కూకట్‌పల్లి నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. రాబోయే ఎన్నికల్లో కేపీహెచ్‌బీ డివిజన్ నుంచి అత్యధిక మెజారిటీ ఎమ్మెల్యే కృష్ణారావుకి అందిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు కృష్ణారెడ్డి, సాయిబాబా చౌదరి, అడుసుమల్లి వెంకటేశ్వరరావు, సురేష్ రెడ్డి, రాజేష్, సాయి శ్రీనివాస్, కట్టా నరసింగరావు, గోపాల్ నగర్ అసోసియేషన్ సభ్యులు, నాయకులు, మహిళా నాయకురాలు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 126 డివిజన్ జగద్గిరిగుట్ట సీనియర్ బీజేపీ నాయకురాళ్లు మీనా, లలితా, అనురాధ కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సతీమణి కొలన్ నీరజ హన్మంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.
నవతెలంగాణ-దుండిగల్

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
కూకట్‌పల్లి - కుత్బుల్లాపూర్ - మల్కాజిగిరి
శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

ఆదరించి ఆశీర్వదించండి : ఎమ్మెల్యే



నవతెలంగాణ-మల్కాజిగిరి

నియోజకవర్గ ప్రజలు తనను ఆదరించి, ఆశీర్వదించాలని ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు అన్నారు. గురువారం ఈస్ట్ ఆనంద్ డివిజన్ పరిధిలోని కస్తూర్బా నగర్‌లో కార్పొరేటర్ ప్రేమ్ కుమార్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని కాలనీవాసుల మద్దతు కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కాంగ్రెస్ పార్టీ మ్యానిఫెస్టోలో 6 పథకాలను వివరించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు ఉమేష్ సింగ్, బి బ్లాక్ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, బి కే శ్రీనివాస్, సత్యమూర్తి, బాబు, సత్యనారాయణ, సంపత్ రావు, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

జీడిమెట్ల 132 డివిజన్ పరిధిలోని, కుత్బుల్లాపూర్ గ్రామం, అయోధ్య నగర, జయరాంనగర్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ సమావేశాలలో, బీఆర్ఎస్ పార్టీని వదిలి సుమారు 400 మంది కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కె.పి.విశాల్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా విశాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి 6 గ్యారెంటీ పథకాలను వివరించాలన్నారు. చేతి గుర్తుకు ఓటు వేసి, మన కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలను హనుమంత్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే...



నవతెలంగాణ-నేరేడ్‌మెట్

తెలంగాణలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని,ఈ ఎన్నికల్లో ఇది గుర్తించి మల్కాజిగిరి నియోజక వర్గంలోని ప్రజలు చేతి గుర్తు కు ఓటు వేసి తనను భారీ మెజారిటీతో గెలిపించాలని కాంగ్రెస్ అభ్యర్థి, ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కోరారు. శుక్రవారం ఆయన అల్వాల్ లోతుకుంట ఆదర్శనగర్, సాయి నగర్ కాలనీ, వెంక టాపురంలలో పర్యటించి కాలనీ వాసులను కలిసి కాంగ్రెస్ ను గెలిపించాలని కోరారు. తమ ప్రభుత్వంఅధికారంలోనికి రాగానే పెండింగ్ లో ఉన్న పనుల ను పూర్తి చేస్తానని హామీ ఇచ్చారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గు చూపుతు న్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నిమ్మ అశోక్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, కృష్ణ గౌడ్, కాలనీ వాసులు పాల్గొన్నారు.

నేరేడ్‌మెట్: మీకోసం..మీ మల్కాజిగిరి నియోజకవర్గం అభివృద్ధి కోసం ఎమ్మెల్యే, కాంగ్రెస్ మల్కాజిగిరి అభ్యర్థి మైనంపల్లి హన్మంతరావును భారీ మెజారిటీతో గెలిపించాలని ఆయన సతీమణి మైనంపల్లి వాణి హన్మంతరావు కోరారు. గురువారం రాత్రి వినాయక నగర్ డివిజన్ పరిధిలోని సింహాద్రి నగర్, చంద్రగిరి, ఏరియాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మల్కాజిగిరి మరింత అభివృద్ధి కోసం కాంగ్రెస్ అభ్యర్థి ఎమ్మెల్యే మైనంపల్లి మద్దతు తెలిపి, చేతి గుర్తుకు ఓటు వేసి ఆయనను గెలిపించాలని ఇంటింటికి తిరుగుతూ ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేత పిట్ల శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షుడు పంజా శ్రీనివాస్ యాదవ్, మాజీకౌన్సిలర్ సత్యనారాయణ, నాగప్ప, నరసింహ గౌడ్, పిట్ల నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.



సుస్థిర పాలన కోసం బీఆర్ఎస్‌ను గెలిపించాలి



• ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

తెలంగాణ రాష్ట్రంలో సుస్థిర పాలన కోసం బీఆర్ఎస్ అభ్యర్థులను కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కుత్బుల్లాపూర్ నియోజక వర్గం బీఆర్ఎస్ అభ్యర్థి, స్థానిక ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ ప్రజలకు సూచించారు. శుక్రవారం సాయంత్రం చింతల్ డివిజన్ వివేకానంద నగర్‌లో ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి పూర్తి మద్దతు తెలుపుతూ వివేకానంద నగర్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పాలన కొనసాగిస్తున్న బీఆర్ఎస్ పార్టీకి ప్రజలు నవంబర్ 30 న జరిగే ఎన్నికల్లో భారీ మెజారిటీని అందించి సీఎం కెసిఆర్ గారిని హ్యాట్రిక్ సీఎంగా రాష్ట్రానికి అందించాలని కోరారు. అనంతరం ఎమ్మెల్యే కె.పీ.వివేకానంద్ సమక్షంలో కాలనీకి చెందిన పలు వురు యువకులు, మహిళలు బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ కండువాలోకి వేసి సాధారణంగా ఆహ్వానించారు. బీఆర్ఎస్ పార్టీలో ప్రవీణ్, శ్రీకాంత్, విజయ్, సిద్ధార్థ్, అమిత్, దీపక్ గోస్వామి, మహేష్, మల్లేష్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్: గోదావరి హెూమ్స్ టీఎన్ఆర్ ఫంక్షన్ హాల్లో 132-డివిజన్ ప్రజా ఆశీర్వాద సభ, చేరికల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ వివేకానంద మాట్లాడుతూ గత తొమ్మిదేండ్ల కాలంలో కుత్బుల్లాపూర్‌లో ప్రజా సంక్షేమం, కాలనీల అభివృద్ధికి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ అభివృద్ధి పరచామని తెలిపారు. నియోజక వర్గంలో రోడ్డు, డ్రయినేజీ, మంజీరా నీటి వసతులను కల్పించామని, నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం 132 డివిజన్ వివేకానంద నగర్ మాజీ కాలనీ ప్రెసిడెంట్, బీజేపీ సీనియర్ నాయకులు సత్తయ్య గౌడ్, బీఆర్ఎస్ యూత్ నాయకులు రాజు యాదవ్ ఆధ్వర్యంలో బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు చెందిన 100 మంది యువకులు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. బీఆర్ఎస్ పార్టీలో చేరిన వారు : శివ, అజయ్, సతీష్, అరవింద్, భరత్, నవీన్ రెడ్డితదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్ సమక్షంలో ఇటీవల బీఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ నాయకులు, దివంగత నేత పి. జనార్ధన్ రెడ్డి శిష్యుడు మహమ్మద్ సలీం జావీద్ శుక్రవారం కుత్బుల్లాపూర్ ఎమ్మెల్యే కే. పీ. వివేకానందని వారి నివాసంలో కలిశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ రావుల శేషగిరి, కుత్బుల్లాపూర్ సీనియర్ నాయకులు, మహమ్మద్ సలీం జావిద్ సోదరుడు మీర్జా రషీద్ బైగ్, డివిజన్ అధ్యక్షుడు విజయరామ్ రెడ్డి, అడ్వకేట్ మీర్జా షఉబ్ బైగ్ తదితరులు పాల్గొన్నారు.



కుత్బుల్లాపూర్: సూరారం 129 డివిజన్‌లో శుక్రవారం టీఎస్ఐఐసీ కాలనీలో డివిజన్ క్రైస్తవ పాస్టర్లు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కె.పి.వివేకానంద్‌ని ఏకగ్రీవంగా గెలిపిస్తామని తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ కార్పొరేటర్ మంత్రి సత్యనారాయణ , డివిజన్ అధ్యక్షులు పుప్పాలభాస్కర్, పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం..



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

పేద ప్రజల సంక్షేమం కోసం కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీల పథకం ప్రకటించిందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బండి రమేష్ అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం బాలాజీ నగర్ డివిజన్ బి బ్లాక్‌లో కాంగ్రెస్ అభ్యర్థి బండి రమేష్ ఇంటింటా పాదయాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ పాలనలో కూకట్‌పల్లి నియోజకవర్గంలో అభివృద్ధిలో శూన్యమన్నారు. రెండు సార్లు ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్నారు. దళిత బంధు, బీసీ బంధు, అని కుల వర్గాలను విభచించి సోదరా భావాలు దూరం చేస్తున్నారన్నారు. ఈ సారీ వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వం అని కాలనీ వాసులు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థికి కులామతాలకు అతీతంగా బ్రహ్మారథం పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కోర్డినేటర్ సత్యం శ్రీరంగం డివిజన్ బి బ్లాక్ అధ్యక్షులు తుమ్మ వేణు, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజ్ కోట్ మహిళా అధ్యక్షురాలు మారుతీ, యూత్ అధ్యక్షులు శ్రవణ్ చారీ, మైసయ్య, అంజిరెడ్డి, బాలరాజు, జహంగీర్, కాలనీ వాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కొంపల్లి మున్సిపాలిటీ దూలపల్లి వాసులు 100 మంది బీజేపీ మైనార్టీ ప్రెసిడెంట్ షేక్ జహంగీర్ నేతృత్వంలో అలాగే బీఆర్ఎస్ నాయకులు కె. భిక్షపతి వారి మిత్రబృందం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డి సమక్షంలో శుక్రవారం బాచుపల్లిలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నవతెలంగాణ-దుండిగల్



నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్-ఉప్పల్
శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే తెలంగాణ అభివృద్ధి : నల్లోల కుమార్



నవతెలంగాణ-కీసర

కాంగ్రెస్ పార్టీతోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని నాగారం మున్సిపల్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లోల కుమార్ అన్నారు. శుక్రవారం రాంపల్లిలో కార్యకర్తలతో కలిసి ఇంటింటికీ తిరుగుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయబోయే ఆరు గ్యారంటీలను ఓటర్లకు వివరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం అవినీతి, అరాచక పాలన చేస్తున్నదన్నారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్‌ను ఓడించాలంటే ప్రజలు కాంగ్రెస్‌ను అభ్యర్థులను దీవించాలన్నారు. మంత్రి మల్లారెడ్డి మోసాలు గమనించి కాంగ్రెస్ అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్‌కు గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నాయకులు భూమయ్య యాదవ్, బాలరాజ్ యాదవ్, సోమిరెడ్డి, బలరాం, బాల్ నర్సింహ్మా, భిక్షపతి, శ్రీకాంత్ పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌ను ఓడించడానికి ప్రజలు సిద్ధం

- ఆరు గ్యారంటీలు అమలు చేస్తాం
- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్ యాదవ్
- జనసంద్రంగా మారిన బైక్ ర్యాలీ



నవతెలంగాణ-బోడుప్పల్

ప్రజావ్యతిరేక పాలనను అంత మొందించడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్నారని మేడ్చల్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి వజ్రేష్‌యాదవ్ అన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే మొదటి సంతకం ఆరు గ్యారెంటీలా మీదనే ఉంటుందని తెలిపారు. శుక్రవారం పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బైక్ ర్యాలీకి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వేల సంఖ్యలో తరలివచ్చారు. చెంగిచెర్ల నుంచి మొదలైన ర్యాలీ మేడిపల్లి, పర్వతాపూర్, పీర్జాదిగూడ, మల్లికార్జున నగర్ మీదుగా అన్నపూర్ణ కాలనీలోని పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, తెలంగాణ ఓబీసీ సెల్ కోఆర్డినేటర్ లోడే పవన్‌గౌడ్, స్టేట్ యూత్ కాంగ్రెస్ సెక్రటరీ మోహన్, మేడ్చల్ లీగల్‌సెల్ చైర్మెన్ ప్రభాకర్‌రెడ్డి, బీ బ్లాక్ అధ్యక్షులు మహేష్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మాజార్, రామ్‌రెడ్డి, నాగేష్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ రమేష్, రంజిత్‌రెడ్డి, అధికార ప్రతినిధి కవిడ కుమార్, లక్ష్మణ్, కోశాధికారి వేణుగోపాల్‌రెడ్డి, కార్య నిర్వహణ కార్యదర్శి శ్రీకాంత్,మేడిపల్లి మండల ఓబీసీసెల్ చైర్మెన్ ఐలేష్ యాదవ్ ఉన్నారు.

కేసీఆర్‌ను గద్దెదించే సమయం వచ్చింది : వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-ఘట్కేసర్

కేసీఆర్‌ను గద్దెదించే సమయం వచ్చిందని కాంగ్రెస్ పార్టీ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. శుక్రవారం పోచారం మున్సిపాలిటీ పరిధిలోని ఇస్మాల్ ఖాన్‌గూడలో పోచారం మున్సిపల్ అధ్యక్షుడు సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరై మాట్లాడుతూ.. బీఆర్ఎస్ ప్రభుత్వం పని ముగిసిందన్నారు. చామకూర మల్లారెడ్డి మేడ్చల్ విడిచి తట్ట బుట్ట సదురుకుని వెళ్లాల్సిందేనని ఎద్దేవా చేశారు. ప్రజలు బీఆర్ఎస్‌ను నమ్మే రోజులు పోయాయన్నారు. ప్రజలు తనను అత్యధిక మెజార్టీతో గెలిపించబోతున్నారని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీ బ్లాక్ అధ్యక్షుడు మహేష్‌గౌడ్, నాయకులు శ్రీకాంత్ రెడ్డి, చిన్న నరసింహారెడ్డి, కార్యకర్తలు తదితరులు న్నారు.

ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలి

- కాంగ్రెస్ మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్



నవతెలంగాణ-శామీర్‌పేట

ప్రజల కష్టాలు తీరాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రేష్ యాదవ్ అన్నారు. తూంకుంట మున్సిపాలిటీ పోతాయిపల్లిలో శుక్రవారం మున్సిపాలిటీలో "గడప గడపకూ కాంగ్రెస్" ఎన్నికల ప్రచారం కార్యక్రమానికి హాజరయ్యారు. పోతాయిపల్లి లో ప్రతి ఇంటికీ వెళ్లి కాంగ్రెస్ ఆరు గ్రారెంటీలను వివరించారు. తెలంగాణ ఇచ్చిన పార్టీ కాంగ్రెస్ అని అందరూ కాంగ్రెస్‌కు ఓటేసి తనను గెలిపించాలని కోరారు. మీకు సేవ చేసే భాగ్యం కల్పించాలని ఓటర్లను అభ్యర్థించారు. కార్యక్రమంలో తూంకుంట మున్సిపాలిటీ కాంగ్రెస్ అధ్యక్షులు జైపాల్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్‌యాదవ్, కౌన్సిలర్లు మధుసూదన్‌రెడ్డి, పూజభరత్‌సింగ్, నాయకులు రాంచందర్ యాదవ్, లక్ష్మీ నారాయణ, యూత్ కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ అనుబంధ కమిటీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ ఆరు గ్యారంటీలు ప్రచారం

నవతెలంగాణ-శామీర్‌పేట

శామీర్‌పేట మండల కేంద్రంలో కాంగ్రెస్ నాయకుడు మేకల మహేందర్ యాదవ్ పార్టీ శ్రేణులతో కలిసి ఇంటింటికీ తిరిగి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను వివరించారు. ఈ కార్యక్రమంలో శామీర్‌పేట మండల కమిటీ అధ్యక్షుడు యాష్కీ శంకర్ గౌడ్, నాయకులు మేకల ఆంజనేయులు, వంగ సంజీవ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల అబ్జర్వర్లు, వ్యయ పరిశీలకుల నియామకం

- మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్



నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల దృష్ట్యా ఎన్నికల సంఘం, జిల్లాల్లోని ఆయా శాసనసభ నియోజకవర్గాలకు అబ్జర్వర్లు, వ్యయ పరిశీలకులను నియమించినట్టు మేడ్చల్- మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. జిల్లాలోని ఐదు నియోజకవర్గాలకు ప్రత్యేకంగా వారిని నియమించినట్టు పేర్కొన్నారు.

అబ్జర్వర్స్ ఇలా..

అసెంబ్లీ నియోజకవర్గం	అబ్జర్వర్ పేరు
మేడ్చల్	ఎస్.కె.జైన్
మల్కాజిగిరి, ఉప్పల్	పూర్వా గార్గ్
కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి	అమన్మిట్టల్

వ్యయ పరిశీలకులు ఇలా..

అసెంబ్లీ నియోజకవర్గం	వ్యయ పరిశీలకుల పేరు
మేడ్చల్, మల్కాజిగిరి, ఉప్పల్	ప్రమ్ ప్రకాశ్ మీనా
కుత్బుల్లాపూర్, కూకట్‌పల్లి	నాగ్వే బాలాసాహెబ్ బాపూరావు

4, 5 తేదీల్లో పీవో, ఏపీవోలు, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లకు ఎన్నికల శిక్షణ

రాష్ట్ర శాసనసభ ఎన్నికల కోసం జిల్లాలోని పీవోలు, ఏపీవోల, ఓపీవోలు, మైక్రో అబ్జర్వర్లకు నిర్వహించే ఎన్నికల శిక్షణా కార్యక్రమాన్ని తప్పకుండా హాజరు కావాలని మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ గౌతమ్ తెలిపారు. ఈ నెల 4,5వ తేదీల్లో 2,877 పీవోలకు, ఏపీవోలకు, 2,877, ఓపీఓలు, 5754, మైక్రో పరిశీలకులకు 520 మంది అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో రిటర్నింగ్ ఆఫీసర్, డీఎల్‌ఎంటీస్, ఏసీఎల్‌ఎంటీస్, సెక్టోరియల్ ఆఫీసర్ల ద్వారా శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. జిల్లాలోని ఐదు అసెంబ్లీ నియోజకవర్గాలకుగాన్లు కూకట్‌పల్లి నియోజకవర్గం పరిధిలోని అధికారులకు జేఎన్టీయూ ఇంజినీరింగ్ కాలేజీలో, మేడ్చల్ నియోజకవర్గ అధికారులకు బోగారంలోని హోలిమేరీ ఇంజినీరింగ్ కాలేజీ, కుత్బుల్లాపూర్ నియోజకవర్గం అధికారులకు అల్వాల్‌లోని లయోలా కాలేజీ, మల్కాజిగిరి నియోజకవర్గం అధికారులకు సైనిక్‌పురిలోని భవంత్ కాలేజీలో, ఉప్పల్ నియోజకవర్గం అధికారులకు రామాంతపూర్‌లోని జవహర్‌లాల్ నెహ్రూ పాలిటెక్నిక్ కాలేజీలో నోడల్ అధికారులు దేవసహాయం, కేశురాం శిక్షణ ఇవ్వనున్నట్టు తెలిపారు. ఈ శిక్షణా కార్యక్రమానికి పీవోలు, ఏపీవోలు అందరూ తప్పకుండా హాజరు కావాలని, లేకపోతే ఆర్పీప ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

మేడ్చల్ గడ్డపై గులాబీ జెండా ఎగరడం ఖాయం



- బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి
- శామీర్‌పేటలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభం

నవతెలంగాణ-శామీర్‌పేట

మేడ్చల్ గడ్డపై గులాబీ జెండా ఎగురడం ఖాయమని మేడ్చల్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి చామకూర మహేందర్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం శామీర్‌పేట్ మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి చూసి ప్రజలు ఓట్లేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు సుదర్శన్, సర్పంచ్ బాలామణి, ఎంపీపీ ఎల్లుబాయిబాబు, జెడ్పీటీసీ మహంకాళి అనితా లాలయ్య, కేసీఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి మహ్మద్ అఫ్జల్ ఖాన్, ఉప సర్పంచ్ రమేష్ యాదవ్, గ్రామ అధ్యక్షుడు రవి, దాసరి బాబు, వార్డు సభ్యులు మురళీ, ఉమర్, ఉప్పలయ్య, మహ్మద్ ఫారూఖ్, సత్యనారాయణ, మహ్మద్ ఇర్ఫాన్, చాంద్ పాషా, మైసయ్య, నర్సింహ రెడ్డి, విష్ణు, బాబు, డేవిడ్, రవి, నిరుడు మధు, అహ్మద్ పాషా , కుమార్, సుధాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మేడ్చల్ - ఉప్పల్
శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

బొడ్రాయి పూజలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి



నవతెలంగాణ-కీసర
కీసర మండల కేంద్రంలోని శ్రీ నాభిశిలా (బొడ్రాయి) పున:విగ్రహ ప్రతిష్టాపన రెండో రోజు నిర్వహించిన పూజ కార్యక్రమం లో మంత్రి మల్లారెడ్డి పాల్గొన్నారు. వేదపండితులు మంత్రి మల్లారెడ్డిని ఆశీర్వదించి అనంతరం సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రి ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో కీసర సర్పంచ్ నాయకపు మాధురి వెంకటేష్ ,ఉప సర్పంచ్ లక్ష్మణ్ శర్మ , బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మల్లాపూర్ డివిజన్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా
బీఆర్ఎస్ ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి గెలుపునకు ఆ పార్టీ శ్రేణులు మల్లాపూర్ డివిజన్ పరిధిలోని మర్రిగూడ కాలనీలో ప్రతి ఇంటికీ వెళ్లి సంక్షేమ పథకాలు వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. శుక్రవారం కాలనీల్లో చేసిన అభివృద్ధి పనులను ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ పన్నాల దేవేందర్‌రెడ్డి, నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఉప్పల్ అభ్యర్థి పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ-కాప్రా
ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుముల పరమేశ్వర్‌రెడ్డిని గెలిపించాలని శుక్రవారం కాప్రా డివిజన్ పరిధిలోని శ్రీ శ్రీనివాసా ఆఫీసర్స్ కాలనీ, నేతాజీ నగర్ కాలనీల్లో పరమేశ్వర్‌రెడ్డి సతీమణి రామంతాపూర్ కార్పొరేటర్ రజితారెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ అభ్యర్థిని గెలిపిస్తే పార్టీ మేనిఫెస్టోలోని ఆరు గ్యారంటీ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేస్తారని తెలిపారు అందరికీ అందుబాటులో ఉండి అభివృద్ధి కార్యక్రమాలు చేస్తారని పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనివాసులురెడ్డి, శేఖర్‌రెడ్డి, శ్రీ శ్రీనివాస ఆఫీసర్స్ కాలనీ సంక్షేమ సంఘం నాయకులు రాగూర్, భాస్కర్ రెడ్డి, శంకరరావు, సుభాష్ రెడ్డి, లయన్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.

బండారి లక్ష్మారెడ్డికి మైనార్టీల సంపూర్ణ మద్దతు



నవతెలంగాణ-కాప్రా
మీర్‌పేట్ హెచ్ బీ కాలనీ డివిజన్ అల్లూరి సీతారామరాజు విగ్రహం దగ్గర ఉన్న హెచ్‌బీ కాలనీ ముస్లింలు ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి మద్దతు తెలిపారు. శుక్రవారం ముస్లింలు ఉప్పల్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి, కార్పొరేటర్ జెర్రిపోతుల ప్రభుదాస్, మాజీ కార్పొరేటర్ శ్రీనివాస్‌రెడ్డిలు కలిసి ఎమ్మెల్యే అభ్యర్థిగా తనను బలపరచాలని బండారి కోరారు. ముస్లింల సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ముస్లింలు మాట్లాడుతూ.. నియోజకవర్గంలో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నామని పేర్కొన్నారు. కారు గుర్తుకు ఓటేసి, భారీ మెజార్టీతో గెలిపిస్తామని చెప్పారు. కార్యక్రమంలో ఉప్పల్ మైనార్టీ సెల్ అధ్యక్షులు బద్రుద్దీన్, మాజీ కార్పొరేటర్ అంజయ్య, మైనార్టీ డివిజన్ ప్రెసిడెంట్ ఎండీ.అలీముద్దీన్, సెక్రటరీ నిస్సార్ అహ్మద్ ఘోరి, మసీద్ ప్రెసిడెంట్ షకీల్ ఉజ్ జమా, ఎండి సలీముద్దీన్ మసూద్ భాయ్ ఖలీమ్, ముజీబ్, బీఆర్ఎస్ నాయకులు ప్రవీణ్, మధు, రహీమ్, ఇక్బాల్, సాయికుమార్, జంపాల్‌రెడ్డి, శేఖర్‌గౌడ్, నవీన్‌గౌడ్ తదితరులున్నారు.

బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని గడప గడపకూ ప్రచారం



నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డిని గెలిపించాలని కోరుతూ రామంతాపూర్ డివిజన్‌లోని నేతాజీ నగర్‌లో మాజీ కార్పొరేటర్ గంధం జ్యోత్స్న శుక్రవారం గడపగడపకూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని, మ్యానిఫెస్టోను ఓటర్లకు వివరించారు. ఉప్పల్ మరింత అభివృద్ధి చెందాలంటే కేసీఆర్‌ను మూడోసారి సీఎం అయితేనే సాధ్యమన్నారు. కారు గుర్తుపై ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. ప్రచార కార్యక్రమంలో డివిజన్ నాయకులు, మధుసూదన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, షేక్‌చాంద్‌పాషా, బోసాని పవన్, సుధాకర్, బాబు, మహేందర్ యాదవ్, శ్రీశైలంయాదవ్, మల్లేష్‌యాదవ్, ఆకాష్ తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్‌లో ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థుల నామినేషన్లు



నవతెలంగాణ-కీసర
మేడ్చల్ ఎమ్మెల్యే అభ్యర్థులుగా పోటీ చేసేందుకు శుక్రవారం ఇద్దరు ఇండిపెండెంట్ అభ్యర్థులు నామినేషన్ వేశారు. బోడుప్పల్‌కు చెందిన జి. శ్రీధర్‌రెడ్డి, జి.ప్రవీణ్ కుమార్‌రెడ్డిలు కీసర ఆర్‌డీవో కార్యాలయంలో నామినేషన్ దాఖలు చేసినట్టు ఎన్నికల అధికారి రాజేష్ కుమార్‌గౌడ్ తెలిపారు.

ఉప్పల్‌లో తొలిరోజు రెండు నామినేషన్లు దాఖలు



నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ నియోజకవర్గంలో మొదటి రోజు ఉప్పల్ సర్కిల్ కార్యాలయం లో రెండు నామినేషన్లను దాఖలయ్యాయి.
1. తెలంగాణ ప్రజా జీవన రైతు పార్టీ అభ్యర్థిగా ఎం. మల్లేశం
2. ఇండిపెండెంట్ అభ్యర్థిగా రేపు చిన్న ధనరాజ్ నామినేషన్ వేసినట్టు ఉప్పల్ రిటర్నింగ్ అధికారి అగస్త్య తెలిపారు.

రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా తోట రామయ్య

నవతెలంగాణ-కాప్రా
తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల పరిరక్షణ కమిటీ గౌరవ అధ్యక్షుడిగా కాప్రా సర్కిల్ ఈశ్వరపురి కాలనీ బ్రిగేడియర్ తోట రామయ్యను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్.వీ లక్ష్మీ నియమించిన సందర్భంగా వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మల్కాజిగిరి పార్లమెంట్ అధ్యక్షులు గజ్వేల్ వెంకటేషాచారి, ఉపాధ్యక్షురాలు మంజుల, కమిటీ నెంబర్ వాల్యా రమేష్, ఉప్పల్ నియోజకవర్గం అధ్యక్షులు తాడూరి గగన్ కుమార్, స్టేట్ మీడియా కన్వీనర్ ఎం.ఎన్ చారి, రాష్ట్ర కమిటీ వైస్ ప్రెసిడెంట్ మందా సురేందర్, కమిటీ మెంబర్ కొండా వెంకట్‌రెడ్డి, నేలంటి వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ హ్యాట్రిక్ విజయం ఖాయం



▸ కౌకుట్ల రాహుల్‌రెడ్డి

నవతెలంగాణ-కీసర
రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం మారో మారు విజయం సాధించి హ్యాట్రిక్ సాధిస్తుందని నాగారం మున్సిపల్ బీఆర్ఎస్ యువ నాయకుడు కౌకుట్ల రాహుల్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం నాగారం మున్సిపాలిటీలో ఇంటింటికీ తిరిగి కారు గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లను వేడుకున్నారు. సీఎం కేసీఆర్, రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సహకారంతో మేడ్చల్ నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు. మరింత అభివృద్ధి, సంక్షేమం కావాలంటే బీఆర్ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నరేందర్‌రెడ్డి, వమాన్ పాల్గొన్నారు.

పార్టీలు మారితే ఒరిగేదేమీ లేదు : భద్రారెడ్డి



నవతెలంగాణ-ఘట్కేసర్
పార్టీలు మారినంత మాత్రాన ఒరిగేదేమీ లేదని, చామకూర మల్లారెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయమని మల్లారెడ్డి హెల్త్ సిటీ చైర్మన్ చామకూర భద్రారెడ్డి అన్నారు. శుక్రవారం ఘట్కేసర్ మున్సిపల్‌లో బీఆర్ఎస్ పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించి మాట్లాడారు. అబ్బసాని యాదగిరి యాదవ్ పార్టీ మారినంత మాత్రాన ఎలాంటి నష్టం లేదన్నారు. వారు బీఆర్ఎస్‌లో ఉన్నన్ని రోజులు పార్టీకి ఎలాంటి సేవలు చేయలేదని తెలిపారు. మేడ్చల్ ఎమ్మెల్యేగా మల్లారెడ్డి గెలిపించి కాంగ్రెస్‌కు గుణపాఠం చెప్పామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఘట్కేసర్ మున్సిపల్ చైర్పర్సన్ ముల్లి పావనీ జంగాయాదవ్, వైస్ చైర్మెన్ మాధవరెడ్డి, ఘట్కేసర్ మున్సిపల్ అధ్యక్షులు శ్రీనివాస్‌గౌడ్, కౌన్సిలర్లు వెంకటరెడ్డి, రమాదేవి, మైపాల్‌గౌడ్, అనురాధ, ఆంజనేయులు, నర్సింగరావు, జాంగీర్ ఉన్నారు.

ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా సిద్ధులు



నవతెలంగాణ-ఉప్పల్
ఉప్పల్ ప్రాంతానికి చెందిన బైరపాక సిద్ధులు మాదిగను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శిగా మందకృష్ణ మాదిగ నియమించారు. 15 ఏండ్లుగా దండోరా ఉద్యమంలో చేస్తున్న శ్రమను గుర్తించి రాష్ట్ర కార్యదర్శిగా బాధ్యతలు అప్పగించిన మందకృష్ణ మాదిగకు రుణపడి ఉంటానని సిద్ధులు తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు కృషి చేస్తానన్నారు.

రోనాల్డ్ రోస్‌ను కలిసిన ఎన్నికల పరిశీలకులు



నవతెలంగాణ-సిటీబ్యూరో

అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో కేంద్ర ఎన్నికల కమిషన్ హైదరాబాద్ జిల్లాకు నియమించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు శుక్రవారం హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్ రోస్‌ను కమిషనర్ ఛాంబర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు. ముషీరాబాద్ - నాంపల్లి నియోజక వర్గాలకు నియమించిన సుబోద్ సింగ్ , మలక్ పేట్ - అంబర్ పేట్ నియోజకవర్గాలకు నియమించిన లక్ష్మి కాంత దాసప్ప, కార్వాన్ - గోషామహల్ నియోజకవర్గాలకు నియమించిన ధనుంజయ్ సింగ్‌లు రోనాల్డ్ రోస్‌ను కలిశారు. ఈ సందర్భంగా జిల్లా ఎన్నికల అధికారి తీసుకున్న చర్యలపై వివరించారు. ప్రతీ నియోజకవర్గంలో ఫ్లయింగ్ స్క్వాడ్, పోలీస్ తనిఖీలు చెక్ పోస్టుల ఏర్పాటు చేసి నిఘా బృందాలు 24 గంటల పాటు పని చేసే విధంగా సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. పోలీస్, ఫ్లయింగ్ స్క్వాడ్‌లు కలిసి ఇప్పటి వరకు రూ. 46 కోట్ల 34 లక్షలు పట్టుకోవడం జరిగిందని, శుక్రవారం రూ. 93 లక్షల 62 వేల పట్టుకున్నట్టు తెలిపారు. సీజ్ చేసిన సొమ్మును అభ్యర్థి, రాజకీయ పార్టీల ప్రమేయం లేని నగదు, ఆభరణాలు ఉన్న పక్షంలో ప్రజలకు ఇబ్బంది కలగకుండా జిల్లా ఫిర్యాదు కమిటీ ద్వారా విడుదల చేస్తున్నట్టు వివరించారు. ఇప్పటి వరకు రూ. 27.47 కోట్లు విడుదల చేసినట్టు జిల్లా ఎన్నికల అధికారి వివరించారు. జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాలయం 7వ అంతస్తులో కమాండ్ కంట్రోల్ రూంలో చెక్ పోస్ట్, మద్యం షాపులు వద్ద సీసీ కెమెరాల ద్వారా ఫ్లయింగ్ స్క్వాడ్ వాహనాలకు జీపీఎస్ సిస్టం ద్వారా సీసీ కెమెరాల ద్వారా ఎన్నికల వ్యయ పరిశీలకులకు ఈ.వీ.డీ.ఎం. డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి వివరించారు. అంతే కాకుండా ఈవీడీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎం.సీ, సువిధ, ఎంసీసీ కంట్రోల్ రూంలను పరిశీలించారు. ఎం.సీ.ఎం.సీ పని తీరును కూడా సీపీఆర్ఓ ను అడిగి తెలుసుకున్నారు. కంట్రోల్ రూంలో ఎంసీసీకి సంబం ధించిన ఫిర్యాదులు ఏమైనా వచ్చాయా అని అనురాధ ను అడిగి తీసుకున్నారు. రిజిస్టర్ ను కూడా పరిశీలించారు. ఈవీడీ ఎం డైరెక్టర్ ప్రకాష్ రెడ్డి, అడిషనల్ ఎస్ పి శ్రీనివాస్ రెడ్డి, ఏ ఎస్ పి సుదర్శన్, సీఐ బాల్ రెడ్డి, విజయ ఆదిత్య అమృత రెడ్డి, జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు శరత్ చంద్ర, సిపిఆర్ఓ మహమ్మద్ ముర్తుజా తదితరులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి

- డాక్టర్ ముజీబ్
- ఏఐఎస్‌జీఈఎఫ్ ర్యాలీలో పాల్గొన్న టీఎన్జీవోస్ యూనియన్ నేతలు

నవతెలంగాణ-సిటీబ్యూరో



సీపీఎస్‌ను రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య (ఏఐఎస్‌జీఈఎఫ్) ఆధ్వర్యంలో తలపెట్టిన 'చేతన్ ర్యాలీ' సుమారు లక్ష మంది ఉద్యోగులతో నిర్వహించారు. కార్యక్రమంలో టీఎన్జీవోస్ సెంట్రల్ యూనియన్ కార్యదర్శి మారం జగదీశ్వర్, ఉపాధ్యక్షులు కస్తూరి వెంకట్, పర్వతాలు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్), రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు లక్ష్మణ్, మెదక్ జిల్లా అధ్యక్షులు ఆకుల రాజేందర్, హైదరాబాద్ జిల్లా సభ్యులు మొహమ్మద్ అబ్దుల్ ముజీబ్, కుర్రాడి శ్రీనివాస్, బొల్లిగిద్ద శంకర్ పాల్గొని మద్దతు పలికారు. ఈ సందర్భంగా మీడియాతో ముజీబ్ మాట్లాడుతూ భారతదేశంలో ప్రస్తుతమున్న అతిపెద్ద సమస్య కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు చేసి.. పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలోని అన్ని ప్రభుత్వ విభాగాల్లో పనిచేసే కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ప్రధాని మోడీని ప్రత్యేకంగా విజ్ఞప్తి చేశారు. తెలంగాణ రాష్ట్రంలో కాంట్రిబ్యూటరీ పెన్షన్ రద్దు కోసం ప్రత్యేక కమిటీ వేయాలని సీఎం కేసీఆర్‌ను శిరసు వంచి అభ్యర్థించారు.

'పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి'



నవతెలంగాణ - బడంగ్ పేట్

రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ ముత్యాల లలితకృష్ణ కాంట్రాక్టర్‌కు సూచించారు. మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఉన్న 25వ డివిజన్‌లో రోడ్డు నిర్మాణ పనులను శుక్రవారం కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి కృషితో కోట్లాది రూపాయల ప్రత్యేక నిధులతో అనేక అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు బండి స్వామి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌లో చేరికలు : ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి



నవతెలంగాణ - వనస్థలిపురం

వనస్థలిపురం డివిజన్ గుంటి జంగయ్య నగర్ కాలనీలో బీజేపీ, కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ఎల్బీనగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్ రెడ్డి సమక్షంలో దాదాపు 140 మంది బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి ఎమ్మెల్యే గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. రాబోయే ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి, నియోజకవర్గ అభివృద్ధి కోసం మీ సహాయ సహకారాలు అందించాలని కోరారు. అనంతరం పార్టీలో చేరిన గోపాల్, యాదయ్య, కన్నా, స్వరూప, కృష్ణ మాచారి, లక్ష్మణ్, నర్సింగ్ రావు, సురేష్ తది తరులు మాట్లాడారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోతో అన్ని రకాల ప్రజలకు మేలు చేకూరుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ జిట్టా రాజశేఖర్ రెడ్డి, సీనియర్ నాయకులు గజ్జల మధుసూదన్ రెడ్డి, కుంట్లూరు వెంకటేష్ గౌడ్, డివిజన్ అధ్యక్షులు చింతల రవి కుమార్ గుప్త, మధు గౌడ్, బస్తీ వాసు లు సుమన్, శ్రీకాంత్, ప్రేమ్ కుమార్, సత్తి, హనుమంత్, సంజీవ, నిర్మల, రేవతి పాల్గొన్నారు.



సుధీర్ రెడ్డికి క్రిస్టియన్ అసోసియేషన్ మద్దతు

నవతెలంగాణ - ఎల్బీనగర్

బీఆర్ఎస్ అభ్యర్థి దేవిరెడ్డి సుధీర్ రెడ్డికి ఎల్బీనగర్ నియోజకవర్గ క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ మద్దతు ఇస్తున్నట్లు తెలిపింది. ఈ సందర్భంగా కొత్తపేట డివిజన్ పరిధిలోని హెూసన్నా మందిర్‌లో శుక్రవారం నిర్వహించిన క్రిస్టియన్ ఆత్మీయ సమావేశానికి సుధీర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం క్రిస్టియన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ వచ్చే ఎన్నికల్లో సుధీర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో జాకబ్, దేవా నంద్, ప్రసాద్, సోల్మోన్, మాత్యూస్ మెగార్, ఆనందం, ఏసుపాదం, టైటాస్ బాబు, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్య చేసుకున్న ఆటో డ్రైవర్



నవతెలంగాణ - వనస్థలిపురం

ఆటో డ్రైవర్ ఉరివేసుకొని ఆత్మ హత్య చేసు కున్న ఘటన వనస్థలిపురం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వనస్థలిపురం సీఐ జలంధర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం..నాంపల్లి మండలం వడ్డేపల్లి గ్రామానికి చెందిన గోపయ్య కుమారుడు బుషిపాక నరసింహ (40). వృత్తి రీత్యా డ్రైవర్. రాధికతో 15 సంవత్సరాల క్రితం మృతుడు నరసింహకు వివాహం జరిగింది. అనంతరం 10 సంవత్సరాల నుంచి వైదేహి నగర్‌లో జీవిస్తున్నారు. వీరికి ఇద్దరు ఆడపిల్లలు. భార్య రాధికపై అనుమానంతో నరసింహ ఎప్పుడూ గొడవలు పడుతుండేవాడు. భార్య రాధిక మేనమామలు శ్రీశైలం, నిరంజన్లు వచ్చి మృతుడు నరసింహతో గొడవపడి, సర్ది చెప్పారు. మనస్థాపానికి గురైన నరసింహ..ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. తండ్రి గోపయ్య ఫిర్యాదు మేరకు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆసుపత్రికి తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ జలంధర్ రెడ్డి తెలిపారు.

బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ - నాగోల్

బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ పిలుపునిచ్చారు. నాగోలు శుభం కన్వెన్షన్ హాల్లో శుక్రవారం విశ్వబ్రాహ్మణ, విశ్వకర్మల మహాజన సింహ గర్జన సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచవృత్తులను ప్రభుత్వం గుర్తించి.. వారికి చేయూతనందించాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికలలో పోటీ చేస్తున్న బీసీ అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

అనంతరం కాంగ్రెస్ పార్టీ ఎల్బీనగర్ ఎమ్మెల్యే అభ్యర్థి మధుయాష్కీ గౌడ్ మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం విశ్వబ్రాహ్మణులు, విశ్వకర్మలను, బీసీలను మోసం చేస్తుందని మండిపడ్డారు. బీసీ వ్యతిరేక పార్టీ బీఆర్ఎస్‌ను ఈ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించాలని పిలుపునిచ్చారు. విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం రాష్ట్ర అభ్యర్థులు భిక్షపతి చారి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, అనంతోజు బ్రహ్మ చారి, కౌలే జగన్నాథం మాట్లాడుతూ.. రాష్ట్రంలో విశ్వకర్మ ఫెడరేషన్ ఏర్పాటు చేసి, పాలకమండలిని నియమించాలన్నారు. రాష్ట్రంలో పంచవృత్తులను చిన్న తరహా పరిశ్రమలుగా గుర్తించి..కనీసం 20 ఎకరాల స్థలం కేటాయించి, మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. 50 ఏండ్లు నిండిన వారికి రూ.5000 పెన్షన్, ప్రతి ఒక్కరికీ రూ.10లక్షల బీమా సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పథకాలలో విశ్వ బ్రహ్మణ, విశ్వకర్మలకు వాటా కేటాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పులిగిల్ల రంగదారి, నరసింహ, బ్రహ్మం, వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.





సబితమ్మను గెలిపించాలని ప్రచారం

నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గంలో రూ.కోట్లాది ప్రత్యేక నిధులతో చేపట్టిన అభివృద్ధిని చూసి.. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లోర్ లీడర్, 28వ డివిజన్ కార్పొరేటర్ సూర్ణగంటి అర్జున్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సీఎం కేసీఆర్ నాయకత్వంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రజల సంక్షేమానికి పెద్దపీట వేసిందని కొనియాడారు.

అదేవిధంగా బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, అల్మాస్ గూడ మాజీ సర్పంచ్ రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో అల్మాస్ గూడ 2వ డివిజన్, రామిడి కళావతి నగర్ కాలనీలో సబితా ఇంద్రారెడ్డిని గెలిపించాలని కోరుతూ శుక్రవారం కాలనీ వాసులతో కలిసి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్.తూఫాన్ రెడ్డి, టి.సాయి కుమార్, బి.వెంకట చారి, బి.శంకర్ రావు, ఎం.గోవిందా రాజు, పి.భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే ఉద్యోగ, ఉపాధి అవకాశాలు

- ప్రధాన కార్యదర్శి అరవింద్ శర్మ

నవతెలంగాణ - చైతన్యపురి

బీఆర్ఎస్ పార్టీతోనే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని మహేశ్వరం నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి మురుకుంట్ల అరవింద్ శర్మ అన్నారు.



ఆర్కేపురం డివిజన్ కృష్ణ నగర్ కాలనీకి చెందిన దాదాపు 100 మంది యువత శుక్రవారం అరవింద శర్మ, పెండ్యాల నగేష్ ఆధ్వర్యంలో రాష్ట్ర యువజన నాయకులు పటోళ్ల కళ్యాణ్ రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా అరవింద శర్మ మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గంలో మంత్రి సబితా ఇంద్రారెడ్డి కంపెనీలు, పరిశ్రమలను తీసుకువచ్చి..యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించారని కొనియాడారు.

ఈ కార్యక్రమంలో షాబాద్ మండలం మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నెంటూరి రవీందర్ రెడ్డి, న్యాల కొండ శ్రీనివాస్ రెడ్డి, రామాచారి, కొంగ్ర శ్రీనివాస్, వెంకటేష్ గౌడ్, మొహమ్మద్ జాహీద్, ముంచితల జగన్, బాలుశ్రీ, పెంబర్తి శ్రీనివాస్, శ్రీమన్నారాయణ, యువకులు పాల్గొన్నారు.

'మద్యం, గంజాయి సరఫరా చేస్తే కఠిన చర్యలు'



నవతెలంగాణ - హయత్ నగర్

ఎన్నికల సమయంలో మద్యం, గంజాయి సరఫరా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హయత్ నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ లక్ష్మణ్ గౌడ్ హెచ్చరించారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని తారామతిపేట, గౌరెల్లి గ్రామాల వద్ద శుక్రవారం చేపట్టిన వాహనాల తనిఖీల్లో కొందరి వ్యక్తుల నుండి మూడు అట్టా పెట్టెలో మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నారు. మొత్తం వాటి విలువ రూ.26,280 ఉంటుందన్నారు. ఎలాంటి ఫిర్యాదులు చేయాలన్నా 18004252523 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు. ఆయన వెంట ఎస్ఐ హనుమంతు, ఎక్సైజ్ సిబ్బంది ఉన్నారు.

మల్ రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలి



- తెలంగాణ ప్రచార కమిటీ చైర్మెన్ మధుయాష్కీ గౌడ్

నవతెలంగాణ - తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్ రెడ్డి రంగారెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ గౌడ్ కార్యకర్తలను కోరారు. శుక్రవారం మన్నెగూడలోని సార్ధ కన్వెన్షన్ హాల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుండ్లపల్లి ధన్ రాజ్ అధ్యక్షతన కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మధుయాష్కి గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందని, దీనికి చరమగీతం పాడాలంటే..కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావాల్సిన బాధ్యత మనందరీపై ఉందన్నారు. ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీకి బలమైన పట్టు ఉన్నదని, ఏమరపాటు లేకుండా కార్యకర్తలు గట్టిగా కృషి చేయాలని కోరారు.

అనంతరం మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా మీరు ఎన్నో ఇబ్బందులు పడుతున్న సంగతి తెలుసు అని అన్నారు. ఇబ్బందులు తొలగాలంటే కాంగ్రెస్‌ను గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన ఆరు పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండ రెడ్డి, ఎల్బీనగర్ నియోజకవర్గ ఇంచార్జి మల్ రెడ్డి రంగారెడ్డి, మున్సిపాలిటీల చైర్ పర్సన్ లు మల్ రెడ్డి అనురాధ, కొత్త ఆర్తికా గౌడ్, కప్పరి స్రవంతి, జడ్పీటీసీ భూపతిగళ్ల మహిపాల్, హయత్ నగర్ సహకార బ్యాంకు చైర్మన్ చామ క్రిష్ణా రెడ్డి, సీనియర్ నాయకులు లక్ష్మీపతి గౌడ్, ఈసీ శేఖర్ గౌడ్, గురునాథ్ రెడ్డి, కొత్తకుర్మ శివకుమార్, చిలుక మధుసూదన్ రెడ్డి, రాచర్ల వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు మంగమ్మ శివకుమార్, కొశిక ఐలయ్య, నక్క శివలింగం గౌడ్, కుంట ఉదయశ్రీ గోపాల్ రెడ్డి, సర్పంచ్ కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, డైరెక్టర్లు దోమలపల్లి అంజయ్య, ముత్యాల రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

5న ఎస్‌వీ కళాశాల

పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నవతెలంగాణ - హయత్ నగర్

ఈ నెల 5న మన్సూరాబాద్‌లోని కేబీఆర్ కన్వెన్షన్‌లో సూర్యాపేటలోని ఎస్వీ కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనం జరుగనుందని ఆ కళాశాల కమిటీ సభ్యులు తెలిపారు. ఈ మేరకు కమిటీ సభ్యులు శుక్రవారం ఓ ప్రయివేటు



హాల్లో సమావేశమయ్యారు. ఈ సమ్మేళనానికి ఎస్ వీ కళాశాల ఆవిర్భావమైన 1971 నుంచి 2023 వరకు చదువు పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి హాజరు కావాలని పూర్వ విద్యార్థి ఉప్పు సత్యనారాయణ కోరారు. ఈ సమావేశంలో ఎస్‌వీ కళాశాల పూర్వ అధ్యక్షుడు బండారు ధనుంజయ్, పూర్వ విద్యార్థులు పాటి సోమిరెడ్డి, మాజీ కౌన్సిలర్ అక్కిరాజు దుర్గాప్రసాద్, దూగుంట్ల నరేష్, మొరిశెట్టి నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

యోగ తరగతుల బ్రోచర్ ఆవిష్కరణ



నవతెలంగాణ - చైతన్యపురి

యోగ శిక్షణా తరగతుల బ్రోచర్‌ను శుక్రవారం గోల్డెన్ టీం వాకర్స్ అసోసియేషన్ నగేష్ గుప్తా, ప్రముఖ యోగ గురువు ఇస్మాయిల్ గురూజీ, బూర మల్సూర్ గౌడ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ షిరిడి సాయి అష్టాంగ యోగ శిక్షణ హుడా కాంప్లెక్స్‌లోని లోటస్ ల్యాప్ పబ్లిక్ స్కూల్ నందు ఈ నెల 5 నుండి 14 వ తేదీ వరకు, ఉదయం 5-30 నుంచి 7 గంటల వరకు, సాయంత్రం 6:30 నుంచి 8 గంటల వరకు యోగ శిక్షణ అందించనున్నట్లు వివరించారు.వ్యాయామాలు, ప్రాణాయామాలు, ధ్యానం, సూర్య నమస్కారాలను నేర్పించడంతోపాటు మునగాకు సూపు, మిరియాల కషాయం, రాగి జావా, రాగి ముద్ద, పచ్చి కూరగాయలు పండ్లతో తయారు చేసే అమృత ఆహారం అందిస్తూ.. నేచర్ క్యూర్ విధానంలో శిక్షణా తరగతులు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజయ్య గుప్తా, రంగయ్య గుప్తా, సాయిచంద్ గుప్తా, శ్రీనివాస్, పొనగాని ఉపేందర్, ఆనంద్, బాబురావు, రాజేశ్వర్, నాంపల్లి శ్రీనివాస్, శేఖర్, ప్రభు, వినోద్, రాజు పాల్గొన్నారు.

తుర్కయంజాల్‌లో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారం



నవతెలంగాణ - తుర్కయంజాల్

ఇబ్రహీంపట్నం నియోజకవర్గం బీఆర్ఎస్ అభ్యర్థి మంచిరెడ్డి కిషన్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని డీసీసీబీ వైస్ చైర్మన్ కొత్తకుర్మ సత్తయ్య, జిల్లా రైతు బంధు సమితి అధ్యక్షుడు వంగేటి లక్ష్మా రెడ్డిలు కోరారు. శుక్రవారం తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి 11వ వార్డు పరిధిలో బీఆర్ఎస్ ఇంటింటి ప్రచారంలో వారు పాల్గొని.. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఎన్నికల హామీలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో తుర్కయంజాల్ మున్సిపాలిటీ బీఆర్ఎస్ పార్టీ నాయకులు చెవుల దశరథ, దాసు, వస్పరి బాబయ్య, కొల్లూరు నిరంజన్ రెడ్డి, మేతరి శాంకర్, సుధాకర్, చెక్క కుమార్ తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం

- డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి

నవతెలంగాణ - మీర్ పేట్

వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయం అని రంగారెడ్డి జిల్లా డీసీసీ అధ్యక్షుడు చల్లా నర్సింహారెడ్డి ధీమా వ్యక్తం చేశారు. మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి కెఎల్ఆర్(కిచ్చనగారి లక్ష్మారెడ్డి)ని గెలిపించాలని కోరుతూ శుక్రవారం జిల్లెలగూడలో కాంగ్రెస్ పార్టీ ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చల్లా నర్సింహారెడ్డి మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలిచే అవకాశం ఉందని తెలిసి.. బీఆర్ఎస్, బీజేపీ పార్టీ నాయకులు తట్టుకోలేకనే కాంగ్రెస్ పార్టీ నేతల ఇండ్లు, కార్యాలయాలు, ఫాంహౌస్‌ల్లో ఐటీ దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఎన్ని కుట్రలు చేసినా తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి, అమరేందర్ రెడ్డి, ఏనుగు జంగారెడ్డి, చల్లా బాల్ రెడ్డి, సిద్దాల శ్రీశైలం, సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలి



- బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి

నవతెలంగాణ- బడంగ్‌పేట్

సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డి ప్రజలకు పిలుపునిచ్చారు. బడంగ్‌పేట కార్పొరేషన్ పరిధిలోని తోట ఎటారెడ్డి గార్డెన్స్‌లో బడంగ్‌పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని కోరారు. అనంతరం జాతీయ కిసాన్ మోర్చా సభ్యులు పాపయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, కన్వీనర్ దేవేందర్ రెడ్డి, జీఎస్.సుదర్శన్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డిలు మాట్లాడారు. బీజేపీ అధికారంలోకి రాగానే బడంగ్‌పేట, మీర్పేట్ కార్పొరేషన్లలో అత్యధికంగా ఉన్న ఇంటి, నల్లా పన్నులను సగం తగ్గిస్తామని హామీ ఇచ్చారు. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. ఈ సమావేశంలో రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రం మల్లారెడ్డి, బీజేవైఎం అధ్యక్షులు యాదీష్, మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, బీజేపీ, బీజేవైఎం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రచారాన్ని ప్రారంభించిన సామ రంగారెడ్డి

నవతెలంగాణ- నాగోల్



ఎల్బీనగర్ బీజేపీ అభ్యర్థి సామ రంగారెడ్డి.. నాగోల్ డివిజన్ పర్యటనలో భాగంగా శుక్రవారం నాగోల్ చౌరస్తాలోని గాంధీ విగ్రహానికి పూలమాలలు వేశారు. తర్వాత రామాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నాగోల్ డివిజన్ కార్పొరేటర్ చింతల అరుణ సురేందర్ యాదవ్‌తో కలిసి ఆయా కాలనీలలో ప్రచారాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో సిద్దల ఐలయ్య, వాస్పరి మల్లేష్, బద్దం బాల గౌడ్, డప్పు రాజు, సుర్వి ప్రభాకర్, అరుణ, లయ, మైనం రాజేష్, శక్తి కేంద్ర ఇంచార్జిలు, బూత్ అధ్యక్షులు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

c m y k

యువత సమరశీల పోరాటాలకు సిద్ధమవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

చేయడం వల్ల 6 కోట్ల ఉద్యోగాలు ఊడిపోయాయని తెలిపారు. కేంద్రంలో 10 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నా, రాష్ట్రంలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీగా ఉన్న భర్తీ చేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని తెలిపారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావెద్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర విభజన హామీలను అమలు చేయకుండా మోసం చేసిందన్నారు. అదే విధంగా బీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క నోటిఫికేషన్ సరిగ్గా వేయకుండా రాష్ట్ర యువ తను మోసం చేసిందన్నారు.ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించని బీజేపీ, బీఆర్ఎస్ ప్రభు త్వాలకు ఈ ఎన్నికల్లో యువత తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి జావేద్, రాజేష్, నరేష్, బాలు, విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

ఢిల్లీకి బయలుదేరిన టీఎన్జీవో ప్రతినిధులు



నవతెలంగాణ - చైతన్యపురి

అఖిల భారత రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల సమాఖ్య పిలుపు మేరకు ఈ నెల 3న ఢిల్లీ రాంలీలా మైదానంలో నిర్వహించబోతున్న 'చేతవాని ర్యాలీ'కి టీఎన్జీవో రాష్ట్ర సంఘం ప్రధాన కార్యదర్శి మారం జగదీశ్వర్ ఆధ్వర్యంలో హైదరాబాద్ నుండి 50 మంది టీఎన్జీవో ప్రతినిధులు శుక్రవారం తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానంగా నూతన పెన్షన్ విధానం రద్దు, ఇన్కమ్ టాక్స్ పరిమితి పెంపు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ విధానం రద్దు తదితర డిమాండ్ల సాధన కోసం జరుగుతున్న దేశవ్యాప్త ర్యాలీలో పాల్గొంటున్నట్లు తెలిపారు. ఢిల్లీకి తరలి వెళ్లిన వారిలో అసోసియేట్ అధ్యక్షులు కస్తూరి వెంకటేశ్వర్లు, సత్యనారాయణ గౌడ్, ఆర్. శ్రీనివాస రావు, నరేందర్, ఆకుల రాజేందర్, సోమన్న, కేంద్ర సంఘం నేతలు చిలుక నరసింహ రెడ్డి, కొండల్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్‌లో

యువతకు ప్రోత్సాహం

- ఇఎస్‌సీఐ నేతృత్వంలో నైపుణ్య శిక్షణా కార్యక్రమం ప్రారంభం

నవతెలంగాణ-సిటీబ్యూరో

ప్రధాన మంత్రి కౌశల్ వికాస్ యోజన (పీఎంకేవీవై) 4.0 ఆధ్వర్యంలో, సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్ రంగంలో యువత రాణించడానికి పరిశ్రమ రంగంలో ప్రొత్సాహించడం, అవసరమైన నైపుణ్యాలు పెంపొందించేందుకు ప్రత్యేక శిక్షణను అందిస్తున్నారు. ఇంజినీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా (ఇఎస్‌సీఐ), మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్‌తో కలిసి "సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామర్"ను ప్రారంభించారు. ఉద్యోగ అవకాశాలు మరింత మెరుగుపర్చేవిధంగా ఈ కార్యక్రమాన్నికి శ్రీకారం చుట్టారు. నాస్కామ్ నేతృత్వంలో సర్టిఫికెట్‌ను జారీ చేస్తారు. నేషనల్ స్కిల్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్, ఆల్ ఇండియా కౌన్సిల్ ఫర్ టెక్నికల్ ఎడ్యుకేషన్ మార్గదర్శకత్వంలో కేంద్ర మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

శుక్రవారం గచ్చిబౌలీలోని ఇఎస్‌సీఐలో ఏర్పాటుచేసి ఈ కార్యాక్రమానికి ముఖ్యఅతిథిగా ఇస్‌సీఐ డైరెక్టర్ జీ.రామేశ్వర్ రావు, మల్లారెడ్డి కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమల రంగం ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ముఖ్యంగా సాఫ్ట్‌వేర్ ప్రోగ్రామింగ్, పరిశ్రమ రంగాల్లో యువతను ప్రొత్సాహించేందుకు ప్రత్యేక శిక్షణకు శ్రీకారం చుట్టడం సంతోషంగా ఉందన్నారు. ఈ శిక్షణ తీసుకుంటే ఎన్నో ప్రయోజనాలుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎఫ్‌డీపీ హెడ్ సాయి కిషోర్, ఐఏసీ హెడ్ డాక్టర్ వీ.నర్సింహారెడ్డి, వివిధ విభాగాలకు చెందిన అధికారులు,ఫ్యాకల్టీ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్

కమిషన్ గౌరవ అధ్యక్షుడిగా తోట రామయ్య

నవతెలంగాణ - చైతన్యపురి

నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిషన్ గౌరవ అధ్యక్షుడిగా రిటైర్డ్ బ్రిగేడియర్ తోట రామయ్య శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా తోట రామయ్యను తన నివాసంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ ప్రొటెక్షన్ కమిటీ జాతీయ అధ్యక్షురాలు డాక్టర్ ఆర్ వి లక్ష్మి కలిసి సన్మానించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ తోట రామయ్య 1965-1971 ఇండియా పాకిస్తాన్ యుద్ధంలో, 1999 జరిగిన కార్గిల్ యుద్ధంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. దేశ రక్షణలో సేవలందించిన తోట రామయ్య లాంటి కార్యదక్షుడు ఎన్ హెచ్ ఆర్ పీసీ ద్వారా సమాజ సేవ చేయడానికి నిశ్చయించుకున్నందుకు సర్వత్ర హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు మంద సురేందర్ రెడ్డి, రాష్ట్ర కమిటీ మెంబర్ నేలాంటి వెంకటేశ్వర్లు గుప్త, ఈసీ మెంబర్ వెంకట్ రెడ్డి, వెంకటేష్ చారి, మంజుల, గగన్ కుమార్, రమేష్, సుధీర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు

- ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసరావు

నవతెలంగాణ - చైతన్యపురి

అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని సరూర్ నగర్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి శ్రీనివాసరావు హెచ్చరించారు. రాష్ట్రంలో శాసనసభ ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా సరూర్ నగర్ ప్రోహిబిషన్, ఎక్సైజ్ అధికారి టి.రవీందర్ రావు ఆదేశాల మేరకు శుక్రవారం పలుచోట్ల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అక్రమంగా మద్యం విక్రయించే వారిపై కేసులు నమోదు చేసి, మద్యాన్ని సీజ్ చేసినట్లు తెలిపారు. ఎలక్షన్ కోడ్ అమలులోకి వచ్చినప్పటి నుండి 74 కేసులు నమోదైనట్లు తెలిపారు. 210 లీటర్ల లిక్కర్, 48 లీటర్ల బీరు, 5000 లీటర్ల కల్లు, 240 లీటర్ల సుంకం చెల్లించని లిక్కర్‌ను స్వాధీనం చేసుకున్నట్లు వివరించారు. ఈ తనిఖీల్లో సబ్ ఇన్‌స్పెక్టర్లు ముజాహిద్ సుతారి, ఇబ్రహీం పాషా, సామజ, సిబ్బంది పాల్గొన్నారు.



సమస్యల పరిష్కారంలో ప్రభుత్వాలు విఫలం



- డీవైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కృష్ణా నాయక్

నవతెలంగాణ - ధూల్ పేట్

నిరుద్యోగ సమస్యలను పరిష్కరించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని డీవైఎఫ్ఐ సౌత్ జిల్లా కార్యదర్శి కృష్ణానాయక్ అన్నారు. హైదరాబాద్ సౌత్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో డీవైఎఫ్ఐ 43వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా శుక్రవారం జంగంమెట్ సీఐటీయూ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన డీవైఎఫ్ఐ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కృష్ణానాయక్ మాట్లాడుతూ..దేశంలో నలభై మూడేళ్ల యువజన ఉద్యమంలో డీవైఎఫ్ఐ అలుపెరగని పోరాటం చేసిందన్నారు. నిరుద్యోగుల, యువత సమస్యలపై అమరవీరుల పోరాట స్ఫూర్తితో పోరాడుతున్నామన్నారు. డీవైఎఫ్ఐ 1980, నవంబర్ 1,2,3 తేదీలలో లుధియలో పంజాబ్ రాష్ట్రంలో ఏర్పడిందని, స్వతంత్ర పోరాట యోధుడు భగత్ సింగ్ స్ఫూర్తితో భారత ప్రజాతంత్ర సమైక్య ఏర్పాటు జరిగిందన్నారు. యువజనోద్యమంలో అనేక మంది అమరవీరులు వారి ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. నాటి నుండి నేటి వరకూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నా వాటికి వ్యతిరేకంగా పోరాడుతుందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు యువకులకు ఉపాధి కల్పించకుండా ఓటు బ్యాంక్ రాజకీయాలకు మాత్రమే ఉపయోగించుకుంటున్నారని మండిపడ్డారు. దేశంలో, రాష్ట్రంలో ఉపాధి కోసం పోరాటం చేసే యువకులు కదిలి రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటికే డీవైఎఫ్ఐ అనేక సమరశీల పోరాటాలు చేసి, దేశంలోనే అతిపెద్ద యువజన సంఘంగా నిలిచిందని కొనియాడారు. భవిష్యత్‌లో కూడా అమరవీరుల స్ఫూర్తితో నిరుద్యోగులు, యువతీ యువకులు ఎదుర్కొంటున్న సమస్యలపై సమరశీల పోరాటాలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ హైదరాబాద్ సౌత్ జిల్లా నాయకులు కిషన్, రామ్ కుమార్, చిన్న, రాజేష్, శ్రీను, గోపాల్, మహేష్, బలరాం, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

కాంగ్రెస్‌తోనే అభివృద్ధి సాధ్యం..



నవ తెలంగాణ-కేపీహెచ్‌బీ

రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని, కాంగ్రెస్ అధికారం లోకి వస్తేనే తెలంగాణ అభివృద్ధి సాధ్య పడుతుందని కూకట్‌పల్లి కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండి రమేష్ పేర్కొన్నారు. శుక్రవారం జేఎన్టీయూ మెట్రో స్టేషన్ వద్ద గల మొగల్ ప్యారడైజ్ హెూటల్‌లో కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ నాయకులుతో కలిసి విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి దాదాపు పది ఏళ్ళు గడుస్తున్న, తెలంగాణ ప్రజలు తెలంగాణ వస్తే బంగారు తెలంగాణ అవుతుందని నమ్మి, తెలంగాణ కోసం ఎందరో ఆత్మ బలిదానాలను చేసుకొని, నేటికీ ఎన్నో కేసులు వేసుకొని కోర్టుల చుట్టూ తిరుగుతున్నారని పేర్కొన్నారు. తెలంగాణలో అధికారంలోకి వచ్చిన నాటి నుండి బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజల కోసం సాధించింది ఏమీ లేదన్నారు. తెలంగాణ ఇస్తే బీఆర్ఎస్ పార్టీని కాంగ్రెస్‌లో విలీనం చేస్తామని సోనియా గాంధీకి మాట ఇచ్చి నిలబెట్టుకో లేదన్నారు. దళితులను ముఖ్యమంత్రి చేస్తానని వాగ్దానం చేశారని, దళితులకు మూడు ఎకరాల భూమి ఇస్తానని చెప్పి ,మాట తప్పింది కెసిఆర్ కాదా అని ప్రశ్నించారు. పేదలకు డబుల్ బెడ్ రూమ్‌లు ఇస్తానని చెప్పిన కెసిఆర్, గడచిన 10 ఏళ్లలో ఇప్పటికీ ఎన్ని మంజూరు చేశారని చెప్పాలన్నారు. తెలంగాణ ఆడపడుచులకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వం బీఆర్ఎస్ కాదా అని అన్నారు. కూకట్‌పల్లి నియోజకవర్గానికి వస్తే 32వేల దరఖాస్తులు వస్తే కేవలం 1500కు మాత్రమే పరిమితం చేశారన్నారు. అలాగే మైనార్టీ సోదరులకు 12% రిజర్వేషన్ కల్పిస్తానని, ఇవ్వకుండా వారిని మోసం చేశారని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నీళ్ల నిధులు నియామకాల పేరుతో అభివృద్ధి సాధిస్తామని చెప్పిన ప్రభుత్వం నియామకాలు మాత్రం కేవలం వారి కుటుంబం వరకే పరిమితమయ్యాయని, నేడు తెలంగాణ యువత ఉద్యోగాల లేక వారి జీవితాలు రోడ్డున పడేలా చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పేలా ప్రజలు సంఘటితంగా ముందుకు రావాలన్నారు. ఇకనైనా బీఆర్ఎస్ ప్రభుత్వానికి సరైన రీతిలో బుద్ధి చెప్పాలంటే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే సాధ్యపడుతుందని పేర్కొన్నారు. రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ కి ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యం శ్రీరంగం కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

'దళిత బహుజన పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా బుంగా జయరాజ్'



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దళిత బహుజన పార్టీ (డీబీపీ) రంగారెడ్డి జిల్లా శాఖ నూతన అధ్యక్షుడిగా ఎల్బీనగర్ నియోజకవర్గంనకు చెందిన సీనియర్ దళిత నేత బుంగా జయరాజ్ ను నియమిస్తూ నియామక పత్రాన్ని ఆ పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ శుక్రవారం అందచేశారు.ఈ సందర్భంగా కృష్ణ స్వరూప్ మాట్లాడుతూ దళిత బహుజన రాజ్యాధికార సాధనకు తమ పార్టీ కృషి చేస్తున్నట్లు ఆయన తెలిపారు. వివిధ దోపిడి, మనువాద పార్టీలలో నాయకులుగా ఉన్న దళిత జాతి బయటకు రావాలని కోరారు. డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ ఆలోచన సిద్ధాంతం మార్గంలో స్వాతంత్ర పొలిటికల్ పవర్ సాధన ద్వారా మాత్రమే దళిత జాతికి విముక్తి కలుగుతుందన్నారు.ఎల్బీనగర్ నియోజకవర్గ పార్టీ అభ్యర్థి పార్టీ విజయానికి కృషి చేయాలని బుంగా జయరాజ్‌కు ఆయన సూచించారు.పార్టీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడిగా నియమించినందుకు జాతీయ అధ్యక్షులు కృష్ణ స్వరూప్ కు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పార్టీ తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల కమిటీ చైర్మన్ డాక్టర్ వి.ఎల్.రాజు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ అభ్యర్థిపై దాడి

ఏఐఎంఐఎం కార్యకర్తలపై మాదన్న పేట్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర శాసనసభ ఎన్నికల నామినేషన్ల పర్వం శుక్రవారం మొదలైంది. ఈ క్రమంలో కొందరు ప్రత్యర్థులపై దాడులకు, బెదిరింపులకు దిగుతూ భయాందోళనకు గురిచేస్తున్నారు. శుక్రవారం పాతబస్తీలోని చౌనీ డివిజన్‌లో మలక్‌పేట్ కాంగ్రెస్ అభ్యర్థి షేక్ అక్బర్‌పై కొందరు దాడికి పాల్పడ్డారు. బాధితుడు మాదన్నపేట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాధితుడు తెలిపిన వివరాల మేరకు శుక్రవారం చౌనీ అయాబీ మజీద్‌లో షేక్ అక్బర్ నమాజ్‌కు వెళ్లారు. ప్రార్థనల అనంతరం మజీద్ నుంచి బయటకొచ్చిన ఆయన సానికంగా పరిచయమున్న వారితో మాట్లాడుతుండగా కొందరు ఏఐఎంఐఎం కార్యకర్తలు అక్బర్‌ను అడ్డుకున్నారు. ఎన్నికల ప్రచారం చేస్తున్నావంటూ అతనిపై 'ఏఐఎంఐఎం' కార్పొరేటర్, కార్యకర్తలు దాడికి పాల్పడ్డారు. భయాందోళనకు గురైన షేక్ అక్బర్ మాదన్న పోలీస్‌స్టేషన్‌లో పిర్యాదు చేశాడు. సానికంగా కొందరు 'ఏఐఎంఐఎం' మద్దతు దారులు, కార్పొరేటర్, కార్యకర్తలు తనను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ప్రార్థనలకు వెళ్లిన తనపై దాడికి పాల్పడ్డారని ఫిర్యాదులో పేర్కొన్నారు. వారి నుంచి తనకు ప్రాణహానీ ఉందని, రక్షణ కల్పించాలంటూ పోలీసులను కోరారు. ఫిర్యాదును సీకరించిన పోలీసులు అన్ని కోణాల్లో విచారిస్తున్నారు.

ముఠా గోపాల్‌ను గెలిపించేందుకు కృషి చేస్తా

- యువ నాయకుడు సాయి గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్‌ను అత్యధిక మెజారిటీతో గెలిపించేందుకు కృషి చేస్తానని యువ నాయకుడు సాయి గౌడ్ తెలిపారు. ఈనెల 5న ఎమ్మెల్యే ముఠా గోపాల్ సమక్షంలో తన అనుచరులతో కలిసి భారీ స్థాయిలో బీఆర్ఎస్ పార్టీలో చేరికవుతున్నట్లు శుక్రవారం పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ పేద ప్రజల ఆశాజ్యోతిగా అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడో సారి గెలిపించుకొని తెలంగాణను మరింత అభివృద్ధి చేసుకుంటామన్నారు. ఎమ్మెల్యే ముఠా గోపాల్ నియోజక వర్గంలో దీర్ఘకాలంగా పెండింగ్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించి ముషీరాబాద్‌ను ఆదర్శవంతమైన నియోజకవర్గంగా తీర్చేదిద్దారని తెలిపారు. పార్టీ పటిష్టతకు నిరంతరం కృషి చేస్తామన్నారు.

కాంగ్రెస్ పార్టీ మహిళా సేవా దళ్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా పట్నం స్వప్న గౌడ్



నవతెలంగాణ-ముషీరాబాద్

కాంగ్రెస్ పార్టీ మహిళా సేవా దళ్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా పట్నం స్వప్న గౌడ్ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం ఆమెకు నియామకపత్రాన్ని ఏఐసిసి పర్యవేక్షకులు సుదీప్ చకోటె, రాష్ట్ర సేవా దల్ అధ్యక్షురాలు భవాని త్రివేదిలు అందచేశారు. ఈ సందర్భంగా స్వప్న గౌడ్ మాట్లాడుతూ... తన పై నమ్మకంతో తనకు కాంగ్రెస్ పార్టీ మహిళా సేవా దళ్ సికింద్రాబాద్ జిల్లా అధ్యక్షురాలిగా నియమించినందుకుగాను సేవా దల్ జాతీయ అధ్యక్షురాలు లాల్ జి దేశాయ్‌కు, ఏఐసిసి పర్యవేక్షకులు సుదీప్ చకోటె, రాష్ట్ర సేవా దల్ అధ్యక్షురాలు భవాని త్రివేది, టిపిసిసి వర్కింగ్ ప్రసిడెంట్ అంజన్ కుమార్ యాదవ్, డిసిసి అధ్యక్షుడు అనిల్ కుమార్‌లకు ధన్యవాదాలు తెలియ చేశారు. సేవా దల్ బలోపేతం తన వంతు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు పట్నం నాగభూషణం గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

అవినీతి నిర్మూలన పాదయాత్ర



నవతెలంగాణ-సిటీబ్యూరో

మల్లాపూర్ పారిశ్రామిక వాడాలో గల భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ (నవరత్న డిఫెన్స్ ప్రభుత్వరంగ సంస్థ) ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం మల్లాపూర్ పారిశ్రామిక ప్రాంతం, నివాస ప్రాంతాల్లో నిఘా జాగృతి వారోత్సవాల సందర్భంగా అవినీతి నిర్మూలన పాదయాత్రను దాదాపు మూడు కిలోమీటర్లు నిర్వహించినట్టు సంస్థ జనరల్ మేనేజర్ కె.శ్రీవాస్ తెలిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 300 మంది అధికారులు, కార్మికులు పాల్గొన్నారు. వీరందరూ అవినీతి నిర్మూలన టీ-షర్టులు ధరించి బ్యానర్లు, ప్ల కార్డులతో "అవినీతి నిర్మూలన జరగాలి -దేశం అభివృద్ధి చెందాలి" అనే నినాదాలు చేస్తూ తమ వంతు కృషిగా ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి పాదయాత్ర చేపట్టారు. ప్రజలకు అవగాహన కల్పించడం కోసం పీఐడీపీఐ (ప్రజాహిత ప్రకటీకరణ, ఆచూకీ దారుని పరిరక్షణ తీర్మానం) కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జనరల్ మేనేజర్ కె.శ్రీనివాస్ మాట్లాడుతూ అవినీతి నిర్మూలన కోసం భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ ఆధ్వర్యంలో చేపట్టిన వివిధ పద్ధతుల ద్వారా కార్మికుల్లో నేర్పరితనం, పారదర్శకత పెరిగా యని తెలిపారు. అవినీతి నిర్మూలన కోసం చేపట్టిన వివిధ ఆన్‌లైన్ కార్యనిర్వహణ పద్ధతుల గురించి వివరించారు. అవినీతి నిర్మూలన ప్రజలందరి కృషితోనే సాధ్యమౌతుందని తెలిపారు. గత నెల 30 నుంచి ఈ నెల 5వ తేదీ వరకు భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్ హైదరాబాద్‌లో నిర్వహించిన విజిలెన్స్ అవేర్నెస్ వీక్‌లో భాగం గా, సమగ్రతా ప్రతిజ్ఞ, వెండర్స్ మీట్ నిర్వహించడం, ఉద్యోగులు, పాఠశాల విద్యార్థులకు పోటీలు, విజిలెన్స్ అవేర్నెస్‌పై ప్రత్యేక అతిథి కళ్యాణ్ చక్రవర్తి (ఐపీఎస్), బ్రాంచ్ హెడ్ (సీబీఐ, ఏసీబీ) హైదరాబాద్ వారు ఉపన్యాసం వంటి వివిధ కార్యక్రమాలు నిర్వహించినట్టు తెలిపారు.

బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద చేసిందేమీ లేదు

కుత్బుల్లాపూర్ బీజేపీ అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్



కుత్బుల్లాపూర్ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ సుభాష్ నగర్ డివిజన్ పరిధిలోని రామిరెడ్డి నగర్‌లో పర్యటించి స్థానిక కాలనీ వాసులతో సమావేశమయ్యారు. ఈ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి మద్దతిచ్చి, తనను ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. 9 ఏండ్లుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యే వివేకానంద కాలనీకి చేసిందేమీ లేదని చెప్తూ, స్థానికంగా ఉన్న పలు సమస్యలను బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ దృష్టికి స్థానికులు తీసుకురాగా, వాటిని పరిష్కరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు, కాలనీ వాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

తెలంగాణలో అవినీతి పాలన కొనసాగుతోంది



- నోటిఫికేషన్లు వేసి పేపర్ లీకేజీ చేసిన ప్రభుత్వాన్ని గద్దెదించేవారికి ప్రతి ఒక్కరు పోరాడాలి
- మాజీమంత్రి, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ యాదవ్

నవ తెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణలో అవినీతి, కుటుంబ పాలన కొనసాగుతుందని, వారిని గద్దెదించాలని మాజీమంత్రి, అంబర్‌పేట నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి కృష్ణ యాదవ్ అన్నారు. శుక్రవారం శివం రోడ్డు సురభి గ్రాండ్‌లో మీట్ ది ప్రెస్ కార్యక్రమంలో కృష్ణ యాదవ్ మాట్లాడుతూ అంబర్‌పేట టైగర్ నరేంద్ర ఆధ్వర్యంలో 40 సంవత్సరాల క్రితం బిజెపి జెండాను ఎగురవేశామని గుర్తు చేశారు. తెలంగాణ ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీజేపీ ప్రభుత్వం ఏర్పాటు చేస్తామన్నారు. మళ్లీ అంబర్‌పేట లో కాషాయ జెండా ఎగురవేస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా ఎన్నికలు జరగకముందే బిసి అభ్యర్థిని ముఖ్యమంత్రి చేస్తానని కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా సూర్యాపేట సభలో ప్రకటించారని, యావత్ తెలంగాణ బీసీలు ఈ విషయాన్ని గమనించాల్సిన అవసరం ఉందన్నారు. గతంలో అంబర్‌పేట నియోజకవర్గంలో కిషన్ రెడ్డి నాయకత్వంలో 90% ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించి అభివృద్ధి చేశారని చెప్పారు. ప్రస్తుత బీఆర్ఎస్ ప్రభుత్వం 30% కమిషన్ల కోసం ఉన్న రోడ్లను తవ్వి మళ్లీ వేస్తుందని మండిపడ్డారు. అవినీతి ప్రభుత్వానికి ప్రజలు ఓటు ద్వారా బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో గత పది సంవత్సరాలలో 30 లక్షల ఉద్యోగాలు కల్పించామ ని గుర్తు చేశారు. .అంబర్‌పేట నియోజకవర్గం ప్రజలు కమ లం పువ్వు గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అంబర్ పేట బిజెపి కన్వీనర్ శ్యామ్ రాజ్, నల్లకుంట కార్పొరేటర్ వై అమృత, సిద్దిపేట జిల్లా ఇంచార్జ్ ఓ శ్రీనివాసరెడ్డి,స్టేట్ కౌన్సిల్ సభ్యుడు ఎం మధు సూదన్ యాదవ్, సీనియర్ నాయకులు నందకిషోర్, మురళి,సుక్క జగన్, అంబర్‌పేట డివిజన్ అధ్యక్షుడు నాగ భూషణం చారి, ఎడెల్లి అజయ్ కుమార్, కుమార్, కత్తుల సుదర్శన్, జయ కుమార్, నందకిషోర్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ముషీరాబాద్‌లో అత్యధిక మెజారిటీతో గెలుపొందుతా



ముషీరాబాద్ బీజేపీ అభ్యర్థి పూసరాజు


నవ తెలంగాణ - ముషీరాబాద్

దేశ వ్యాప్తంగా ప్రధాని మోడీ నాయకత్వం లో బీసీలకు పెద్దపీట వేస్తున్నారని ముషీరాబాద్ నియోజక వర్గ బీజేపీ అభ్యర్థి పూస రాజు అన్నారు. బీజేపీ పార్టీ తనకు ముషీరాబాద్ టికెట్ కేటాయించిన సందర్భంగా ముషీరాబాద్ కార్యాలయంలో శుక్రవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో పూస రాజు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులు డాక్టర్ కె. లక్ష్మణ్ ఆశీర్వాదం వల్లనే తనకు ముషీరాబాద్ టికెట్ లభించినట్టు తెలిపారు. దేశ వ్యాప్తంగా బీసీలు చట్ట సభలలో ప్రవేశించేందుకు అవకాశా లు కల్పిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలోనే బీసీ గంగపుత్ర సామాజిక వర్గానికి చెందిన తనకు బీజేపీ ముషీరాబాద్ అసెంబ్లీ స్థానానికి పోటీ చేసే అవకాశం ఇవ్వడం చాలా సంతోషంగా ఉందన్నారు. మానాన్న పూస స్వామి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీచేసేందుకు అనేక దఫాలు ప్రయత్నించినా టికెట్ లభించలేదన్నారు. ప్రస్తుతం ఎమ్మెల్యే అభ్యర్థిగా నేను మొదటి సారి పోటీ చేయడంతో మా నాన్న కల ఫలించినట్టుగా భావిస్తున్నట్టు తెలియజేశారు. సమావేశంలో బీజేపీ నాయకులు మద్దూరి శివాజీ, పూస శ్రీకృష్ణ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కీసర ఎంపీపీ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ దంపతుల కూతురు వివాహ వేడుక

వివాహ వేడుకల్లో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి, ప్రముఖులు

నవతెలంగాణ-కీసర



కీసర మండల్ ఎంపీపీ, చీర్యాల లక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఫౌండర్ చైర్మన్ మల్లారపు ఇందిరా లక్ష్మీనారాయణ గౌడ్ కూతురు శిరిష మూల మహేష్ మంజుల కుమారుడు మహర్షి వివాహానికి తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి, తెలంగాణ రాష్ట్ర ల్యాండ్ రెవెన్యూ రిజిస్ట్రేషన్ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ నవీన్ విట్టల్ , మేడ్చల్ జిల్లా మాజీ కలెక్టర్ ఎంవీ రెడ్డి , సినీనటుడు మాజీ మంత్రి బాబు మోహన్ , మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుదీర్ రెడ్డి కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, సినీ నటి జీవితా రాజశేఖర్, సింగర్ గీతామాధురి ,ప్రముఖులు పాల్గొని నూతన వదువరులను ఆశీర్వదించారు.

చెన్నాపూర్‌లో రూ. 2.19 లక్షలు పట్టివేత

నవ తెలంగాణ-జవహర్ నగర్

పోలీసుల తనిఖీలో భాగంగా చెన్నాపూర్‌లో రూ. 2.19 లక్షలు పట్టుబడ్డాయి. ఈ సంఘటన జవహర్ నగర్ పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సీతారాం తెలిపిన వివరాల ప్రకారం... చెన్నాపూర్‌లో పోలీసులు తనిఖీ చేస్తుండగా ఎలాంటి పత్రాలు లేకుండా ఓమర్ షరీఫ్, నాగులు రూ.2.19 లక్షలు తీసు కెళ్తుండగా పట్టుకున్నారు. డబ్బులకు సంబం ధించిన ఎలాంటి ఆధారాలు చూపకపోవడంతో నగదును సీజ్ చేసినట్లు సీఐ సీతారాం తెలిపారు. ఈమేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

దళిత ఐక్యవేదిక దసరా మిలాప్ బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ముషీరాబాద్



బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రం లో ఈ నెల 5న నిర్వహించే దళిత ఐక్య వేదిక బ్రోచర్‌ను రాంనగర్ ఎస్సార్టీ కమ్యూనిటీ హాల్‌లో శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో దళిత ఐక్య వేదిక సీనియర్ నాయకులు గజ్జల సూర్యా నారాయణ, రూపుల వివేకానంద, ఆర్. జనార్ధన్, ఎర్రం శేఖర్లు మాట్లాడుతూ రాష్ట్రంలో దళిత సామాజికవర్గానికి చెందిన ప్రజలను సామాజికంగా, రాజకీయంగా చైతన్యం చేసేందుకు దళిత ఐక్యవేదిక ఆవిర్భవించినట్టు తెలిపారు. ఈ మేరకు శక్తి వంచన లేకుండా దళితులను చైతన్యం చేసేందుకు పలు సామాజిక, రాజకీయ, సాంస్కృతిక చేపట్టినట్టు తెలిపారు. ఐక్య వేదిక ద్వారా రాజకీయ పార్టీలకు అతీతంగా ఒక్కతాటి పైకి రావాలని వారు పిలుపునిచ్చారు. ఇప్పటికే ఆ కృషి సఫలీకృతం అవుతున్నట్టు పేర్కొన్నారు. రానున్న రోజుల్లో దళితులు రాజ్యాధికారం దిశగా మరింత ఐక్యతను చాటుకోవాల న్నారు. ఈ నెల 5న ఉదయం 10 గంటలకు బాగ్ లింగం పల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో నిర్వహించే దసరా మిలాప్ కార్యక్రమానికి దళితులు పెద్ద ఎత్తున తరలిరావాలని వారు పిలుపునిచ్చారు. సమావేశంలో గడ్డం నవీన్, జంబిక తిరుమల్ రావు, యం. భాస్కర్, హరీష్, బి. రమేష్, కె.మధు, సత్యనారాయణ, కేశవాపురం అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

కారు గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలి



అంబర్‌పేట ఎంసీహెచ్ ప్లేగ్రౌండ్‌లో వాకర్స్‌తో ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్

నవ తెలంగాణ-అంబర్‌పేట:

సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రంలో జరిగిన సంక్షేమాభివృద్ధిని వారికి వివరించి, నవంబర్ 30న జరగబోయే ఎన్నికలలో కారు గుర్తుకు ఓటు వేసి మెజారిటీతో గెలిపించాలని ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్ వారిని కోరగా, తాము బంగారు తెలంగాణ సాధన కోసం, బీఆర్ఎస్ కే వాకర్స్ మద్దతు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్, పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ సాంస్కృతిక విభాగం ఏర్పాటు

టీజీపీఏ వ్యవస్థాపకులు మోత్కూరి యాదయ్య

నవ తెలంగాణ-అంబర్‌పేట:

తెలంగాణ గురుకులాల్లో విద్యనభ్యసించే విద్యార్థుల తల్లిదండ్రులు అయినటువంటి ఎస్సి, ఎస్టీ, బీసీ మైనారిటీ జనరల్ తల్లిదండ్రుల తో ఈ విభాగం ఏర్పాటుకు ఆహ్వానిస్తున్నట్లు టీజీపీఏ వ్యవస్థాపకులు మోత్కూరు యాదయ్య ఒక ప్రకటనలో శుక్రవారం పేర్కొన్నారు. కవులు, కళాకారులు, గాయకులు,డప్పు వాయిద్యం వంటి కళలకు సంబంధించిన కళాకారులందరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఆసక్తి కలిగినవారు7036836854 ఈ నెంబర్‌లో సంప్రదించాలని కోరారు.



నవతెలంగాణ-అంబర్‌పేట

స్ఫూర్తి భవన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు మధుసూదన్ యాదవ్ కోఆర్డినేటర్ శిరీష ఆధ్వర్యంలో హర హర మహాదేవ్ మహిళా గ్రూపు రూ.2.40 లక్షల చెక్కును అందజేశారు.



నవతెలంగాణ-అంబర్‌పేట:

బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య ని అంబర్‌పేట నియోజకవర్గం భారతీయ జనతా పార్టీ అభ్యర్థి మాజీ మంత్రివర్యులు కృష్ణ యాదవ్ మర్యాదపూర్వక కలిసి వారి మద్దతును కోరారు.

15

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సికింద్రాబాద్ - సనత్‌నగర్ - జూబ్లీహిల్స్

శనివారం | నవంబర్ 04, 2023 | www.navatelangana.com

విద్యాభ్యాసంపై మక్కువతో పీహెచ్డీ పట్టా



నవతెలంగాణ-ఓయూ

విద్యాభ్యాసంపై మక్కువ, ఇటు పేదరికం అయినా తన విద్యకు ఏనాడు ఆటంకం కలగకుండా గ్రామీణ జీవితం గడిపి తన పీహెచ్డి పూర్తి చేసిన నాగారం గ్రామ వాసి అయిన రజితకు గ్రామ ప్రజలు ప్రశంసల వెల్లువ కురిపించారు. యాదాద్రి జిల్లా వలిగొండ మండలం నాగారం గ్రామంలో జన్మించి, ఉన్నత విద్య వలిగొండ లో ఓయూలో పీజీ విద్య పూర్తి చేసి చరిత్ర విభాగంలో పీహెచ్డీ పూర్తి చేసింది. ఆంధ్రప్రదేశ్ టూరిజం డెవలప్మెంట్ విత్ స్పెషల్ రెఫరెన్సు టూ థి తెలంగాణ రీజియన్ ఫ్రమ్ 1956 టు 2014 పై రిస్సార్చ్ నిర్వహించి పిహెచ్డి పట్టాపొందారు. ప్రస్తుతం ఆర్కియాలజీ మరియు మ్యూజియంల శాఖ సహాయ సంచాలకులుగా కర్నూలు జిల్లా నంద్యాలలో విధులు నిర్వహిస్తున్నారు. ఇటు వృత్తి రీత్యా నిబద్ధతతో పనిచేస్తూ కుటుంబాన్ని నడుపుతూ ఆదర్శ మహిళగా ఉన్న రజితకు మిత్రులు,కుటుంబ సభ్యు లు ప్రశంసించి, ఆనందాన్ని వ్యక్తం చేశారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరిక



నవతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గం పలువురు నేతలు, కార్యకర్తలు బీజేపీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. గురు వారం ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ అధ్వ ర్యంలో, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బీజే పీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, జూబ్లీ హిల్స్ నియోజక వర్గం సీనియర్ నేత.. బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి బాలప్రకాష్ బీఆర్ ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భ ంగా మంత్రి కేటీఆర్ వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మం లో వెంకటే శ్వరరావు, బీజేపీ సెంట్రల్ జిల్లా ఆర్టీఐ కన్వీనర్, కృష్ణకాంత్ పార్క్ వాకర్స్ అసోసియేషన్ కార్య దర్శి, శివకుమార్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు, లింగం వైశ్యసేవాసంఘం అధ్యక్షుడు తదితరులు పాల్గొన్నారు.

తానా ప్రపంచ శాంతి సద్భావన యాత్ర కరపత్రం ఆవిష్కరణ



నవతెలంగాణ-ఓయూ

కవి, శతకకారుడు చిగురుమళ్ళ శ్రీనివాస్ తానా వారి సహకారంతో రెండేళ్ల పాటు 'శాంతి సద్భావన యాత్ర' నిర్వహించబోతున్న విషయం తెల్సిందే. ఈ సందర్భంగా తెలుగుశాఖ మాజీ హెడ్ ,సీనియర్ ప్రొఫెసర్ డా. సూర్యా ధనంజయ్, తెలుగువిభాగంహెడ్ ప్రొ కాశీంల ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్ట్స్ కళాశాల ఎదుట కరపత్రం విడుదల చేశారు. నవంబర్ తొమ్మిది నుంచి జరగనున్న ఈ యాత్ర ప్రపంచంలోని నూరు దేశాలలో కొనసాగనుంది. వందకు పైగా తెలుగు సంఘాలు ఈ మహా అక్షర యజ్ఞానికి సహకారాన్ని అందిస్తుండడం విశేషం. తానా అధ్యక్షుడు నిరంజన్ శృంగ వరపు, జయశేఖర్ తాళ్ళురి నిర్వహణలో చిగురుమళ్ళ శ్రీనివాస్ కొనసాగించనున్నట్లు ఆచార్య సూర్యాధనంజయ్ తెలిపారు. ఆఫ్రికా ఖండం లోని బోట్స్ వాన దేశంలో ప్రారంభమయ్యే ఈ యాత్ర "వందే విశ్వమాతరమ్" పేరుతో నిర్వహించడంప్రపంచ సాహిత్య చరిత్రలో అపూర్వమైన ఘట్టమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుశాఖ పాఠ్య ప్రణాళిక సంఘం అధ్యక్షులు ఆచార్య సాగి కమలాకరశర్మ, డా.ఏలెవిజయలక్ష్మి, డా.ఎస్. రఘులతోపాటు పరిశోధక విద్యార్థులు, స్నాతకోత్తర విద్యార్థులు, సాహితీ బంధువులు పాల్గొన్నారు.

పార్టీ సిద్ధాంతాలను నమ్మినవారికి ప్రాధాన్యత ఏది?

బీజేపీ నాయకులు నందారెడ్డి



నవతెలంగాణ-బంజారాహిల్స్

పార్టీ సిద్ధాంతాలను నమ్ముకున్న వారికి పార్టీ ప్రాధాన్యతనివ్వాలని, ప్రస్తుతం బీజేపీ పార్టీలో అయోమయం నెలకొందని పార్టీని నమ్ముకుని దశాబ్దాలనుంది పనిచేస్తున్న వారిని కాదని కొత్తగా వచ్చిన వారికి ప్రాధాన్యతనిస్తున్నారని ఇది సరైన విధానం కాదని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు నందా రెడ్డి పేర్కొన్నారు. ఈ మేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్ విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ పార్టీ సిద్ధాంతాలను నమ్ముకున్న వారికి పార్టీ ప్రాధాన్యతని వ్వాలని ఆ విషయాన్ని పార్టీ అధిష్టానం ఈ విషయం పట్ల పునరా ఆలోచన చేయాలని సూచించారు. కొత్త వారికిచ్చే ప్రాధాన్యత పార్టీని పారీ నమ్ముకొని ఎన్నో దశాబ్దాలుగా పార్టీలోనే ఉన్న పాత వారికి మధ్య సమన్వయం జరిగేలా చూడాలని ఎవరికీ ఏ స్థాయిలో ప్రాధాన్యత ఇవ్వాలో పూరిస్తాయి సమాలోచనలు జరిపి పార్టీని నిర్వహించే వారిపై పర్యవేక్షకులుగా నియమించాలని ఆయన కోరారు. కొంత మంది కొత్తగా వచ్చిన వారి వల్ల పాతవారికి అన్యాయం జరుగుతుందని ఈ విషయంలో పార్టీ దృష్టి సారిస్తే ప్రస్తుతం జరుగుతున్న వలసలను కొంతమేర కన్నా ఆపవచ్చునన్నారు. ఇతర పార్టీల నుంచి వచ్చిన నాయకులు కేవలం వారి సొంత ప్రయోజనాల కోసం ఆలోచిస్తారని వారు ఏనాడు బీజేపీ సిద్ధాంత ప్రాతిపదికన పని చేసే నాయకుల వలె పనిచేయలేరని అధిష్టానం గుర్తుం చుకోవాలని అన్నారు. ఏ స్వార్థం లేకుండా పనిచేసేది కేవలం బీజేపీ కార్యకర్తలు నాయకులేనని ఇతర పార్టీలోని నాయకులు సమాజహితం కోసం పనిచేయరని ఇదే బీజేపీ పార్టీకి ఇతర పార్టీలకు ఉన్న తేడాని ఆయన మాట్లాడుతూ వివరించారు.

బీఆర్ఎస్‌లో చేరిక



వతెలంగాణ-జూబ్లీహిల్స్

జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో శ్రీనగర్ కాలనీ డివిజన్‌లోని ఎలారెడ్డిగూడ నుంచి లడ్డూ అధ్వ ర్యంలో పలువురు యువకులు కాంగ్రెస్ పార్టీ నుంచి బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే అభ్యర్థి మాగంటి గోపీనాథ్ పార్టీ కార్యాలయంలో వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్ర మంలో కృష్ణ మోహన్, సంతోష్ కుమార్, శ్రీకాంత్, సాయి కుమార్ యాదవ్,రమణ, నీరజ్, తదితరులు పాల్గొన్నారు.

'కండువాల పంచాయితే ఎక్కువా'



నవతెలంగాణ-బంజారాహిల్స్

రాష్ట్రంలో ప్రస్తుతం జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో నాయకుల్లో విశ్వాసం వినాయక నిస్వార్థ ప్రజాసేవ చేయాలనే ధ్యాస పక్కన పెడితే గల్లి నుంచి ఢిల్లీ లీడర్ వరకు కండువాల పంచాయితీ నడుస్తోందని పలువురు నిపుణులు తెలుపుతున్నారు. ప్రస్తుతం కండువా కప్పుకోవడం, హామీలపై హామీలు కావాలన్నది ఇవ్వడానికి అంగీకారం తెలపడంతో రెండు రోజుల్లో ఓ పార్టీ నాయకులు ఎన్నికల్లో బిజీ అవుతున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గం లని కాంగ్రెస్ పార్టీలో రెండు రోజుల క్రితమే ఈఆర్ఎస్ ఉద్య మ నాయకుడు జలాలుద్దీన్ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి విజ య రెడ్డి ఆధ్వర్యంలో కండువా కప్పుకున్నారు. అనంతరం రెండు రోజుల తర్వాత గతంలో ఉద్యమంలో పనిచేసిన మాన్నే గోవర్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో తిరిగి గులాబీ కం డువా కప్పుకొని దర్శనమిచ్చారు. ఆయన రాకతో సహచరులు ఇదేమి తీరు అంటూ పలువురు విమర్శలు గుప్పిస్తున్నారు. అనంతరం వారి అభిప్రా యాన్ని వ్యక్తపరిచారు.

పైన ఒకటి మనసులో మరొకటి...

మా పార్టీకే మద్దతు అంటూ ముందుకు వెళుతున్న కార్యకర్తలు నాయకులు తమ మన సులోని మాటలు సాయంత్రం కాగానే వ్యక్తపరుస్తున్నారు. అధికార పార్టీని విమర్శించేవారు కొందరు ప్రతిపక్షాలను విమర్శించేవారు మరికొందరు ఒకరిపై ఒకరు విమర్శలు చేసుకుంటూ మనసులు మాత్రం అక్కకే వేస్తాను అంటూ,కొందరు లేదు లేదు అన్నకే వేస్తానని మరికొందరు పోటీపడుతున్నారు. మన సులో మాటలు వ్యక్తపరచిన కొన్ని గంటల్లోనే అభ్యర్థుల వద్దకు పంచాయతీ వాటిని సర్ది చెప్పి రెండవ కప్పి పార్టీలు ఆహ్వానం మళ్ళీ రెండు రోజుల తర్వాత మరో పార్టీలోకి వెళ్లడం ప్రస్తుతం కొనసాగుతున్న ట్రెండు..ఈ ట్రెండు ప్రస్తుతం ఆగేది కాదు ముగింపు ఎన్నికల రిజల్ట్ వచ్చేవరకు కొనసాగుతుందని నిపుణులు వారి అభిప్రా యాన్ని తెలియజేస్తున్నారు.

కుటుంబ పాలనకు చరమగీతం పాడుదాం

బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగా పాణి



నవతెలంగాణ-ఓయూ

కేసీఆర్, పద్మారావు గౌడ్ కుటుంబ పాలనకు చరమగీతం పాడాలని బీజేపీ సికింద్రాబాద్ అభ్యర్థి మేకల సారంగా పాణి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా బీజేపీ పార్టీ బీసీ సీఎం అభ్యర్థిని ప్రకటించడాన్ని హర్షిస్తూ సికింద్రా బాద్ నియోజక వర్గం సీతాఫల్మండి శివాజీ విగ్ర హం నుంచి చిలుకల గూడ వరకు అంబాల రాజేశ్వర్‌రావు అధ్వ ర్యంలో భారీ ర్యాలీ నిర్వ హించారు. అనంతరం నామాలగుండులో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సారంగా పాణి మాట్లాడుతూ. సికింద్రాబాద్ నియో జకవర్గాన్ని అభివృద్ధి చేయలేని పద్మారావుగౌడ్‌కు ఓటు అడిగే హక్కు లేదని, కేసీఆర్, పద్మారావు గౌడ్ కుటుంబ పాలన ను గద్దె దించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. పద్మారావు గౌడ్ చేపట్టిన పాదయాత్రను ప్రజలు అడుగడుగునా అడ్డుకుంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు కనకట్ల హరి, నాగేశ్వర్ రెడ్డి, ఆకారం రమేష్, నీలి శ్రీనివాస్, అజయ నాయుడు, కరుణాకర్, లావణ్య, భాగ్యమ్మ, శోభా రాణి , నాగశిరోమణి, అనూష, తదితరులు పాల్గొన్నారు.

ఖైరతాబాద్‌లో రెండు నామినేషన్లు



నవతెలంగాణ-బంజారా హిల్స్

అసెంబ్లీ నామినేషన్ల శుక్రవారం ప్రారంభమ య్యింది. మొదటి రోజు ఖైరతాబాద్ అసెంబ్లీ నియోజకవర్గానికి రెండు నామినేషన్లు దాఖలు అయ్యాయి. ఎన్నికలు జరిగి ప్రతిసారి స్వతంత్ర అభ్యర్థిగా బరిలో దిగే షాబాద్ రమేష్ ఈసారి కూడా తన నామినేషన్‌ను రిటర్నింగ్ అధికారికి అందజేసినట్లు తెలిపారు. కే జ్యోతి ఎస్‌యుసిఐ (కమ్యూనిస్టు) పార్టీ నుంచి నామినేషన్ దాఖలు చేశారు. ముగ్గురు శుక్రవారం ఖైరతాబాద్ జీహెచ్ఎంసీ ప్రధాన కార్యాల యంలో ఏర్పాటు చేసిన ప్రక్రియలు దరఖాస్తు చేసుకున్నట్లు తెలిపారు.

మాయ మాటలు చెప్పడంలో సీఎం కేసీఆర్ పట్టభద్రుడు

కుత్బుల్లాపూర్ నియోజక వర్గ కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

మాయమాటలు చెప్పి మభ్యపెట్టడంలో సీఎం కేసీఆర్ పట్టబద్రుడని కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి కొలన్ హనుమంత్ రెడ్డి విమర్శించారు. గురువారం సాయంత్రం గాజుల రామారం డివిజన్ పరిధి జహంగీర్ బస్తి వ్యవస్థాపకులు సీనియర్ మైనార్టీ కాంగ్రెస్ నాయకులు జహంగీర్ భాయ్ కుమార్తె ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ చేరికల కార్యక్రమానికి ఆయనతో పాటు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి పున్నారెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ టీఆర్ఎస్ పాలకులు మేక వన్నె పులులని నమ్మించి నట్టేట ముంచుతారని ప్రజలు అప్రమత్తమై వారి ఆటలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. ఎన్ని జిమ్మిక్కులు చేసినా ఈసారి రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీకి అనుకూల పవనాలు వేస్తున్నాయని రాష్ట్రంలో కాంగ్రెస్ అభ్యర్థులు భారీ మెజార్టీలతో గెలవడం ఖాయమని కారు పంచర్ అయిపోవడం తప్పదని అన్నారు. రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు లాల్ మొహమ్మద్. కాంగ్రెస్ శ్రేణులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

పారదర్శకత ఎక్కడ?

= ఎన్నికల బాండ్ల పథకంలో అంతా గోప్యతే
= ఆర్‌బీఐ, ఈసీ అభ్యంతరాలు బేఖాతరు

నిబంధనలకు తూట్లు



న్యూఢిల్లీ : దేశంలో రాజకీయ వ్యవస్థను పూర్తిగా ప్రక్షాళన చేస్తానని బీజేపీ ప్రభుత్వం ప్రగల్భాలు పలికింది. పార్టీలకు అందే విరాళాల విషయంలో పారదర్శకత ఉండాలని, నల్లధనాన్ని పూర్తిగా రూపుమాపాలని సుద్దులు చెప్పింది. అయితే ప్రభుత్వ పనితీరు 'మాటలు ఘనం...చేతలు శూన్యం' అన్న చందంగా తయారైంది. ఆదాయపన్ను చట్టం, కంపెనీల చట్టం, ఆర్‌బీఐ చట్టం, ప్రజా ప్రాతినిధ్య చట్టానికి తిరోగమన సవరణలు తీసుకొచ్చి ఎన్నికల బాండ్లను ప్రవేశపెట్టింది. ఈ పథకంలో రాజకీయ పార్టీలకు విరాళాలు అందించే వారు తమ వివరాలు వెల్లడించాల్సిన అవసరం లేదు. వారు ఎలాంటి పరిమితులు లేకుండా నిధులు అందించవచ్చు. మోడీ ప్రభుత్వ దృష్టిలో ఇదే పారదర్శకత. నల్లధనాన్ని నిర్మూలించే విధానం.

అసలు ఎన్నికల బాండ్ల పథకం అంటే ఏమిటి? ఈ బాండ్లను ప్రామిసరీ నోటు తరహాలో జారీ చేస్తారు. దీనిని దేశంలోని ఏ పౌరుడైనా, ఏ కంపెనీ అయినా కొనుగోలు చేయవచ్చు. అలా కొనుగోలు చేసిన వారు ఆ బాండ్లను తనకు నచ్చిన పార్టీకి అందజేయవచ్చు. ఆయా రాజకీయ పార్టీలు ఆ బాండ్లు ఇచ్చిన వారి పేర్లను బయటపెట్టాల్సిన అవసరం లేదు. ఎన్నికల కమిషన్‌కు కానీ, చివరికి ఆదాయపన్ను శాఖకు కానీ వెల్లడించాల్సిన పని లేదు. ఒక్క మాటలో చెప్పాలంటే ఇది పార్టీలకు వరదలా అందే అజ్ఞాత విరాళాల ప్రవాహానికి తలుపులు బార్లా తెరవడమే అవుతుంది. అసలు విరాళం ఎవరు ఇస్తున్నారు, ఏవైనా కార్పొరేట్ సంస్థలు నిధులు ఇస్తున్నాయా, క్విడ్‌ప్రోకో జరుగుతోందా అనే వివరాలు తెలుసుకునే అవకాశం ఓటర్లకు అసలు ఉండనే ఉండదు.

అడుగడుగునా ఉల్లంఘన

ఎన్నికల బాండ్ల పథకం ముసాయిదాను ముందుగా బహిర్గతం చేయకపోవడం నిబంధనలను ఉల్లంఘించడమే అవుతుంది. ముసాయిదాను అందజేయకుండానే రాజకీయ పార్టీల అభిప్రాయాన్ని కోరారు. దీనిపై కొన్ని పార్టీలు అభ్యంతరం తెలిపాయి. ఆర్‌టీఐ చట్టం ద్వారా సేకరించిన రికార్డులను పరిశీలిస్తే ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టే ముందు ప్రభుత్వం సంప్రదింపుల ప్రక్రియను చేపట్టలేదని తేటతెల్లమవుతోంది. ఇప్పటి వరకూ రూ.13,500 కోట్ల విలువైన బాండ్లను విక్రయించారు.

ఆర్‌బీఐ వద్దన్నా...

ఎన్నికల బాండ్ల విషయంలో రిజర్వ్‌బ్యాంక్, కేంద్ర ఆర్థిక మంత్రిత్వ శాఖ మధ్య జరిగిన ఉత్తర ప్రత్యుత్తరాలను సమాచార హక్కు చట్టం ద్వారా తెలుసుకోవడం జరిగింది. ఎన్నికల బాండ్ల జారీ మనీ లాండరింగ్ నిరోధక చట్ట నిబంధనలను ఉల్లంఘించడమేనని కేంద్రాన్ని ఆర్‌బీఐ హెచ్చరించింది. ఇది చాలా ప్రమాదకరమైన పరిణామమని తెలిపింది. అయితే ఆర్‌బీఐ అభ్యంతరాలను ఆర్థిక శాఖ తోసిపుచ్చింది.

ఆర్‌బీఐ రెండు రోజుల వ్యవధిలోనే సమాధానం ఇచ్చినప్పటికీ సమయం మించిపోయిందని, ద్రవ్య బిల్లును అప్పటికే ముద్రించడం జరిగిందని సాకులు చెప్పింది. బిల్లును ఖరారు చేసిన తర్వాతే ఏదో లాంఛనప్రాయంగా ఆర్‌బీఐ అభిప్రాయం కోరినట్లు కన్పిస్తోంది. 2017వ సంవత్సరపు ఆర్థిక చట్టం ద్వారా నాలుగు చట్టాలకు (ఆదాయపన్ను చట్టం, కంపెనీల చట్టం, ఆర్‌బీఐ చట్టం, ప్రజా ప్రాతినిధ్య చట్టం) కేంద్రం సవరణలు చేసిన తర్వాత కూడా ఎన్నికల బాండ్ల పథకంపై ఆర్‌బీఐ గవర్నర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. వాటిని తేలికగా దుర్వినియోగం చేయవచ్చునని తెలిపారు.

ఎన్నికల కమిషన్ కూడా...

ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టేందుకు వీలుగా చేసిన చట్ట సవరణలను ఎన్నికల కమిషన్ కూడా వ్యతిరేకించింది.

రాజకీయ పార్టీలకు అందే విరాళాలలో పారదర్శకత లోపిస్తుందని, రాజకీయ పార్టీలకు నిర్దేశించిన మార్గదర్శకాలకు అనుగుణంగా విరాళాలు అందుతున్నాయా లేదా అనే విషయాన్ని తెలుసుకోవడం తమకు అసాధ్యమవుతుందని తెలిపింది. కంపెనీల చట్టానికి చేసిన సవరణలు షెల్ కంపెనీల ఏర్పాటుకు మార్గం సుగమం చేస్తాయని హెచ్చరించింది. నల్లధనం ప్రవాహం పెరుగుతుందని, అది షెల్ కంపెనీల ద్వారా పార్టీలకు చేరుతుందని ఆందోళన వ్యక్తం చేసింది.

కార్పొరేట్ కబంధహస్తాల్లో దేశం..



విశాల ఐక్య ఉద్యమాలతో కాపాడుకోవాలి : బీకేయంయూ

జాతీయ మహాసభల్లో బి. వెంకట్ పిలుపు

పాట్నా : కార్పొరేట్, మతోన్మాదుల కబంధహస్తాల నుంచి దేశాన్ని రక్షించాలంటే విశాల ఐక్య ఉద్యమాలు తప్ప మరో మార్గం లేదని అఖిల భారత వ్యవసాయ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి బి వెంకట్ అన్నారు. బీకేయంయూ జాతీయ మహాసభలు బీహార్ రాజధాని పాట్నాలో జరుగుతున్నాయి. ఈ మహాసభల్లో శుక్రవారం పాల్గొన్న ఆయన సౌహార్ద సందేశమిచ్చారు. అంబానీ ఆదానీ లాంటి కార్పొరేట్లకు మన వ్యవసాయ రంగాన్ని, సహజ వనరులను, దేశ సంపదను అప్పగించే విధంగా మోడీ ప్రభుత్వం వ్యవహరిస్తున్నదని విమర్శించారు. దేశ ప్రజలు అనేక త్యాగాలతో సాధించుకున్న హక్కులు, చట్టాలను మోడీ ప్రభుత్వం దుర్మార్గంగా కాలరాస్తున్నదన్నారు. ప్రజా సంపద ప్రజలకే చెందాలని, సమానత్వం, సామాజిక న్యాయం, కుల నిర్మూలన, లౌకికతత్వం లాంటి ఉన్నత లక్ష్యాల కోసం జాతీయోద్యమం సాగిందని గుర్తు చేశారు. ఆనాడు జాతీయ ఉద్యమంలో అణుమాత్రం అడుగుపెట్టని బీజేపీ బ్రిటిష్ సామ్రాజ్యవాదులకు, దేశంలోని జమిందారులు, జాగీర్దార్లకు తొత్తుగా వ్యవహరించిందని గుర్తుచేశారు. స్వాతంత్ర్యానంతరం నిర్వహించిన ఉద్యమాలతో దున్నేవానికి భూమి, ఉపాధి హామీ, ప్రజా పంపిణీ వ్యవస్థ, కనీస వేతనాలు లాంటి చట్టాలను సాధించుకున్నామని తెలిపారు. పోరాడి సాధించుకున్న చట్టాలు, హక్కులను మోడీ ప్రభుత్వం కాలరాస్తున్నదని విమర్శించారు. దళితులు గిరిజనులు, మహిళలు మైనారిటీలపై అనాగరికమైన దాడులను బీజేపీ ప్రోత్సహిస్తున్నదని విమర్శించారు. హత్రాస్, ఉన్నావ్, మణిపూర్ లాంటి ఘటనలు బీజేపీ అరాచకాలకు చిన్న ఉదాహరణలు మాత్రమే అని ఆయన అన్నారు. ప్రజా సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే గుజరాత్ మోడల్ దేశానికి అరిష్టమని ఆయన అన్నారు. దేశానికి నేడు కేరళ మోడల్ ఆదర్శమని ఆయన వివరించారు. కార్మిక కర్షక కష్టజీవులకు అండగా ఆ ప్రభుత్వం చేస్తున్న చట్టాలను, పథకాలను దేశవ్యాప్తంగా సాధించుకోవాల్సిన అవసరముందని చెప్పారు. గ్రామీణ పేదలను ఏకం చేసేందుకు బీకేఎంయు, ఏఐఏడబ్ల్యూయూ సమైక్యంగా ఉద్యమాలు సాగించాలని పిలుపునిచ్చారు.

ఎన్నికల బాండ్ల పథకంతో అవినీతి ముప్పు

పీఎంఎల్‌ఏ నిబంధనలకు విరుద్ధం

= గ్లోబల్ ఎన్‌పీఓ కొయిలేషన్ నివేదిక వెల్లడి
= ఎఫ్ఏటీఎఫ్ చట్రపరిధిలోకి తీసుకురావాలని సూచన

ముంబయి : మనీ లాండరింగ్ నిరోధక చట్టానికి (పిఎంఎల్ఏ) పూర్తి విరుద్ధంగా వున్న ఎన్నికల బాండ్లపథకం పాలక పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తోందని గ్లోబల్ ఎన్‌పిఓ కొయిలేషన్ తన ఇటీవలి నివేదికలో పేర్కొంది. ఆర్థిక కార్యకలాపాల టాస్క్ ఫోర్స్ (ఎఫ్ఏటిఎఫ్) చట్రపరిధిలో ఎన్నికల బాండ్ల పథకాన్ని చేర్చాలని కోరింది. పేరులేకుండా వెలువడే ఈ ఎన్నికల బాండ్ల స్వభావంతో మనీ లాండరింగ్‌కు, అవినీతికి కావాల్సినంత అవకాశం వుందని పేర్కొంది. దానితో పాటూ పాలక పార్టీకి అనుకూలంగా జరిగేవి తెలుసుకునే పౌరుల రాజ్యాంగ హక్కును కూడా ఉల్లంఘిస్తోందని పేర్కొంది.

ప్రజాస్వామ్యానికి ఈ ఎన్నికల బాండ్ల పథకం కలిగించే సంక్లిష్ట ముప్పును ఈ నివేదిక నిశితంగా వివరించింది. ఈ బాండ్లపై సుప్రీంకోర్టు విచారణ గత మూడు రోజులుగా సాగుతున్న నేపథ్యంలో కొయిలేషన్ నివేదిక వెలువడింది. కాగా సుప్రీంఈ అంశంపై విచారణ పూర్తి చేసిన అనంతరం తన తీర్పును రిజర్వ్ చేసుకుంది.

ఎన్నికల బాండ్ల పథకం కేవలం పారదర్శకంగా లేకపోవడమే కాదు, చట్టబద్ధమైన మార్గాల ద్వారా మనీ లాండరింగ్‌కు గేట్లు తెరుస్తోందని గ్లోబల్ కొయిలేషన్ తన నివేదికలో పేర్కొంది. పైగా ఈ పథకంలో విరాళాలు ఇచ్చేవారి పేర్లు వెల్లడించకపోయే స్వభావంతో అనుమానాస్పదమైన, నిరవధికమైన విరాళాలకు దారి తీస్తోందని ఆ నివేదిక వాదిస్తోంది.

ఇటువంటి విరాళాలను గుర్తించడం కష్టసాధ్యమవుతుందని పేర్కొంది. 2017లో భారత రిజర్వ్ బ్యాంక్ చెప్పిందే ఇప్పుడు కొయిలేషన్ కూడా పునరుద్ఘాటించింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని ప్రవేశపెట్టడాన్ని ఆర్‌బిఐ తీవ్రంగా వ్యతిరేకించింది. తన అభ్యంతరం చెబుతూ కేంద్ర ఆర్థికత శాఖకు లేఖ కూడా రాసింది. బాండ్లు కొనుగోలు చేసిన వ్యక్తులు, సంస్థల పేర్లు వెల్లడించకపోవడం వల్ల పిఎంఎల్ఏ నిబంధనల స్ఫూర్తిని దెబ్బతీస్తున్నాయని పేర్కొంది.

ఎన్నికలే... ఎన్నికలు



వచ్చే ఏనిమిది నెలలపాటు బిజీబిజీ

= అసెంబ్లీ నుంచి స్థానిక సంస్థల దాకా...
= అధికారులు, రాజకీయ నాయకుల హడావిడి

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్రం వచ్చే ఏనిమిది నెలలపాటు కోలాహాలంగా మారనుంది. ప్రతినెలా ఏదో ఒక విశేషంతో ముందుకు సాగనుంది. ప్రజలు, అధికారులు, రాజకీయ నాయకులు క్షణం తీరిక లేకుండా గడపనున్నారు. సాధారణ పండుగల ద్వారా అతి పెద్ద పండుగ ఏదైనా ఉందీ అంటే అది ఎన్నికల పండుగలే. వచ్చేకాలంలో దీపావళి, సంక్రాంతి పండుగలు ఎలాగూ వస్తాయి. అలాగే వాటితోపాటు ఎన్నికల పండుగలు వస్తున్నాయి. గురువారం అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ రాకతో రాష్ట్రంలోని రాజకీయ వాతావరణం సాంతం మారిపోయింది. రాజకీపార్టీల ప్రచారం హోరెత్తుతున్నది. గ్రామాలు, పట్టణాలు, నగరాలు ఎక్కడ చూసినా ఆ హడావిడే. అసెంబ్లీ ఎన్నికల నామినేషన్ల స్వీకరణ కార్యక్రమం సైతం ప్రారంభమైంది. అలాగే అధికార వ్యవస్థ సైతం పూర్తిగా ఎన్నికల విధుల్లో నిమగ్నమయింది. ఏ ప్రభుత్వ శాఖను పరిశీలించినా, ఏ రాజకీయ పార్టీ కార్యాలయాన్ని పరిశీలించినా ఎన్నికల గురించే చర్చే. ఎవరు గెలుస్తారు, ఏ ప్రభుత్వం రానుంది, ఏ అభ్యర్థికి ఎంత మెజారిటీ వస్తుందనే అంశాలపై చర్చోపచర్చలూ సాధారణమే. శాసనసభ ఎన్నికలు మొదలు స్థానిక సంస్థల ఎన్నికల వరకు రాష్ట్రమంతా సందడిగా మారనుంది. గత అక్టోబరులో ప్రారంభమైన ఈ సందడి, ఈ నెలలో క్లైమాక్స్‌కు వచ్చేసినట్టే. ఈ నవంబరు నుంచి వచ్చే ఏడాది 2024 జూన్ వరకు ఆ ఎన్నికల కొలాహాలం కొనసాగనుంది. ఈ నెలలో మొత్తం అసెంబ్లీ ఎన్నికల హడావిడే కనిపించనుంది. 119 శాసనసభాస్థానాలకు ఈ నెల 30న పోలింగ్ జరిగి, డిసెంబరు మూడున ఫలితాలు వచ్చేవరకు ఇదేరకమైన పరిస్థితి ఉండనుంది. డిసెంబరు రెండు లేదా మూడో వారంలో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం కొలువుతీరనుంది. కొత్త సంవత్సరం 2024లో గ్రామపంచాయతీల ఎన్నికలు జరగనున్నాయి. స్థానిక సంస్థలకు చెందిన సర్పంచుల ఎన్నికలు ముందుకువస్తాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం సన్నాహాలు చేస్తున్నట్టు సమాచారం. అనంతరం రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం బడ్జెట్ ప్రవేశపెట్టే సన్నాహాల్లో ఉంటుంది. బడ్జెట్‌కు సంబంధించిన వ్యవహారాలు ఎలా ఉంటాయో అందరికీ తెలిసిందే. శాఖల ప్రతిపాదనలు, చర్చలు, క్యాబినెట్ సమావేశం అనంతర పరిణామాలు చాలానే ఉంటాయి. ఆ తర్వాత అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు జరగనున్నాయి. 2024 ఫిబ్రవరిలో ఓటాన్ అక్కౌంట్ బడ్జెట్‌ను కొత్త సర్కారు ప్రవేశపెట్టనుంది. ఇకపోతే వచ్చే ఏడాది మార్చి, ఏప్రిల్‌లో పార్లమెంటు ఎన్నికలు సైతం జరగనున్నాయి. 17 లోక్‌సభ నియోజకవర్గాలకు ఎన్నికలు చేపట్టనున్నారు. దేశవ్యాప్తంగా సార్వత్రిక ఎన్నికల సందడి కొనసాగనుంది. ఢిల్లీలోనూ నయా సర్కారు రానుంది. ఇదిలావుంటే, జూన్‌లో మళ్లీ స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహణకు రంగం సిద్ధం చేయనున్నారు. ఈమారు మండల పరిషత్తు, జిల్లా పరిషత్తులకు నిర్వహిస్తారు. దీంతో రాష్ట్రంలో ఎన్నికల హడావిడి ముగియనుంది. ఇన్ని రకాల పనులతో ప్రభుత్వ, రాజకీయ వ్యవస్థలు క్షణం తీరికలేకుండా గడపనున్నాయి.

రూ.4 లక్షలు డిమాండ్ చేసి ఏసీబీకి చిక్కిన ఎస్సై

నవతెలంగాణ-ప్రత్యేక ప్రతినిధి :

ఒక కేసులో నిందితులపై అనుకూలంగా చార్జిషీటు వేయటానికి గానూ రూ.4 లక్షలు డిమాండ్ చేసిన పోలీసు సబ్‌ఇన్‌స్పెక్టర్‌ను అవినీతి నిరోధక శాఖాధికారులు శుక్రవారం అరెస్టు చేశారు. ఏసీబీ డైరెక్టర్ జనరల్ రవిగుప్తా తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబ్‌నగర్ జిల్లా నవాబ్‌పేట సబ్‌ఇన్‌స్పెక్టర్ జి.పురుషోత్తం ఈ ఏడాది జులైలో హైదరాబాద్‌కు చెందిన గజ్జె రమేశ్‌తో సహ మొత్తం 9 మందిపై ఒక ఘటనకు సంబంధించి కేసును నమోదు చేశారు. కాగా, నిందితుడిపై కేసు నీరుగార్చి చార్జిషీటు వేయటానికి గానూ రూ.4 లక్షలను గతనెల 19న డిమాండ్ చేశాడు. అంతగా తాము ఇచ్చుకోలేమని బాధితుడు ప్రాధేయపడగా లంచాన్ని రూ. 2 లక్షలకు ఎస్సై కుదించాడు. మొదట రూ.1 లక్ష ఇవ్వాలనీ, కోర్టులో చార్జిషీటు వేశాక మరో రూ.1 లక్ష ఇవ్వాలని బేరం కుదుర్చుకున్నాడు. అంతేగాక, తన లంచం డబ్బులు ఇవ్వాలంటూ నిందితులను ఫోన్‌లో, వీడియో కాల్‌లో వేధించాడు. ఈ విషయమై నిందితులలో ఒకడైన గజ్జె రమేశ్.. ఏసీబీకి ఫిర్యాదు చేయగా దానిపై దృష్టి సారించిన అధికారులు ఎస్సై పురుషోత్తంపై క్రిమినల్ మిస్ కండక్ట్ కింద కేసు నమోదు చేసి అరెస్టు చేశారు. అనంతరం నిందితుడిని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపర్చి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించారు. లంచాల కోసం పోలీసు శాఖలో ఎవరు డిమాండ్ చేసినా తమకు సమాచారమివ్వాలని ఏసీబీ డైరెక్టర్ జనరల్ రవిగుప్తా ఈ సందర్భంగా ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

అలహాబాద్ చీఫ్ జస్టిస్ ఆదేశాల్లో జోక్యం చేసుకోలేం

జ్ఞానవాపి కేసులో సుప్రీం తిరస్కృతి

న్యూఢిల్లీ : అలహాబాద్ చీఫ్ జస్టిస్ ఆదేశాల్లో జోక్యం చేసుకునేందుకు సుప్రీం కోర్టు తిరస్కరించింది. జ్ఞానవాపి మసీదు ఆవరణపై హిందువులు చేస్తున్న వాదనలకు సంబంధించిన పిటిషన్లను వాటిని విచారిస్తున్న హైకోర్టు న్యాయమూర్తి నుండి ఉపసంహరించాలంటూ అలహాబాద్ హైకోర్టు చీఫ్ జస్టిస్ ప్రీతింకర్ దివాకర్ జారీ చేసిన ఆదేశాలకు వ్యతిరేకంగా అప్పీల్ దాఖలైంది. ఆ అప్పీల్ విషయంలో జోక్యం చేసుకోవడానికి సుప్రీం శుక్రవారం తిరస్కరించింది. ఆగస్టులో దివాకర్ జారీ చేసిన ఆదేశాల విషయంలో తాము జోక్యం చేసుకోబోమంటూ కొన్ని విషయాలను హైకోర్టు చీఫ్ జస్టిస్ పరిధిలో వుంచాలని ప్రధాన న్యాయమూర్తి చంద్రచూడ్ వ్యాఖ్యానించారు. దివాకర్ ఆదేశాలకు వ్యతిరేకంగా మసీదు మేనేజ్‌మెంట్ అంజుమన్ ఇంతాజ్‌మియా మసీద్ స్పెషల్ లీవ్ పిటిషన్‌ను దాఖలు చేసింది. ఏకసభ్య ధర్మాసనం నుండి కేసును ఉపసంహరించడం వాస్తవానికి న్యాయ క్రమాన్ని దుర్వినియోగం చేయడమేనని మసీదు మేనేజ్‌మెంట్ తరఫున సీనియర్ న్యాయవాది హుఫీజా అహ్మది వ్యాఖ్యానించారు. 2021 నుండి జస్టిస్ పాడియా ఈ కేసును విస్తృతంగా విచారించారని, ఈ కేసులో తీర్పును రిజర్వ్ చేసిన వాస్తవాన్ని కూడా పరిగణనలోకి తీసుకోవాలని అహ్మదికోరారు. అయినా ఆయన వాదనతో చంద్రచూడ్ ఏకీభవించలేదు. హైకోర్టు చీఫ్ జస్టిస్ అధికారాల్లో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేశారు.

ఇజ్రాయిల్‌తో యుద్ధ విస్తరణపై ఇరాన్ నిరాసక్తత : సీఎన్‌ఎన్



న్యూయార్క్ : ఇజ్రాయిల్ పొరుగు దేశాల్లోని మిలిటెంట్ గ్రూపులతో ఇరాన్‌కు స్నేహ సంబంధాలున్నాయనేది అందరికీ తెలిసిందే. అయితే ఇజ్రాయిల్‌ను ప్రతిఘటించటాన్ని పూర్తి స్థాయి యుద్ధంగా మారకుండా జాగ్రత్తపడుతున్నట్టుగా అనిపిస్తోందని సీఎన్ఎన్ వ్యాఖ్యానించింది. లెబనాన్ స్థావరంగా ఇజ్రాయిల్ పైన తరచుగా దాడులు చేస్తున్న హెజ్బొల్లా మిలీషియాను, ఇతర మిత్ర గ్రూపులను పూర్తిస్థాయిలో నియంత్రించే స్థితిలో ఇరాన్ లేదని సీఎన్ఎన్ ఇంటర్వ్యూ చేసిన అమెరికన్ అధికారులు అన్నట్టు ఆ వార్తాసంస్థ పేర్కొంది. హెజ్బొల్లా అంతర్గత రాజకీయాలు ఆ సంస్థను ఇజ్రాయిల్‌తో యుద్ధానికి పురికొల్పేలా ఉన్నాయని అమెరికన్ అధికారులు ఆందోళన చెందుతున్నారని సీఎన్ఎన్ చెబుతోంది.

ఒకవేళ ఇజ్రాయిల్‌పై హెజ్బొల్లా, దాని మిత్రపక్షమైన అమెరికాపైన తీవ్రస్థాయిలో దాడిచేస్తే పర్యవసానాలు తీవ్రంగా ఉంటాయని ఇరాన్‌కు తెలుసని అమెరికా భావిస్తున్నది. ప్రస్తుతం తక్కువ స్థాయిలో కొనసాగుతున్న దాడులు ఒక వ్యూహం ప్రకారం జరుగుతున్నాయనీ, అవి మితిమీరితే ఊహించని పర్యవసానాలకు దారితీసే అవకాశముందని అమెరికా భావిస్తున్నది. యుద్ధం ప్రాంతీయ యుద్ధంగా పరిణమిస్తుందనే భయంతో ఇజ్రాయిల్ 1.5బిలియన్ డాలర్ల విలువైన ఆయుధాలను దేశీయంగాను, విదేశాల నుంచి సమకూర్చుకుందని వై-నెట్ శుక్రవారంనాడు రిపోర్ట్ చేసింది.

ప్రపంచం

మాపై ఆంక్షలు విధించి 1.5 ట్రిలియన్ డాలర్ల సంపద కోల్పోయింది

= యూరోపియన్ యూనియన్‌పై రష్యా విమర్శ



మాస్కో : యూరోపియన్ యూనియన్ దేశాలు రష్యాపైన కనీవినీ ఎరుగని స్థాయిలో ఆంక్షలను విధించి 1.5 ట్రిలియన్ డాలర్ల (ఒక లక్షా యాభై వేల కోట్లకు సమానం) సంపదను కోల్పోయినట్టు రష్యన్ ఉప విదేశాంగ మంత్రి అలెగ్జాండర్ గ్రుష్కో శుక్రవారం ప్రకటించారు. రష్యాపట్ల యూరోపియన్ యూనియన్ సమీప భవిష్యత్తులోనూ తన విధానాలను మార్చుకునే సూచనలేవీ కనిపించటం లేదని యూరేసియన్ ఎకనామిక్ ఫోరమ్ సమావేశం సందర్భంగా పాత్రికేయులతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. 2013లో యూరోపియన్ యూనియన్ సభ్యదేశాలు రష్యాతో జరిపిన వాణిజ్యం పరిమాణం 417 బిలియన్ డాలర్లు. ఉక్రెయిన్ సంబంధిత ఆంక్షలు లేనట్టయితే అది వర్తమాన సంవత్సరంలో కనీసం 700 బిలియన్ డాలర్లయి ఉండేది. కానీ 2022వ సంవత్సరంలో యూరోపియన్ యూనియన్‌కు, రష్యాకు మధ్య జరిగిన వాణిజ్యం పరిమాణం కేవలం 200 బిలియన్లు, ఇది 2023లో మరింతగా క్షీణించి 100బిలియన్ల కంటే దిగువకు పడిపోయే అవకాశం ఉంటుందని, వచ్చే సంవత్సరంకల్లా అది 50బిలియన్లకు, ఆ తరువాత అది సున్నాకు పతనమౌతుందని తాను భావిస్తున్నట్టు గ్రుష్కో చెప్పారు.

అమెరికాలోని ధరకు మూడు రెట్లు ఎక్కువ చెల్లించి జర్మనీ పారిశ్రామిక రంగం గ్యాస్‌ను కొంటోంది. జర్మన్ పారిశ్రామికవేత్తలు హెచ్చరిస్తున్నా అనేక పరిశ్రమలు మెల్లమెల్లగా అమెరికాకు తరలివెళుతున్నాయి. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక జోక్యం తరువాత యూరోపియన్ యూనియన్ రష్యాపైన 11 ఆంక్షల ప్యాకేజీలను విధించింది.

దీనితో వాణిజ్యానికి వేలకువేల ప్రతిబంధకాలు ఏర్పడ్డాయి. ఇది రష్యాను నష్టపరిచినదానికంటే ఎంతో ఎక్కువగా యూరోపియన్ యూనియన్‌ను నష్టపరిచాయి.

బిజినెస్

జైలుకు క్రిప్టో ఎక్స్ఛేంజీ వ్యవస్థాపకుడు

రూ.80వేల కోట్ల మోసం కేసు

శామ్ బాంక్‌మన్‌కు న్యూయార్క్ కోర్టు శిక్ష



న్యూయార్క్ : క్రిప్టో ఎక్స్ఛేంజీ ఎఫ్‌టిఎక్స్ ఫౌండర్, సీఈఓ శామ్ బాంక్‌మన్‌ను న్యూయార్క్ కోర్టు దోషిగా తేల్చింది. ఆర్థిక మోసాలు, అక్రమ నగదు చలామణి వంటి నేరాలకు పాల్పడినట్టు నిర్ధారణ అయ్యింది. క్రిప్టో కరెన్సీ పరిశ్రమలో శామ్‌ను కింగ్‌గా భావిస్తారు. గురువారం న్యూయార్క్ కోర్టు ఇచ్చిన తీర్పుతో 31 ఏండ్ల శామ్ బాంక్‌మన్ ప్రతిష్ట మొత్తం పోయింది. ఆర్థిక మోసాలకు పాల్పడిన శామ్‌కు 10 ఏండ్ల పాటు జైలు శిక్ష విధించింది. క్రిప్టో ఎక్స్ఛేంజీ ప్రారంభించిన అనాతి కాలంలోనే ఆయన సంపద 26 బిలియన్ డాలర్లకు (దాదాపు రూ.2 లక్షల కోట్లకు) ఎగిసింది. నిధుల దుర్వినియోగం, కృత్రిమ క్రిప్టో ధరలు, మనీలాండరింగ్ తదితర అక్రమాలకు పాల్పడిందనేది ప్రధాన అరోపణ. తమసంస్థ దివాలా తీసినట్లు ఎఫ్‌టిఎక్స్ స్వయంగా గతేడాది నవంబర్‌లో ప్రకటించింది. దీనిపై విచారించిన న్యూయార్క్ కోర్టు దాదాపు 10 బిలియన్ డాలర్ల (దాదాపు రూ.80వేల కోట్ల) విలువైన ఆర్థిక నేరానికి పాల్పడినట్టు తేల్చింది. ఇది అమెరికా చరిత్రలోనే అతిపెద్ద ఆర్థిక మోసాల్లో ఒకటని కోర్టు పేర్కొంది. ఈ వ్యవహారంలో బ్యాంక్‌మన్‌తో పాటు మరో ముగ్గురూ తమ తప్పులను కోర్టు ముందు అంగీకరించడంతో వారిని దోషిగా తేల్చింది.

యూఏఈకి లీ ఫార్మా కీళ్ల వ్యాధి ఔషదాలు

హైదరాబాద్ : ఔషద ఉత్పత్తుల కంపెనీ లీ ఫార్మా ఉత్పత్తి చేసే కీళ్ల వ్యాధి చికిత్సలో వాడే బయో కార్టిలేజ్ స్మూత్‌వాక్ టాబ్లెట్లను యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యుఎఇ)కి ఎగుమతి చేయనున్నట్లు వెల్లడించింది. ఆ ప్రాంతంలో మార్కెట్ చేయడానికి అక్కడి మినిస్ట్రీ ఆఫ్ హెల్త్ ప్రివెన్షన్ నుంచి అనుమతులు పొందినట్లు తెలిపింది. "లీ ఫార్మా చరిత్రలో ఇదొక మైలురాయిగా నిలవనుంది. భారత్‌లో తయారైన ఇటువంటి ఉత్పాదనకు యుఎఇలో ఆమోదం రావడం ఇదే మొదటిసారి. ఈ ఉత్పత్తిని అన్ని మధ్యప్రాచ్యం, తూర్పు ఆసియా దేశాలలో విక్రయించేందుకు కంపెనీ దరఖాస్తు చేసుకుంది. అలాగే మార్కెటింగ్ ఆథరైజేషన్ కోసం యుఎస్ ప్రభుత్వానికి 2024 మూడవ త్రైమాసికంలో దరఖాస్తు చేస్తాము." అని లీ ఫార్మా డైరెక్టర్ లీలా రాణి తెలిపారు. శక్తివంతమైన ఫైటో పోషకాలతో సహజ బయోన్యూట్రాస్యూటికల్స్ ఆధారంగా ఈ ట్యాబ్లెట్లను తయారు చేసినట్లు వెల్లడించారు. మదులాస్థిని (కార్టిలేజ్) పెంచి కీళ్లలో కణజాల రుగ్మతలపై ఇది చక్కగా పనిచేస్తుందని పేర్కొన్నారు. ఈ మందు వాడితే సర్జరీలను నివారించవచ్చని లీలా రాణి అన్నారు. దేశీయంగా ఆన్‌లైన్, ఆఫ్‌లైన్‌లో ఈ ఔషదాలు లభ్యం అవుతాయని తెలిపారు.

ఏఐతో ఉద్యోగాల విధ్వంసమే

ఎలన్ మస్క్ హెచ్చరిక



న్యూయార్క్ : కృత్రిమ మేధా (ఎఐ)తో ఉద్యోగాలు భారీగా కనుమరుగు అయ్యే ప్రమాదం ఉందని టెస్లా, ట్విట్టర్ అధినేత ఎలన్ మస్క్ హెచ్చరించారు. ఎఐ చరిత్రలో అత్యంత వినాశనకారిగా మిగిలిపోతుందని విశ్లేషించారు. ఇటీవల బ్రిటన్ ప్రధాని రిషీ సునాక్‌తో భేటీ అయిన మస్క్ ఈ ఆధునిక టెక్నాలజీ మానవాళికి పెను ముప్పుగా పరిణమిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారని రిపోర్టులు వస్తున్నాయి. రాబోయే రోజుల్లో మనుషులు చేసే అన్ని ఉద్యోగాలను కనుమరుగు చేస్తుందని మస్క్ ఆందోళన వ్యక్తం చేశారు. ఎఐతో అసలు ఉద్యోగాలు అవసరం లేని దశకు చేరుకునే ప్రమాదం లేకపోలేదన్నారు.

సుధాకర్ అడప చేతికి అరేబియా పత్రిక

హైదరాబాద్ : బియా బ్రాండ్ ఫౌండర్ సుధాకర్ అడప తాజాగా హలో ఇండో-అరేబియా సహా హలో అరేబియా పత్రికల హక్కులను పొందినట్లు ప్రకటించారు. ఈ జీవన శైలీ మ్యాగజైన్‌లను స్వాధీనం చేసుకోవడం ద్వారా మీడియా రంగంలోకి ప్రవేశించినట్లయ్యిందని ఆయన పేర్కొన్నారు. విదేశీ పబ్లిషింగ్ రంగంలోకి ప్రవేశించిన తొలి భారతీయుడిగా తాను గుర్తింపు పొందినట్లు తెలిపారు. హలో! ఇండో-అరేబియా, హలో! అరేబియా లాంటి రెండు లగ్జరీ, సెలబ్రిటీ మ్యాగజైన్‌లను స్వాధీనం చేసుకోవడం ద్వారా ప్రత్యేకమైన అవకాశాలు దక్కనున్నాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

త్వరలో హైదరాబాద్‌లో బిర్లా ఫెర్టిలిటీ- అండ్ ఐవీఎఫ్

నవతెలంగాణ - హైదరాబాద్

సీకే బిర్లా గ్రూప్ తన సమగ్ర సంతానోత్పత్తి, ఐవిఎఫ్ కేంద్రం బిర్లా ఫెర్టిలిటీ అండ్ ఐవిఎఫ్ను త్వరలో హైదరా బాద్లో ప్రారంభించనుంది. ఢిల్లీ, గురుగ్రామ్, రేవారీ, నోయిడా, జైపూర్, చండీగఢ్, లక్నో, వారణాసి, అలహా బాద్, గోరఖ్ పూర్ (ఉత్తరప్రదేశ్), రాయ్పూర్ (ఛత్తీస్గఢ్), పాట్నా, కోల్కతా, భువనేశ్వర్, కటక్ (ఒరిస్సా) గౌహతి లతో సహా ఉత్తర, తూర్పు, మధ్య భారతదేశంలోని 21 కేంద్రాలకు అదనంగా ఈ కేంద్రం తన సేవలను అందిం చనుంది. ఈ బ్రాండ్ త్వరలో ఇండోర్, అహ్మదాబాద్, సూరత్ (గుజరాత్), ఆగ్రా, కాన్పూర్, రాంచీతో సహా ఇతర ప్రధాన నగరాలు, పట్టణాలలో తన కేంద్రాలను ప్రారంభించనుంది. ఈసందర్భంగా బిర్లా ఫెర్టిలిటీ అండ్ ఐవిఎఫ్ వ్యవస్థాపకురాలు అవంతి బిర్లా మాట్లాడుతూ... 5 దశాబ్దాలుగా నాణ్యమైన ఆరోగ్య సంరక్షణను అందించాలనే సీకే బిర్లా గ్రూప్ సుదీర్ఘ నిబద్ధతను బిర్లా ఫెర్టిలిటీ అండ్ ఐవిఎఫ్ బలపరుస్తుందన్నారు. తాము దంపతులతో సన్నిహిత సమన్వయంతో పని చేసి, వారు తల్లిదండ్రులుగా మారి, వారి స్వంత ప్రయాణాన్ని కొనసాగించేందు కు అవకాశం కల్పిస్తామన్నారు. సంతానోత్పత్తి చికిత్స అనేది కేవలం ఐవిఎఫ్ మాత్రమే కాకుండా, మంచి సంతా నోత్పత్తి ఆరోగ్యాన్ని ప్రోత్సహించేందుకు మరింత సమగ్రమైన విధానం అని తాము విశ్వసిస్తామన్నారు. బిర్లా ఫెర్టిలి టీ అండ్ ఐవిఎఫ్ చీఫ్ బిజినెస్ ఆఫీసర్ అభిషేక్ అగర్వాల్ మాట్లాడుతూ... సీకే బిర్లా గ్రూప్ దేశం, సమాజానికి సేవ చేయడంలో 150 సంవత్సరాల వారసత్వాన్ని కలిగి ఉందన్నారు. తమ సరికొత్త వెంచర్ , సమూహం అవగాహ నను పెంపొందించేందుకు, నమ్మకమైన సంతానోత్పత్తి చికిత్సకు ప్రాప్తి చేయడానికి ప్రయత్నిస్తుందన్నారు.

ఎప్సన్స్ క్లైమేట్ రియాలిటీ బారోమీటర్

నవతెలంగాణ - హైదరాబాద్

స్థిరమైన చర్యలతో వాతావరణ మార్పులను ఎదుర్కొనేందుకు దృఢమైన నిబద్ధతను చూపుతున్న భారతీయులు ప్రపంచంలోని 39 గ్లోబల్ మార్కెట్లలోని 30,000 మందితో నిర్వహించిన సమీక్ష ప్రకారం, భారతీయులు నిలకడలేని బ్రాండ్‌లను బహిష్కరించడంలో ప్రపంచానికి నాయకత్వం వహిస్తున్నారు. అలాగే, ఎలక్ట్రిక్ వాహనాలకు మారేందుకు బలమైన ఉద్దేశాన్ని చూపుతున్నారు. ఆయా దేశాలు, వయస్సులు మరియు నేపథ్యాలకు చెందిన వ్యక్తుల సహకారంతో వాతావరణ మార్పుల పట్ల వైఖరి, అవగాహనను అంచనా వేసేందుకు ఎప్సన్ సమీక్షను నిర్వహిస్తూ వస్తుండగా, తన మొదటి క్లైమేట్ రియాలిటీ బారోమీటర్‌ను 2021లో ఎప్సన్ ప్రచురించింది. ఎప్సన్ తన 2023 క్లైమేట్ రియాలిటీ బారోమీటర్ మూడవ ఎడిషన్‌ను విడుదల చేసింది. ఇది వాతావరణ సంక్షోభం విస్తరిస్తున్నప్పుడు వైఖరులు ఎలా మారుతున్నాయి (మరియు మారవు) అనే దానిపై అప్‌డేట్లు మరియు నూతన పోకడలను వెల్లడిస్తుంది. ఈ ఏడాది బారోమీటర్ కోసం సమీక్షను భారతదేశంలోని 3000 మందితో సహా 39 ప్రపంచ మార్కెట్‌లలో 30,000 మందితో నిర్వహించారు.